WWW.VAARTHA.COM : fb.com/vaartha
epaper.vaartha.com

గుంటూరు

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

13-6-2024
గురువారం సంపుటి: 30 సంచిక: 134
పేజీలు: 12 వెల: 6.50



బుధవారం ప్రమాణస్వీకారోత్సవ వేదికపై ప్రధాని మోడీతో సిఎం చంద్రబాబు

# 'చంద్ర'హాసం
# బాబు 4.0 సర్కార్

## అట్టహాసంగా జరిగిన వేడుకలో సిఎంగా చంద్రబాబు, మరో 24 మంది మంత్రులు ప్రమాణం



ప్రమాణ స్వీకారం చేస్తున్న పవన్ కల్యాణ్

### కొత్త మంత్రుల చేత ప్రమాణం చేయించిన గవర్నర్
### డిప్యూటీ సిఎంగా పవన్ కల్యాణ్
### మంత్రులలో అధికశాతం కొత్తవారే..
### ప్రధాని మోడీ, అమిత్‌షా, చిరంజీవి, రజనీకాంత్, పురందేశ్వరి తదితర అతిరథ, మహారథులు హాజరు
### చంద్రబాబును ఆలింగనం చేసుకున్న ప్రధాని మోడీ
### టిడిపి, జనసేన, బిజెపికి చెందిన అభిమానులు వేలసంఖ్యలో హాజరు



సిఎం ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబు

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా టిడిపి, జెఎస్పీ,బిజెపి శాసనసభాపక్షనేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం11.27గంటలకు ప్రమాణ స్వీకారం చేసారు.విజయవాడ శివారు కేసరపల్లి ఐటి పార్కు సమీపంలో ఏర్పాటు చేసిన భారీ కార్యక్రమంలో సీఎంగా చంద్రబాబు చేత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేసారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తూ చంద్రబాబు అనే నేను అనగా సభకు హాజరైన జనం కేరింతలు కొట్టారు. చంద్రబాబుకు జైజై ,చంద్రన్న జైఅంటూ నినాదాలు చేసారు.తెలుగుదేశం,జనసేన,బిజెపి నేతలు కార్యకర్తలు తమ స్థానాల్లోనే నిలుచుకుని చప్పట్లతో అభినందనలు పలికారు. ఈ ఉత్తేజభరిత వాతావరణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సజల నేత్రాలతో ఉద్విగ్నతకు గురవుతూ రాజ్యాంగ నిర్దేశిత ప్రమాణపత్ర అంశాలను ప్రస్తావిస్తూ ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసారు. చంద్రబాబు ముఖ్యమంత్రి తెలంగాణా లేని ఏపీకి ప్రమాణ స్వీకారం చేయడం ఇది రెండవ సారి. అంతకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన రెండు పర్యాయాలు సిఎంగా వ్యవహరించారు. మొత్తంగా ఆయన నాలుగవ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

అనంతరం చంద్రబాబు మోములో అత్యంత ఉత్సాహం కన్పించింది. దాదాపు వేదికపై ఉన్న అందరిని పలుకరించి.కరచాలనం చేసారు. చంద్రబాబు ప్రమాణం స్వీకారం సందర్భంగా వివిధ ప్రాంతాలను భారీగా కార్యకర్తలు తరలివచ్చారు.ఏపీ నుంచి తెలంగాణా విడిపోయిన తరువాత ఏపీకి ఆయన రెండవ పర్యాయం సీఎంగా ప్రమాణం చేసారు.ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆ వేదికపైన,దిగువన దాదాపు చంద్రబాబు కుటుంబ సభ్యులున్నారు.ఎంతో ఉత్కంఠంగా సాగిన అసెంబ్లీ ఎన్నికల్లో అసాధారణ విజయం సాధించారు చంద్రబాబు,.నాలుగవ పర్యాయం ప్రమాణం స్వీకారం చేసిన దార్శనికుడు చంద్రబాబు.అయిదేళ్ల కితం ఎన్నికల్లో కేవలం 23 స్థానాలకు ఆయన పార్టీ పరిమితం అయిది.ఈ దశలో ఆయన ప్రత్యర్ది పక్షం నుంచి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. జైలు పాలయ్యారు.అయినా వెనుకంజ వేయక జనసేనతో కలిసి ప్రభుత్వంపై పోరాడి విజయం సాధించారు.మిత్ర పక్షాలతో కలిసి 164 స్థానాలు గెలుచుకుని నాలుగవ సారి >>2

## నేడు శాఖలు వెల్లడి

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఏర్పడింది టిడిపి.జెఎస్పీ, బిజెపితో కూడిన ప్రభుత్వం అనే విషయం ప్రతిక్షణం గుర్తుండాలని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.మనం మంత్రివర్గంలో ఎవ్వరిది ఎక్కువ గుర్తింపునిచ్చే శాఖ అనే ఆలోచన చేయవద్దు, ఎంత మేరకు పనితీరుతో ప్రభుత్వ సమర్దతను ప్రజలకు చూపిస్తామన్నది ముఖ్యమన్నారు.మంత్రిత్వశాఖలు,అధికారుల నడుమ సమన్వయం ఉండాలన్నారు.బుధవారం ఎపి మంత్రి మండలి ప్రమాణ స్వీకారం పూర్తయిన తరువాత సీఎం చంద్రబాబు ఇంట్లో మంత్రులతో ఆయన సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ నాశనం చేసిన వ్యవస్థలను బాగు చేయాలని,రాష్ట్ర నిర్మాణంలో మంత్రులదే కీలక బాధ్యత అని చంద్రబాబు స్పష్టం చేసారు. ఓఎస్డీలు, పిఎలు,పిఎస్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.గత ప్రభుత్వంలో మంత్రుల వద్ద పనిచేసిన వారిని చేర్చుకోవద్దు. శాఖల వారిగా శ్వేతపత్రాలు సిద్దం చేసి ప్రజల ముందుంచుదామన్నారు. పరిపాలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చంద్రబాబు మంత్రులకు వివరించారు.తాను సిఎంగా ఉన్నప్పటి పరిస్థితికి, >>2




బుధవారం చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవ సభకు హాజరైన అశేష జనసందోహం



ప్రమాణ స్వీకారోత్సవ వేదికపై చిరంజీవి, పవన్‌తో ప్రధాని మోడీ

## ఎపికి ఉజ్వల భవిష్యత్తు
### - ప్రధాని నరేంద్ర మోడీ

**విజయవాడ,జూన్12, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి చంద్రబాబు నేతృత్వంలో మంచి ఉజ్వల భవిష్యత్తు ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. ఆయన ఎక్స్(ట్వీటరు)వేదిక బుధవారం ట్వీట్‌చేసిన ప్రధాని మోడీ తాను చంద్రబాబు, ఆయన మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. ఎపి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసిన చంద్రబాబుకు,మంత్రులుగా ప్రమాణం చేసిన ఇతరులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను, ఏపీ ఉజ్వలమైన భవిష్యత్తును అందించేందుకు మరింత అభివృద్ది దిశగా నడిపించేందుకు, టిడిపి-జనసేన- బిజెపి కూటమి ప్రభుత్వం సంపూర్ణంగా కట్టుబడి ఉంది.యువత ఆశలను ఈ ప్రభుత్వం చెరవేర్చుతుందని ప్రధాని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. నరేంద్రమోడీ ఈ ఉదయం విజయవాడ సమీపంలో జరిగిన చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి స్వయంగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆయన చంద్రబాబు,పవన్ కల్యాణ్‌ను ఇతర మంత్రులను, ఆయా రాజకీయ పార్టీల నాయకులతో కలవిడిగా గడిపారు. నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం అనంతరం గన్నవరం విమానాశ్రయం నుంచి ఒడిశా వెళ్ళినట్లు సమాచారం.ఆయన విజయవాడకు ప్రత్యేక విమానంలో వచ్చినప్పుడు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు,పవన్ స్వాగతం పలికారు.ఆయనకు సభా వేదికపై ఘన సత్కారం జరిగింది.ఈసందర్భంలోను ఎపిలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజారంజక పాలనను అందించాలని కోరారు.అందుకు కేంద్రం సహకరిస్తోందని స్పష్టం చేసారు.



## కువైట్‌లో భారీ అగ్ని ప్రమాదం
### 45 మంది సజీవ దహనం
### వారిలో పలువురు భారతీయులు

**కువైట్, జూన్ 12:** కువైట్‌లో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. దక్షిణ కువైట్‌లోని మంగాఫ్ నగరంలోని ఓ అపార్ట్‌మెంట్ భవనంలో మంటలు చెలరేగి పలువురు భారతీయులు సహా 45 మంది సజీవదహనమయ్యారు. అగ్ని ప్రమాదానికి గురైన భవనంలో పెద్ద సంఖ్యలో కేరళకు చెందిన కుటుంబాలు నివాసం ఉంటున్నట్లు స్థానిక మీడియా తెలిపింది. ఈ భవనం యజమాని కూడా కేరళకు చెందిన ఎన్బీటిసి సంస్థల అధినేత కేజీ అబ్రహాం అని పేర్కొంది. బుధవారం తెల్లవారుఝామున 4.30 గంటలప్రాంతంలో భవనంలో ఉన్న లేబర్ క్యాంప్ కిచెన్‌లో మంటలు చెలరేగినట్లు వెల్లడించాయి. మంటలు చెలరేగిన తర్వాత కొంత మంది భవనంపై నుంచి దూకి ప్రాణాలు కాపాడుకు న్నారు. శరవేగంగా మంటలు వ్యాపించడంతో పదుల సంఖ్యలో లోపల చిక్కుకుని, ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. గాయపడినవారిని చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇక, అగ్నిప్రమాదం జరిగిన భవనం లోపల చాలా మంది ఇంకా చిక్కుకున్నారని, ఈ ఘటనలో కనీసం 40 మంది గాయపడ్డారని వెల్లడించారు. వీరిలో చాలా మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు వెల్లడించారు. క్షతగాత్రుల్లో 30 మందికిపైగా భారతీయులేనని సమాచారం. అలాగే, చనిపోయిన వారిలో 10 మందికిపైగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక మలయాళీ వ్యాపారవేత్త ఎన్బీటిసి సంస్థ అధినేత కేజీ అబ్రహాంకు చెందిన ఆ అపార్ట్‌మెంట్ భవనంలో భారత్ నుంచి వెళ్లిన 195 మంది కార్మిక కుటుంబాలు నివాసం ఉంటున్నట్లు తెలుస్తోంది. వీరిలో చాలా మంది కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర సహా ఉత్తరాది రాష్ట్రాలకు చెందినవారు ఎక్కువ మంది ఉన్నారు. కాగా కింద అంతస్తులో ఉన్న లేబర్ క్యాంప్ కిచెన్‌లో చెలరేగిన మంటలు క్షణాల్లో మిగతా గదులకు వ్యాపించాయి.

### సిఎం చంద్రబాబు ముఖ్యకార్యదర్శిగా
## ముద్దాడ రవిచంద్ర



**విజయవాడ,జూన్12, ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. తక్షణం ఆయనను సిఎం చంద్రబాబు ముఖ్యకార్య దర్శిగా బాధ్యతలు తీసుకోవాలని రవిచంద్రను ప్రభుత్వం ఆదేశించింది.ముద్దాడ రవిచంద్ర గతంలో ఐఎఎస్ అధికారిగా అనేక కీలక బాధ్యత లను నిర్వహించారు.అయితే గత ప్రభుత్వం కొంత కాలం కితం నుంచి ఆయనకు పోస్టింగ్ ఇవ్వని పరిస్థితి ఉంది.ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలనశాఖ సిఎంఒ కార్యాలయంలో కీలకాధికారులను బదిలీ చేసింది.ఇప్పటి వరకు పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ముద్దాడ రవిచంద్రకు సిఎం చంద్రబాబు ముఖ్యకార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చింది. సిఎం చంద్రబాబు రేపు సచివాలయంలో బాధ్యతలను చేపడుతున్న నేపథ్యంలో ముద్దాడ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలను అనుసరించి వెంటనే విధుల్లో చేరే అవకాశం ఉంది.

### నేడు సిఎంగా బాధ్యతలు
## స్వీకరించనున్న చంద్రబాబు

**విజయవాడ,జూన్ 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు గురువారం సాయంత్రం 4.41గంటలకు బాధ్యతలను స్వీకరించనున్నారు.గత నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర టిడిపి, జెఎస్పీ,బిజెపి కూటమి 164సీట్లు గెలుచుకుంది.నేడు ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు.ఈ రాత్రికి ఆయన తిరుపతి వెళ్తారు.అక్కడ గాయత్రి రెసిడెన్సిలో ఆయన కుటుంబ >>2

## అడుగడుగునా పోలీసు ఆంక్షలు
### కిలోమీటర్ల మేర కాలినడకన వేదికవద్దకు చేరుకున్న కార్యకర్తలు

**గన్నవరం, జూన్ 12, ప్రభాతవార్త :** రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన మం త్రి వర్గ ప్రమాణ సీ ్వకారోత్స వం తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుండి భారీ సంఖ్యలో టిడిపి, బిజేపి, జనసేన నాయకులు, కార్యకర్తలు తరలిరాగా అడుగడుగునా పోలీసుల ఆంక్షల కారణంగా సభా ప్రాంగణానికి చేరుకోకుండానే ఎక్కువ మంది వెనుదిరిగారు. మరి కొందరు ఎటూ ఇంతదూరం వచ్చాం కార్యక్రమం చూడకుండా ఎలా వెళ్ళేది అనుకుంటూ కిలోమీటర్ల మేర కాలినడకన సభా ప్రాంగణానికి చేరుకున్నారు. బుధవారం ఉదయం గన్నవరం మండలం కేసరపల్లి ఐటిపార్కు పక్కనే చంద్రబాబునాయుడు, నూతన మంత్రివర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో ప్రజలు తరలి వస్తారని తెలిసినా అందుకు తగ్గ ఏర్పాట్లు చేయటంలో అధికారులు వైఫల్యం చెందారు. ముఖ్యంగా పోలీసుల వైఫల్యం కనిపించింది.

ఉదయం 6 గంటల నుండి విజయవాడ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ఆంక్షలు విధించి స్థానికులను కార్యక్రమానికి వస్తున్న నాయకుల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేసారు. ఉదయం నుండి పాస్‌లు ఉన్న వాహనాలను మాత్రమే గన్నవరం పట్టణం వైపు అనుమతించగా, ఉదయం 9గంటల తరువాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సభాప్రాంగణంవద్దకు భారీసంఖ్యలో ప్రజలు చేరుకోవటంతో ఎక్కడికక్కడే వాహనా లను నిలిపివేసారు. ఇటు హనుమాన్ జంక్షన్ నుండి జాతీయరహదారిపై >>2

13-6pg2exHMNWJQE.qxd:13-6pg2exHMNWJQE.qxd 01/01/01 8:01 AM Page 1





వేదికపై ప్రధాని మోడీని సన్మానించిన చంద్రబాబు, పవన్. చిత్రంలో గవర్నర్ నజీర్



రజనీకాంత్‌తో చంద్రబాబు

# బాబు 4.0 సర్కార్

>> ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసారు.1978లో 28 ఏళ్ళ వయసులో ఎమ్మెల్యేగా ఎన్నికై శాసనసభలో ప్రవేశించిన తరువాత ఇప్పటి వరకు 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రయాణం చేసారు.1995 సెప్టెంబరు1 ఆయన తొలిసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు.1999లోను,2014లోను ఏపీ ముఖ్యమంత్రి పనిచేసారు.ఇప్పుడు 2024 జూన్12న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు.రేపు బాధ్యతలు స్వీకరిస్తారు.ఇక చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి వచ్చిన నరేంద్రమోడీని చంద్రబాబు,పవన్ ఘనంగా సత్కరించారు.ఆయనకు శ్రీవెంకటేశ్వరుని శిల్పం అందించారు.చంద్రబాబు,పవన్ ఎప్పటికి కలిసి పనిచేయాలని మోడీ వారిని కోరారు.

**ప్రధాని నరేంద్రమోడీని ఆలింగనం చేసుకుని తీవ్ర ఉద్వేగానికి గురైన సీఎం చంద్రబాబు**

ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నారా చంద్రబాబు నాయుడిని ప్రధాని నరేంద్రమోడీ పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.ఈ సందర్భంలో చంద్రబాబు తీవ్ర భావోద్వేగాని గురయ్యారు.మోడీకి పాదవందనం చేసేందుకు ప్రయత్నం చేయగా ఆయనను మోడీ ఆయనను ప్రేమతో ఆలింగనం చేసుకున్నారు.బాబు భుజం తట్టారు.ఈ ఘటన ప్రమాణ స్వీకార వేదికపై అపూర్వంగా నిలిచింది.

చంద్రబాబు మోడీతో మాట్లాడుతున్నంత సేపు చిరునవ్వులు చిందించారు.ఈ సందర్భంలో మీరు దూరదృష్టి కలిగిన మహానేత అంటూ బాబును మోడీ ప్రశంసించినట్లు సమాచారం.మీ చాణక్యం,ఓర్పు మీకు విజయాన్ని అందించాయంటున్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేంద్రమంత్రులు అమిత్‌షా,జెపి నడ్డా,నీతిన్ గడ్కార్,చిరాగ్ పశ్వాన్,నందమూరి బాలకృష్ణ, పన్నీరుసెల్వం, తెలంగాణా మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే,మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, సుప్రీం కోర్టు పూర్వప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతల పాటి వెంకటరమణ, తమిళ,తెలుగు మెగాస్టార్లు రజనీకాంత్, చిరంజీవి,రాంచరణ్,బిజెపి ఏపీ చీఫ్ దగ్గుపాటి పురందేశ్వరి. చంద్రబాబు, పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులు హాజరయ్యాయి.

# కొత్త ఆర్మీచీఫ్‌గా ఉపేంద్ర ద్వివేది



**న్యూఢిల్లీ,జూన్ 12:** ఆర్మీ కొత్తచీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్‌ఖ ఉపేంద్ర ద్వివేది నియామితులయ్యారు. ప్రస్తుత సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్‌మనోజ్ సి పాండేపదవీకాలం జూన్ 30తో ముగుస్తోంది. రెండేళ్లక్రిందట 2022 ఏప్రిల్ 30వ తేదీ ఆర్మీచీఫ్‌గా బాధ్యతలుచేపట్టిన మనోజ్ పాండే పదవీకాలం మే 31తోముగియగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నెలరోజులు పొడిగించారు. దీనితో ఆర్మీకి కొత్తచీఫ్ ఎంపిక అనివార్యం అయింది. సీనియార్టీ ఆధారంగా వైస్‌చీఫ్‌గా ఉన్న లెఫ్టినెంట్‌జనరల్ ద్వివేదిని కేంద్ర ప్రభుత్వం ఎంపికచేసింది.

1964 జులై 1న జన్మించినుపేంద్ర డిసెంబరు 12వ తేదీ 1984లో ఇండియన్ ఆర్మీకి చెందిన జమ్ముకాశ్మీర్‌రైఫిల్స్ లో విధుల్లోచేరారు. తన 40 ఏళ్ల సర్వీసులో అనేకస్థాయిల్లో ఆయన బాధ్యతలు నిర్వహించారు. జమ్ముకాశ్మీర్ 18 రైఫిల్స్ రెజిమెంట్‌కమాండ్‌సహా అసోం రైఫిల్స్ బ్రిగేడ్ డిఐజిగా 9 కార్ప్స్ డిఐజి ఆయనవిధులు నిర్వర్తించినట్లుప్రభుత్వం ప్రకటించింది. ఆర్మీ వైస్‌చీఫ్‌గా నియమితులు కావడానికి ముందు నార్తర్న్ కమాండ్‌కు డైరెక్టర్‌జ నరల్;ఇన్‌ఫాంట్రీ, జనరల్ ఆఫీసర్‌కమాండింగ్ఇన్‌ఛీఫ్‌గా 2022 నుంచి 2024వరకూ ఉన్నారు. ద్వివేది సేవలకు గుర్తుగా పరమవిశిష్ట సేవా మెడల్ అతివంఇశిష్ట సేవామెడల్‌లు లభించాయి కొత్త సైన్యాధిపతిగా జూన్30న మధ్యాహ్నం జనరల్ ఉపేంద్రద్వివేది బాధ్యతలు స్వీకరిస్తారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:12/06/24

DAY - SINGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 789861
2nd Prize Rs.7000/- 52331
3rd Prize Rs.3500/-
04578 11116 14539 43363 44089
62191 62952 81647 96581 97944
4th Prize Rs.200/-
1289 2730 2895 2936 5433 5502 5641
5774 6334 7720
5th Prize Rs.100/-
0160 0566 2054 2242 3010 4954 5039
7369 7396 8039
6th Prize Rs.50/-
0017 1930 3376 5365 7418 8154 8835
0084 2017 3422 5546 7527 8231 9032
0134 2056 3464 5684 7585 8235 9049
0236 2099 3612 5727 7654 8342 9080
0427 2148 3613 5836 7670 8348 9268
0743 2211 3895 5912 7689 8357 9280
0845 2675 4020 6023 7802 8380 9528
1118 2683 4086 6274 7867 8434 9676
1244 2705 4154 6531 7875 8437 9848
1249 3085 4214 6668 7945 8570 9927
1432 3134 4327 6700 7980 8617
1573 3213 4619 7107 7991 8619
1607 3232 4813 7118 8022 8735
1644 3291 5345 7123 8135 8776
1845 3352 5346 7283 8144 8786

DAY - KUIL SERIES Dr No:243
1st Prize Rs.100000/- 553921
2nd Prize Rs.7000/- 24751
3rd Prize Rs.3500/-
02765 03473 25114 26779 27872
29270 31370 40369 48573 76164
4th Prize Rs.200/-
0082 0627 0644 0821 1883 2702 2727
3512 6879 7766
5th Prize Rs.100/-
0368 0590 0832 2709 2908 5033 6107
9116 9508 9758
6th Prize Rs.50/-
0163 1462 2691 3750 5747 7251 8770
0176 1176 2721 3765 5833 7367 8773
0232 1331 2778 3895 5878 7369 8972
0234 1462 2888 3897 5920 7594 9052
0281 1536 3000 4330 5924 7688 9057
0292 1599 3048 4431 5964 7642 9091
0498 1738 3069 4767 5973 7658 9250
0515 1742 3201 4859 6115 7799 9343
0585 1911 3421 4888 6219 7880 9357
0638 1940 3483 5021 6279 8122 9460
0690 1965 3525 5118 6383 8236
0826 2142 3551 5228 6613 8266
0842 2170 3667 5241 6746 8357
0972 2335 3724 5474 6994 8424
1050 2606 3748 5672 7132 8622

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:12/06/24

DAY - ROSA SERIES Dr No:243
1st Prize Rs.100000/- 245432
2nd Prize Rs.7000/- 53885
3rd Prize Rs.3500/-
05522 07705 07807 12625 14239
50988 64408 74117 75108 97110
4th Prize Rs.200/-
1433 4163 4367 5391 6025 6082 6832
6857 7037 7048
5th Prize Rs.100/-
0750 1635 1864 1944 2492 3379 8477
9236 9482 9962
6th Prize Rs.50/-
0080 1572 2891 3911 5159 7051 8957
0091 1610 2984 3981 5233 7057 8987
0289 1657 3117 4041 5388 7269 9055
0377 1662 3130 4055 5476 7748 9076
0424 1675 3207 4061 6011 7814 9287
0548 1723 3214 4132 6046 7877 9828
0640 1884 3230 4307 6183 8048 9835
0646 2066 3303 4313 6327 8082 9874
0773 2105 3391 4342 6331 8114 9915
0797 2202 3513 4360 6614 8133 9999
0807 2301 3594 4430 6686 8139
1061 2453 3632 4709 6800 8323
1095 2519 3636 4796 6868 8389
1398 2750 3648 4824 6874 8393
1557 2829 3791 5124 6889 8501

DAY - DEAR SERIES Dr No:243
1st Prize Rs.100000/- 432828
2nd Prize Rs.7000/- 12340
3rd Prize Rs.3500/-
09606 29940 42785 50627 50634
62172 74172 82312 83606 98141
4th Prize Rs.200/-
0671 2970 3316 3431 4484 5526 5611
5910 8490 8497
5th Prize Rs.100/-
0508 0631 1310 3178 3338 5472 6159
8186 8393 9075
6th Prize Rs.50/-
0220 2182 3705 4651 6134 7767 9385
0308 2233 3747 4776 6382 7768 9676
0430 2281 3841 4989 6439 7814 9712
0512 2405 3988 5071 6481 7992 9750
0531 2609 4211 5229 6490 8016 9770
0639 2633 4213 5530 6494 8065 9774
0672 2666 4229 5576 6500 8452 9784
0677 2678 4312 5699 6692 8454 9816
1100 2735 4361 5721 6912 8556 9841
1248 2813 4437 5874 7003 8635 9875
1251 2820 4490 5908 7007 8642
1605 3329 4569 5925 7058 8717
1667 3493 4586 5962 7249 8844
1774 3562 4607 5985 7291 8898
1835 3632 4608 6039 7443 9104

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:12/06/24

DAY - THANGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 851674
2nd Prize Rs.7000/- 51635
3rd Prize Rs.3500/-
06960 08506 25127 35995 39651
45219 49370 83409 88065 90776
4th Prize Rs.200/-
2324 2426 3512 4336 5619 5954 6204
6858 9381 9674
5th Prize Rs.100/-
0479 0859 2370 2692 4351 4487 6008
6829 9596 9813
6th Prize Rs.50/-
0112 1297 3168 4706 6177 7815 9249
0169 1389 3180 4729 6178 7858 9349
0274 1448 3386 4753 6344 7969 9357
0369 1491 3677 4993 6617 8069 9444
0489 1672 3725 5068 6633 8077 9522
0673 1895 3796 5238 6887 8086 9548
0702 2033 3797 5251 6916 8114 9606
0832 2120 3968 5272 6963 8414 9771
0878 2219 4145 5550 7272 8420 9775
0960 2243 4235 5557 7344 8549 9869
0983 2580 4278 5676 7493 8698
1052 2917 4311 5746 7496 8820
1074 2953 4423 5753 7647 9032
1099 3056 4496 6145 7663 9063
1213 3097 4635 6147 7713 9175

DAY - VAIRAM SERIES Dr No:102
1st Prize Rs.50000/- 768245
2nd Prize Rs.7000/- 78213
3rd Prize Rs.3500/-
11989 19924 29117 35466 39332
66558 69166 82765 89563 98076
4th Prize Rs.200/-
0657 1252 1693 2251 2336 2571 2989
4142 4553 9595
5th Prize Rs.100/-
1753 1970 3695 3996 4528 5514 5786
6273 6906 9079
6th Prize Rs.50/-
0195 1651 4032 5358 7072 7936 9178
0204 1688 4462 5583 7110 7969 9236
0219 1707 4499 5838 7122 8201 9239
0604 1721 4520 6102 7172 8204 9319
0800 1842 4540 6105 7213 8223 9331
0980 1884 4699 6236 7232 8394 9496
1171 2301 4763 6253 7249 8573 9502
1192 2550 4842 6302 7450 8598 9576
1284 2797 4850 6370 7532 8623 9794
1419 3168 5037 6411 7606 8656 9944
1437 3235 5149 6490 7613 8698
1449 3257 5151 6658 7693 8898
1506 3755 5164 6814 7703 8933
1520 3784 5168 6881 7767 8949
1535 4030 5239 7040 7859 9175

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:12/06/24

DAY - NALLANERAM SERIES Dr No:243
1st Prize Rs.50000/- 536920
2nd Prize Rs.7000/- 44979
3rd Prize Rs.3500/-
02641 03609 05496 32204 44704
49013 52962 64780 94082 99415
4th Prize Rs.200/-
0922 1074 2729 5225 5787 6947 7693
7798 8267 8322
5th Prize Rs.100/-
0330 0802 2760 2929 3081 3479 4614
6540 8219 9660
6th Prize Rs.50/-
0051 1830 3726 4904 5803 7125 9015
0107 1949 3732 4972 5868 7470 9052
0199 1980 3734 4999 6106 7570 9198
0261 2087 3775 5037 6124 7597 9325
0271 2096 3811 5049 6150 7938 9449
0609 2293 3853 5055 6221 7952 9524
0915 2321 3972 5079 6470 7962 9763
0934 2351 3973 5132 6657 8408 9887
0978 2417 3992 5256 6824 8429 9983
1093 3105 4112 5299 6916 8547 9998
1326 3319 4114 5366 6927 8798
1415 3330 4169 5410 6994 8858
1459 3418 4323 5440 6995 8871
1579 3430 4505 5617 7028 8912
1583 3502 4604 5755 7053 8950

DAY - MANI SERIES Dr No:102
1st Prize Rs.50000/- 719702
2nd Prize Rs.7000/- 65413
3rd Prize Rs.3500/-
00545 12879 32995 35229 49902
51999 58303 71906 89760 94752
4th Prize Rs.200/-
1091 3084 4424 4513 5783 6258 6581
7610 8235 9116
5th Prize Rs.100/-
0168 0951 0994 1726 3866 4144 6950
7246 7636 7739
6th Prize Rs.50/-
0252 1371 3105 4657 6198 7512 9171
0261 1441 3307 4706 6307 7564 9292
0269 1483 3355 4751 6487 7665 9330
0451 1691 3429 4782 6508 7715 9387
0493 1954 3436 4866 6524 7732 9494
0539 2025 3613 5182 6538 7809 9563
0566 2082 3682 5209 6677 8186 9683
0676 2267 3732 5238 6690 8190 9733
0684 2277 3786 5369 6767 8211 9931
0696 2358 3802 5586 6784 8293 9948
0992 2373 3828 5626 6840 8875
1011 2463 3885 5628 6970 9025
1084 2553 4087 5687 7049 9055
1328 2686 4379 6020 7108 9057
1358 2976 4519 6044 7172 9122

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:12/06/24

DAY - KUMARAN SERIES Dr No:243
1st Prize Rs.50000/- 263813
2nd Prize Rs.7000/- 47592
3rd Prize Rs.3500/-
04327 15323 34641 44968 49626
58107 66144 80890 85062 97164
4th Prize Rs.200/-
2515 2701 3266 6360 6895 7850 8097
9084 9150 9979
5th Prize Rs.100/-
0149 2770 3215 4002 4691 4801 7364
7639 9375 9654
6th Prize Rs.50/-
0047 1912 3220 4197 5431 6868 8671
0084 1922 3224 4315 5579 6976 8774
0300 2333 3303 4394 5656 7024 8872
0305 2386 3321 4429 5683 7028 8892
0440 2484 3369 4476 5700 7046 9027
0670 2571 3412 4482 5791 7052 9152
0751 2574 3506 4657 5881 7064 9365
0789 2757 3554 4664 5957 7135 9637
0842 2874 3688 4762 6039 7196 9644
1251 2940 3820 4924 6207 7456 9981
1348 3006 3881 5056 6384 7559
1353 3032 4054 5078 6427 7984
1510 3047 4059 5168 6759 8114
1524 3166 4118 5381 6793 8598
1851 3218 4127 5399 6837 8606

DAY - VISHNU SERIES Dr No:243
1st Prize Rs.50000/- 935204
2nd Prize Rs.7000/- 64630
3rd Prize Rs.3500/-
01650 02644 08732 17896 52817
55209 64807 73996 77767 99818
4th Prize Rs.200/-
0740 1469 1858 3344 4160 5541 6187
6188 8656 8778
5th Prize Rs.100/-
0358 0830 2464 4763 4802 5748 5831
6423 6961 8169
6th Prize Rs.50/-
0211 1223 2932 4406 6400 7953 9101
0222 1381 2958 4493 6484 8179 9330
0449 1576 3073 4556 6526 8322 9419
0460 1583 3213 4592 6591 8378 9620
0739 1603 3243 4730 6692 8432 9650
0741 1662 3348 4773 6822 8446 9651
0750 1758 3399 4892 6832 8476 9801
0870 1797 3411 5171 6863 8514 9814
0995 1875 3625 5268 7099 8524 9961
1014 1915 3914 5299 7309 8613 9982
1080 1955 3921 5747 7454 8672
1087 2686 3987 5839 7584 8765
1089 2728 4215 5932 7833 9063
1147 2780 4262 5962 7837 9080
1218 2823 4323 6089 7931 9097

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:12/06/24

SWARNALAXMI SERIES Dr No:243
1st Prize Rs.50000/- 436932
2nd Prize Rs.7000/- 93681
3rd Prize Rs.3500/-
14929 25699 36465 47623 58253
58867 69535 69852 71476 82928
4th Prize Rs.200/-
0023 0198 0883 1700 3412 4167 5642
7764 8744 9330
5th Prize Rs.100/-
0634 1521 2870 3840 4203 5542 7884
7901 8473 8517
6th Prize Rs.50/-
0067 1754 3166 4789 6407 7575 9266
0109 1759 3307 4804 6620 7680 9279
0224 1857 3329 4889 6657 7815 9416
0270 1880 3557 5487 6729 7859 9435
0283 1888 3955 5537 6782 7937 9487
0302 2153 3968 5560 6861 7980 9741
0336 2546 3982 5611 6914 8022 9743
0372 2551 4152 5649 6935 8483 9831
0950 2561 4182 5658 6982 8749 9961
0957 2567 4260 5752 7043 8791 9965
1285 2731 4346 5954 7112 8809
1382 2750 4413 5997 7157 8875
1565 2767 4548 6047 7278 8923
1722 3088 4598 6234 7318 8947
1740 3089 4675 6367 7533 9000

DAY - LION SERIES Dr No:102
1st Prize Rs.50000/- 824926
2nd Prize Rs.7000/- 81849
3rd Prize Rs.3500/-
13748 24211 35113 35929 46564
57490 68399 79309 81490 92756
4th Prize Rs.200/-
1261 1413 1992 2310 2673 3884 4688
6333 8684 9169
5th Prize Rs.100/-
1132 1402 2683 2920 3484 3563 3707
6889 7337 7403
6th Prize Rs.50/-
0076 2105 3539 4970 6189 7899 9059
0183 2151 3577 4978 6244 7947 9071
0435 2182 3595 4986 6403 8064 9094
0577 2183 3624 5046 6704 8068 9175
0813 2244 3779 5070 6759 8106 9428
0887 2422 3864 5256 6871 8215 9430
1062 2512 3899 5271 7011 8253 9654
1190 2602 4052 5393 7027 8297 9798
1369 2776 4145 5622 7037 8350 9982
1422 2825 4229 5662 7068 8377 9983
1665 2975 4277 5758 7428 8440
1678 3265 4462 5924 7432 8744
1814 3325 4710 5998 7473 8746
1903 3341 4944 6000 7601 8827
2077 3524 4959 6089 7636 8996



వేదికపై ఆశీనులైన కేంద్రమంత్రులు అమిత్‌షా, గడ్కరి, నడ్డా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ సిజెఐ ఎన్‌వి రమణ

# చంద్రబాబు కేబినెట్‌లో సామాజిక సమతుల్యం

**విజయవాడ జూన్ 12 ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ నాలుగవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. చంద్రబాబుతోపాటు ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్, మరో 23 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసారు. మంత్రివర్గంలో సగానికిపైగా కొత్తవారికి అవకాశం లభించింది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన 10 మందికి మంత్రివర్గంలో చోటు లభించింది. సామాజిక వర్గాల వారీగా మంత్రి వర్గం కూర్పు చేశారు.

చంద్రబాబు నాయుడు తన మంత్రివర్గంలో బీసీ లకు పెద్దపీట వేశారు. ఎస్సీ (మాల, మాదిగ), ఎస్టీ, ముస్లీ మైనార్టీ, ఆర్యవైశ్యరెడ్డి, కమ్మ, కాపు, బీసీ(యాదవ, మత్స్యకార, తూర్పు కాపు, కొప్పుల వెలమ, గౌడ, శెట్టి బలిజ, కురబ) సామాజిక వర్గాల వారికి అవకాశం దక్కింది. ఇదిలా ఉంటే మంత్రివర్గంలో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన పది మందికి అవకాశం దక్కింది. వారిలో నారా లోకేశ్, పవన్ కల్యాణ్ గుమ్మడి, సంధ్యారాణి, మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, టీజీ భరత్ ఎస్.సవిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్, కొండపల్లి శ్రీనివాస్‌లు ఉన్నారు. అదేవిధంగా పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, డోలా బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవి, బీసీ జనార్ధన్ రెడ్డిలు పలుమార్లు ఎమ్మెల్యేలుగా గెలిచి మొదటిసారి మంత్రివర్గంలో చోటు దక్కించుకు న్నారు.

ఇదిలా ఉంటే అచ్చెన్నా యుడు, కొల్లు రవీంద్ర, పి.నారాయణ, ఎన్.ఎమ్.డి.ఫరూక్, ఆనం రామనారాయణ రెడ్డి, కొలుసు పార్థసారధిలు గతంలో మంత్రులుగా పనిచేసిన అనుభవం ఉన్నవారు. డోలా బాల వీరాంజనేయ స్వామి (ఎస్సీ మాల), వంగలపూడి అనిత (ఎస్సీ మాదిగ), గుమ్మడి సంధ్యారాణి (ఎస్టీ), ఫరూక్ (ముస్లిం మైనారిటీ), టీజీ భరత్ (ఆర్య వైశ్య), ఆనం రామనారాయణ రెడ్డి (రెడ్డి), బీసీ జనార్ధన్ రెడ్డి (రెడ్డి), మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి (రెడ్డి), నిమ్మల రామానాయుడు (కాపు), పవన్ కల్యాణ్ (కాపు), కందుల దుర్గేష్ (కాపు), పొంగూరు నారాయణ (బలిజ), నారా లోకేశ్ (కమ్మ), నాదెండ్ల మనోహర్ (కమ్మ) పయ్యావుల కేశవ్ (కమ్మ) గొట్టిపాటి రవికుమార్ (కమ్మ) కొలుసు పార్థసారథి (బీసీ,యాదవ), సత్యకుమార్ యాదవ్ (బీసీ, యాదవ), కొల్లు రవీంద్ర (బీసీ మత్స్య కార), కొండపల్లి శ్రీనివాస్ (బీసీ తూర్పు కాపు), కింజరాపు అచ్చెన్నాయుడు (బీసీ, కొప్పుల వెలమ), అనగాని సత్యప్రసాద్ (బీసీ,గౌడ) వాసంశెట్టి సుభాష్ (బీసీ, శెట్టిబలిజ) ఎస్.సవిత (కురబ) సామాజిక వర్గాల వారిగా మంత్రులు నియమితులయ్యారు. అయితే చంద్రబాబు మంత్రివర్గంలో ఇంకొకరికి అవకాశం ఉంది.ఇది ఎప్పుడు భర్తీ చేస్తారనేది రాజకీయంగా చర్చాంశంగా మారింది.

# ఒడిశా కొత్త సిఎంగా మోహన్ చరణ్

## ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్

**భువనేశ్వర్,జూన్ 12:** ఒడిశాలో పాతికేళ్లపాటు కొనసాగిన నవీన్‌పట్నాయక్ బిజెడి ప్రభుత్వాన్ని గద్దెదించి తొలిసారిగా బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయింది. గిరిజన నేత గత ప్రభుత్వంలో పార్టీ విప్‌గా పనిచేసిన మోహన్‌చరణ్ మాఝీ ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రి అమిత్‌షా, జెపినడ్డా ఇతర ఎన్డీయే మంత్రులు తరలి వచ్చిన ఈ వేడుకలో మాఝిచేత గవర్నర్ రఘుబర్‌దాస్ ప్రమాణం చేయించారు. మోహన్‌తోపాటు డిప్యూటి సీఎంలుగా కనక్‌వర్ధన్‌సింగ్ దేవ్, ప్రవతి పరీదా ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారంచేసారు. మరికొందరు ఎమ్మెల్యేలు మంత్రు లుగాప్రమాణస్వీకారంచేసారు. రాజధాని భువనేశ్వర్‌లోని జనతా మైదానంలో జరిగిన ప్రమాణ స్వీకారానికి బిజెడి అధినేత మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌కూడా హాజరు అయ్యారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన హేమానంద బిశ్వాల్, గిరిధర్ గమాంగ్ మాత్రమే ఒడిశాకు గిరిజన ముఖ్యమంత్రులుగా పనిచే యగా ఇపుడు మాఝి మూడో గిరిజన ముఖ్యమంత్రిగా నిలిచారు.



సిఎం చంద్రబాబు కుటుంబ సభ్యులతో ప్రధాని నరేంద్ర మోడీ

# బాధ్యతలు స్వీకరించనున్న చంద్రబాబు

>> సమేతంగా బసచేస్తారు.గురువారం ఉదయం తిరుమలలో శ్రీవారిని దర్శించుకుంటారు. అనంతరం బయలు దేరి విజయవాడశివారు ఉండవల్లిలోని తన నివాసగృహానికి చేరుకుంటారు. సాయంత్రం ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీపై తొలిసంతకం చేస్తారు.ల్యాండ్ టైటిల్ చట్టం రద్దుపై రెండో సంతకం,సామాజిక ఫించను రూ.4వేలుకు పెంచుతూ మూడో సంతకం చేస్తారు.ఇందుకు సంబంధించి డాక్యుమెంట్లు సిద్ధం చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించినట్లు చెబుతున్నారు.అన్నా క్యాంటీన్లు, స్కిల్ సెంటర్లు తదితర బిల్లులపైన చంద్రబాబు సంతకం చేసే అవకాశం ఉంది.వీటితో పాటు కొన్ని అంశాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు. సూపర్ సిక్స్ అమలుపైన ఆయన కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది.మరో పక్క సీఎం చంద్రబాబు నేడు ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులతో సమావేశమయ్యారు.

ఈ సమావేశం అనంతరం ఆయా మంత్రిత్వ శాఖలను ఎవ్వరికి కేటాయించింది వెల్లడిస్తారు. తరువాత ఆయన తిరుపతి బయలు దేరి వెళ్తారు. ఎన్నికల్లో గెలిచిన ప్రతి పర్యాయం తిరుపతి వెళ్ళడం చంద్రబాబుకు ఆనవాయితీ.ఇక మంత్రుల సమావేశానికి పవన్ కల్యాణ్,నాదెండ్ల మనోహర్ హాజరు కానట్లు సమాచారం!

# అడుగడుగునా పోలీసు ఆంక్షలు

>> భారికేడ్లు అడ్డుపెట్టి వాహనాలను నిలిపివేసారు. పాస్‌లు ఉన్నప్పటికీ వాహనాలను అనుమతించేదిలేదని స్పష్టం చేయటంతో కొంతమంది వెనుదిరిగి వెళ్లిపోయారు. మరికొందరు వాహనాలను అక్కడే వదలివేసి ఎలాగోలా సభా ప్రాంగణానికి చేరుకోవచ్చంటూ బయలు దేరారు. హనుమాన్‌జంక్షన్ నుండి దారి పొడవునా వాహనాలను నిలిపివేసిన పోలీసులు చివరకు ద్విచక్రవాహనాలను సైతం అనుమతించలేదు. పొట్టిపాడు టోల్‌గేట్ వద్ద నుండి అభిమానులు కాలినడకన 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న సభా ప్రాంగణానికి బయలుదేరి వెళ్ళారు. దారి పొడవునా కార్యకర్తలు, నాయకులు కాలినడకన వెళ్ళటం కనిపించింది.

పిన్నమనేని వైద్యశాల వద్ద పోలీసులు అతిగా ప్రవర్తించి మీడియా పాస్‌లు ఉన్న వారిని సైతం ద్విచక్రవాహనాలను వదలిపెట్టి వెళ్లాలని అడ్డుకున్నారు. కొంతమంది వాహనదా రులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పాస్‌లు ఎందుకిచ్చారంటూ పోలీసులపై తిరగబడ్డారు. ప్రమాణస్వీకారోత్సవానికి తగిన ప్రదేశం ఎంపిక చేయటంలో అధికారులు విఫలం అయ్యారంటూ టిడిపి శ్రేణులు మండి పడుతున్నారు. కావాలనే పోలీసులు తమను ఇబ్బందులు వారు ఆరోపిస్తున్నారు. కాగా విమాన ప్రయాణికులను సైతం పోలీసులు అడ్డుకోవటం దారుణం. గన్నవరం పాటిదిబ్బల వద్ద పోలీసులు అన్ని వాహనాలను నిలిపివేసారు. విమానాశ్రయంలో డ్యూటికి వెళ్లే వారిని సైతం వాహనాలను ఇక్కడే ఉంచి వెళ్లాలంటూ ఆంక్షలు విధించారు. డ్యూటీకి వెళుతున్న వైద్యులను సైతం నిలిపివేసారు. సిఎం సభలో డ్యూటికి వెళుతున్న వారిని కూడా వాహనాలు వదలి వెళ్లాలని అడ్డుకున్నారు. చివరకు అందరూ అక్కడి నుండి నడిచి వెళ్లక తప్పలేదు. సభకు వచ్చే జనాన్ని అంచనా వేయలేకపోవటం తోనే ఇబ్బందులు తలెత్తాయి. కేవలం 11 ఎకరాల విస్తీర్ణంలో ఈకార్యక్రమం నిర్వహించటంతో సభకు వచ్చే జనానికి నుంచోటానికి కూడా స్థలంలేకుండా పోయింది. గన్నవరంలో ఎటుచూసినా కార్లు, ద్విచక్రవాహనాలతో నిండిపోయింది. పట్టణంలోని అన్ని రోడ్లలోనూ వాహనాలు నిలిపిఉన్నాయి.

**పాస్‌ల్లో గందరగోళం :**

పాస్‌ల పంపిణీలోనూ అధికారులు తీవ్ర కోత విధించటంతో ఎన్నికయిన ఎమ్మెల్యేలకు తల నొప్పులు తెచ్చిపెట్టింది. నియోజకవర్గానికి కేవలం 200 లోపే పాస్‌లు ఇవ్వగా అవి ఎవరికి ఇవ్వాలో తెలియక నాయకులు తలలు పట్టుకున్నారు. ఎలాగొలా సరిచేసి పంపిస్తే చివరకి పాస్‌లు ఉన్నవారిని సైతం గ్యాలరీల్లోకి చేరుకునే వీలులేక దారిలోనే వెనుదిరగాల్సి వచ్చింది.

# నేడు శాఖలు వెల్లడి

>> ఇప్పటి పరిస్థితిపై చాలా వ్యత్యాసం ఉందన్నారు.మంత్రులు అభీష్టాలు,వారి సమర్థత మేరకు గురువారం లోపుగా మంత్రిత్వశాఖలు కేటాయిస్తామన్నారు. మరో మారు అందరికి చెబుతున్నానని,ప్రతి విషయంలో అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్ళాలని సూచించారు.మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ముకానివ్వను,.కలిసినడుద్దాం,మళ్లీ నవ్యాంధ్రకు అభివృద్ధిపరంగా గుర్తింపు తెద్దామన్నారు.జగన్ ప్రభుత్వంలో సంక్షేమం పేరిట జరిగిన అక్రమాలు ప్రజలకు వివరించాలన్నారు.చంద్రబాబును పలు పురమంత్రులు వ్యక్తిగతంగాను కలిసి మాట్లాడారు.

## వారం - వర్జ్యం

తేది : 13-06-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
సప్తమి, రా.9.34,
పుబ్బ తె.5.08,
వర్జ్యం ఉ.11.10-12.58,
దు.ఉ.10.04-10.57, 2) 3.20-4.13
శుభ సమయం : ఉ.7.30-8.15,
సా.5.40-6.13
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధికమించి ముందుకు సాగుతారు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు ఆశా జనకంగా ఉంటాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మిథునం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

**కర్కాటకం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. సంఘంలో ఆదరణ లభిస్తాయి.

**సింహం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు. సంతానం నుండి శుభవార్తలు వింటారు.

**కన్య :** నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. పాత మిత్రుల నుండి శుభవార్తలు అందుతాయి.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలుగు తుంది. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.

**ధనుస్సు:** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం పొందుతారు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆదాయం ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మీనం :** ముఖ్యమైన పనులు నిదానంగా సాగుతాయి. మిత్రులతో ఏర్పడిన కలహాలు తొలగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కొత్త మంత్రులు - జీవిత విశేషాలు



**మంత్రి కొణిదెల పవన్ కల్యాణ్**

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం నుంచి పవన్‌కళ్యాణ్ విజయం సాధించారు.. ఇంటర్ వరకు చదువుకున్నారు. సినీనటుడిగా 1996లో తెరంగేట్రం చేసిన పవన్‌కళ్యాణ్ పవర్‌స్టార్ ఇమేజ్‌తో పెద్దఎత్తున అభిమానులను సొంతం చేసుకున్నారు. సోదరులు చిరంజీవి,నాగబాబు, భార్య అన్నాలెజి నోవా, పిల్లలు అకీరా నందన్, ఆద్య, మార్క్ శంక్ పవనోవిచ్, పొలెనా పవనోవా ఉన్నారు.



**మంత్రి నారా లోకేష్**

మంగళగిరి నియోజకవర్గంనుంచి నారా లోకేష్ విజయం సాధించారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంబిఎ పూర్తిచేశారు.. తండ్రి చంద్రబాబు అడుగుజాడల్లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన లోకేష్ తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు 2017లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. చంద్రబాబు మంత్రివర్గంలో ఐటి, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేవారు.



**మంత్రి అచ్చెన్నాయుడు**

కింజరాపు అచ్చెన్నాయుడు ఈయన 26 మార్చి 1971న జన్మించారు.విద్యార్హత డిగ్రీ. 1996,1999, 2004 వరకూ హరిశ్చంద్రపురం ఎమ్మెల్యేగా పనిచేశారు. 2014,2019,2024లో టెక్కలి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందారు 2014లో చంద్రబాబు క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారుప్రస్తుతం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు.



**మంత్రి అనిత**

అనిత తండ్రి అప్పారావు, విద్యార్హత మాస్టర్ ఆఫ్ అర్ట్స్ లిటరేచర్ ఆంధ్ర యూనివర్సిటీ. ఉప ఎలక్షన్ సందర్భంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం అనంతరం టిడీపీలో చేరి2014 పాయకరావుపేట శాసనసభ్యురాలిగా ఎన్నికయ్యారు. 2024 పాయకరావుపేట లోకూటమి అభ్యర్థిగా పోటీ చేసి కంబాల జోగులు మీద 43737వేల పై చిలుక మెజారిటీ తో గెలిచారు.



**మంత్రి నాదెండ్ల మనోహర్**

2004లోతెనాలి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున శాసనసభకుఎన్నికయ్యారు. 2009 లో రెండోసారి విజయం సాధించి ఉమ్మడి రాష్ట్ర శాసనసభలో డిప్యూటీ స్పీకర్‌గా పని చేశారు. 2011లో శాసనసభ స్పీకర్‌గాఎన్నికై 2014వరకు ఆ పదవిలో కొనసాగారు. 2018లో జనసేనలోచేరి ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్‌గాఉన్నారు. 2024లో విజయం సాధించారు.



**మంత్రి ఆనం రామనారాయణ్ రెడ్డి**

ఆనం రామనారాయణ రెడ్డి 1952లో జన్మించారు. 1988లో ఎన్‌టిఆర్ కేబినేట్‌లో ఆర్అండ్‌బి మంత్రిగా స్థానం. 1999, 2004 అసెంబ్లీ ఎన్నిలక్లో రాపూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచారు. 2007 : వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో ఎపి రాష్ట్ర మంత్రిగా ఉన్నారు. 2024లో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిగావిజయం సాధించారు.



**మంత్రి కొలను పార్థసారథి**

మొవ్వ సమీపంలో కరకంపాడు గ్రామంలో ఏప్రియల్ 18,1965లో జన్మించారు. బిటెక్ చదివిన విద్యావంతుడు. ఆయన తండ్రి కొలుసు పెదరెడ్డియ్య మచిలీపట్నం పార్లమెంట్ నుండి రెండుసార్లు ఎంపీగా గెలిచారు. పార్థసారధి 2004, 2009,2019లో శాసనసభ్యునిగా గెలిచి ఇప్పుడు నాలుగోసారి కూడా తన సత్తాచాటారు.



**మంత్రి అనగాని సత్య ప్రసాద్**

బాపట్ల జిల్లా రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలుపొందిన అనగాని సత్యప్రసాద్ 2009లో టిడిపిలో చేరికతో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఆ ఎన్నికలో రేపల్లె నుంచి పోటీచేసి మోపిదేవి వెంకటరణచేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం 2019లో జరిగిన ఎన్నికల్లో రేపల్లెనియోజక వర్గంనుంచి పోటీ చేసి మోపిదేవిని ఓడించారు. 2024లో ఎన్నికల్లో విజయం సాధించారు.



**మంత్రి ఎన్ఎండి ఫరూక్**

యన్‌యండి ఫరూక్ 1981లో నంద్యాల మున్సిపల్ కౌన్సిలరుగా తన రాజకీయ జీవితం అరంభించారు. అనంతరం 1985 తొలిసారి నంద్యాల ఎమ్మెల్ఎగా గెలుపొంది అప్పట్లో చెక్కెర పరిశ్రమ మంత్రిగా పని చేశారు. ఫరూక్ వయస్సు 74విద్యార్హత పియూసి, రాజకీయ అనుభవం మంత్రిగా డిప్యుటి స్పీకరుగా అనుభవం ఉంది. భార్య ఐదుగురుకుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.



**మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

గుమ్మిడి సంధ్యారాణి తేదీ...15 మార్చి 1974న జన్మించారు. 1999లో కాంగ్రెస్ నుంచి, 2009లో టీడీపీ అభ్యర్థిగా సాలూరు నుంచి పోటీచేసి ఓటమిపాలయ్యారు. 2014లో అరకు టీడీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమిపాలయ్యారు.2024లో రాష్ట్ర డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొరపై 13,733 ఓట్ల మెజార్టీతో గెలుపొంది తాజా క్యాబినెట్‌లో మంత్రి పదవి పొందారు.



**మంత్రి వీరాంజనేయ స్వామి**

ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి రాష్ట్రమంత్రి వర్గంలో అవకాశం దక్కించుకున్నారు. వరుసగా మూడు సార్లు టిడిపి తరుపున గెలిచిన ఎమ్మెల్యే స్వామి వృత్తిరీత్యా డాక్టర్‌గా పనిచేశాడు. 2014లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన స్వామి వరుసగా 2019, 2024 ఎన్నికల్లోగెలిచి హ్యాట్రిక్ సాధించాడు.



**మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి**

మంత్రి బిసి జనార్ధనరెడ్డికి భార్య ఇందిరమ్మ,ఇద్దరు కుమారెత్తలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈయన వయస్సు 55 సంవత్స రాలు విద్యార్హత 8వ తరగతి రాజకీయ అనుభవం 2014లోతొలిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు 2019లో ఓటమిచెందారు తాజా ఎన్నికల్లో బనగానపల్లె నుండి తెలుగు దేశం అభ్యర్థిగా పోటీ చేసి 25566ఓట్లతో విజయం సాధించారు.



**మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన కొల్లు రవీంద్ర దివంగత నేత ఎన్.నరసింహారావు అల్లుడు. ఆయన వారసునిగా కొల్లు రవీంద్ర 2005లో ప్రత్యక్షంగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. టిడిపి డివిజన్ అధ్యక్షునిగా, 2007లో తెలుగు యువత అధ్యక్షునిగా పనిచేశారు. ప్రస్తుతం టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యునిగా ఉన్నారు.



**మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

కొండపల్లి శ్రీనివాస్ తండ్రి కొండపల్లి కొండబాబు (మాజీ ఎంపీపీ). 1983 ఏప్రిల్ 13న జన్మించారు.ఈయన బీటెక్... కంప్యూటర్ సైన్సెన్ (జేఎన్‌టీయూ హైదరాబాద్) నుండి డిగ్రీ పొందాఉ. ఎం.ఎస్.(కంప్యూటర్ సైన్స్) బాల్ స్టేట్ యూనివర్శిటీ, అమెరికా. ఈయన తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందినవారు.



**మంత్రి మండిపల్లి రాంప్రసాద్**

మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఒకే కుటుంబంలో మూడో వ్యక్తి. 2024 ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యే, మంత్రి పదవి పొందిన వ్యక్తి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోనే కాకుండా అన్నమయ్య జిల్లాలో ఎక్కడ చూసినా అభినందనలు వెల్లువెత్తాయి.



**మంత్రి నారాయణ**

1998లో చంద్రబాబుతో పరిచయం డాక్టర్ నారాయణని రాజకీయాల వైపు తిప్పింది. తొలుత టిడిపి సర్వే విభాగానికి తన మేధో శక్తికి వినియోగించిన నారాయణ క్రమంగా క్రియాశీల రాజకీయాలవైపు అడుగులు వేశారు. 2004 నుంచి 2014 తరకు ప్రతి పక్ష పాత్రకే పరిమితంఅయనటిడిపి వెన్నంటి ఆయన చేసిన సేవల కొద్ది మందికే తెలుసు.



**మంత్రి నిమ్మల రామానాయుడు**

పాలకొల్లు నియోజకవర్గం నుంచి మూడు దశాబ్దాల తరువాత కేబినేట్‌లో చోటు దక్కించుకున్న డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆంధ్రా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు.విద్యార్థి నాయకుడిగా ప్రారంభించి అంచలంచెలుగా రాజకీయాలలో ఎదిగి తెలుగుదేశం పార్టీలో మూడోసారి ఎమ్మెల్యేగాగెలిచి ఇప్పుడు మంత్రి అయ్యారు.



**మంత్రి పయ్యావుల కేశవ్**

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పయ్యావుల కేశవ్ విజయం సాధించారు. 1984, 2004, 2009, 2019లో ఎమ్మెల్యేగా పనిచేశారు. 2015నుంచి 2019 వరకు స్థానిక సంస్థల కోటాఎమ్మెల్సీగా పనిచేశారు. ఇపుడు మరోసారి టిడిపి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తొలిసారిగా మంత్రి బాధ్యతలు చేపట్టారు.



**మంత్రి ఎస్. సవిత**

సవిత అనంతపురం జిల్లా పెనుగొండలో జన్మించారు. 1998లో శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీనుంచి డిగ్రీ అందుకున్నారు. 2024లో పెనుగొండ నియోజకవర్గంనుంచి టిడిపికి ప్రాతినిధ్యం వహించారు. ఆమె వైఎస్సార్సీకి చెందిన ఉషశ్రీచరణ్‌పై విజయం సాధించారు.



**మంత్రి సత్యకుమార్ యాదవ్**

బిజెపి నుంచి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం సంపాదించుకున్నారు సత్యకుమార్ యాదవ్, బిజెపిలో సామాన్య కార్యకర్తగా ప్రారంభమైన ఆయన రాజకీయ జీవితం జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి చేరింది.పలు విద్యా అంశాల్లో పట్టభద్రుడు.వెంకయ్యనాయుడు పార్టీ జాతీయ అధ్యక్షునిగా ఉన్న సమయంలో ఆయనకు కీలక అనుచరునిగా ఉన్నారు. పార్టీఅధిష్టానంతోమంచి సంబంధాలున్నాయి.



**మంత్రి టి.జి. భరత్**

కర్నూలు జిల్లాకు చెందిన టీజీ.భరత్ 1977 ఆగస్టు 5నవిజయవాడలో టీ.జీ. వెంకటేష్, టీజీ స్వరాజ్య లక్ష్మి కుమారి దంపతులకు జన్మించాడు. కర్నూలు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్‌గా ఉంటూ 2024లో జరిగిన ఎన్నికలలో కర్నూలు నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి 18,876 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు.



**మంత్రి వాసంసెట్టి సుభాష్**

తెలుగుదేశం పార్టీ నుంచి చంద్రబాబు మంత్రి వర్గంలో స్థానం పొందిన వాసంశెట్టి సుభాష్ రాజకీయాల్లో అంచెలంచల ఎదిగారు. 2019లో వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షునిగా పనిచేసారు.పార్టీ విధానాలు నచ్చకఎన్నికలకుముందు మండపేటలో జరిగిన కార్యక్రమంలోచంద్రబాబు సమక్షంలో తెలుగుదేశంలో చేరారు.చేరిన కొన్ని రోజులకే టిక్కెట్టు దక్కించుకుని విజయం సాధించారు.



**మంత్రి కందుల దుర్గేష్**

నిడదవోలు నుంచి జనసేన అభ్యర్థిగా విజయం సాధించిన కందుల లక్ష్మీదుర్గేష్‌కు చంద్రబాబు మంత్రివర్గంలో స్దానం లభించింది. రాష్ట్ర విభజన తరువాత తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేసారు. 2019లో రాజమండ్రి గ్రామీణ నియోజకవర్గం నుంచి జనసేనఅభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు.2024 ఎన్నికల్లో నిడదవోలునుంచి పోటీ చేసి గెలిచారు.



**మంత్రి గొట్టిపాటి రవికుమార్**

బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా విజయం సాధించిన గొట్టిపాటి రవికుమార్‌కు సీఎం చంద్రబాబునాయుడు మంత్రి వర్గంలో చోటు దక్కింది. 2009లో కాంగ్రెస్ తరపున 2014లో వైకాంగ్రెస్ తరపున, 2019, 2024లో ఆయన ఎంఎల్ఏగా వరుసగా విజయాలు సాధిస్తూవచ్చారు.

## జోరుగా,హుషారుగా ప్రధాని మోడీ

### చిరంజీవి,పవన్‌లతో విజయాభివందనం చేసిన ప్రధాని

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని మంత్రి నరేంద్రమోడీ బుధవారం సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అత్యంత ఉత్సాహంగా కన్పించారు.ఆయనలో ఎన్నడులేని జోష్ ఈ సభలో కన్పించింది.జోరుగా హుషారుగా ఆయన వేదికపై ప్రతి నాయకున్ని,మంత్రిని కలియ దిరుగుతూ పలకరించారు.ఒక రకంగా చెప్పాలంటే ఆయనే వారి దగ్గరకు వెళిల ముకుళిత హస్తాలతో నమస్కారం చేస్తూ తెలుగులో పలుకరించారు.అవతలి వారు ఆశ్చర్యపోయే విధంగా ఆయన వ్యవహరించారు. సాధారణంగా గాంభీర్యంగా కన్పించిన నరేంద్రమోడీ ఆయా సభలో చలోక్తులు విసురుతారు.

అయితే ఈ సభలో ఆయన కొంచెం ఎక్కువ ఉత్సాహం చూపించారు.సీఎం చంద్రబాబుతో అనేక ముచ్చటలు చెప్పారు. చంద్రబాబు భావోద్వేగానికి గురైనప్పుడు ఆయన సముదాయించారు.

రాజకీయాల్లో కష్టాలే ఉన్నతికి నిచ్చెనలని ఆయన వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు. చంద్రబాబు కుమారుడు నారా లోకేష్‌ను ఆయన ప్రేమగా పలకరించారు. పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకార సమయంలో ఆయన ఆశ్శీస్సులు తీసుకున్నారు.వీరుడు ఆలోచించి అడుగులు వేయాలంటూ పవన్‌ను ఉద్దేశించి మాట్లాడిన నరేంద్రమోడీ అన్నయ్య ఎక్కడంటూ చిరంజీవి గురించి అడిగారు.పవన్ తన అన్న పిలువగా చిరంజీవి,పవన్‌ను ఆయన అక్కున చేర్చుకున్నారు.

మంచి తమ్ముడు మీకున్నాడు.అర్జునుడికి మల్లె వెనక్కు అడుగువేయడు.మీరు అడుగులు ముందుకు వేసారు.వాటిలో అడుగులు వేస్తూ పవన్ ప్రభంజనం సృష్టించారు.అంటూ పవన్,చిరంజీవి చేతులతో తన చేతులు కలుపుతూ విజయాభివాదం ప్రధాని నరేంద్ర మోడీ చేసారు.

నరేంద్ర మోడీ చిరంజీవి,చంద్రబాబు కుటుంబసభ్యులతో ఆయన మాట్లాడినట్లు సమాచారం.మంత్రి అనితను ఆయన అమ్మా బాగున్నారా అని సంబోధించడంతో పాటు ,మంత్రి అచ్చెన్నాయుడితో ఆయన సన్నిహితంగా మాట్లాడారంటున్నారు. దక్షిణాదిన ఎన్డీఏ ఆంధ్రాలో గట్టిగా పాగా వేయండం పట్ల నరేంద్రమోడీ సంతోషంగా ఉన్నట్లు సమాచారం.



చిరంజీవి, పవన్‌ను అక్కున చేర్చుకున్న నరేంద్రమోడీ

## ప్రమాణస్వీకారోత్సవంలో ఉద్విగ్నభరిత క్షణాలు

### వెల్లివిరిసిన సోదరభావం

**గన్నవరం, జూన్ 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాల్గవసారి చంద్రబాబు నాయుడు ప్రమాణసీ ్వకారం చేసిన చారిత్రక ఘట్టంలో ఉద్విగ్నభరిత వాతావరణం నెలకొంది. బహిరంగసభా వేదికపై సోదరభావం వెల్లివిరి సింది. పమాణ స్వీకారం వేదికపై వేచి ఉన్న చంద్ర బాబు సతీమణి భువనేశ్వరి వద్దకు వచ్చిన ఆమె సోదరు డు సినీ నటులు నందమూరి బాల కృష్ణ చెల్లి తలపై చెయ్యివేసి ఆశీర్వదించారు. అనంత రం ఆమె నుదిటిపై ముద్దు పెట్టి సోదరభా వాన్ని బ హి రా ం గ ం గా చాటారు. దీంతో బాలకృష్ణ అభిమానులు ఒక్కసారిగా జై బాలయ్య అంటు నినాదాలతో హోరెత్తించారు. జనసేనాని పవన్‌కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేసిన అనంతరం స్టేజిపై ఉన్న అతిధులతో కరచాలనం చేస్తూ ముందుకు సాగారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ

ప్రకటన

శ్రీమతి పొగోలు అరుణకుమారి, ఆఫీసు సబార్డినేట్, సెంట్రల్ సబ్ డివిజన్ దుగ్గిరాల వారు తెలియజేయునది ఏమనగా మీరు 30.12.2022 నుండి ఈ రోజు వరకు అనగా తేది: 18.05.2024 వరకు వివిధ అనారోగ్య కారణము చేత ప్రతిమాసము మెడికల్ లీవు అర్జీలను సమర్పించుచూ సదరు అర్జీకి వివిధ ప్రాంతముల నుండి స్వీకరించిన డాక్టరు ధృవీకరణను ఈ కార్యాలయమునకు సమర్పించియున్నారు. సదరు అర్జీలు సమర్పించియున్న చిరునామాకు ఈ కార్యాలయము నుండి లేఖను పంపగా సదరు చిరునామా నందు మీరు నివసించుటలేదనియు, ప్రతి లేఖనందు మీరు తెలియజేసిన ఫోన్ నెంబర్ పని చేయుట లేదనియు పోస్టల్ డిపార్ట్మెంట్ వారి ద్వారా తెలిసినది. సుమారు 16 మాసముల కాలము పూర్తి అయినందున మీరు వెంటనే విధులకు హాజరు కావలసినదిగా పత్రిక ప్రకటన ద్వారా మీకు తెలియజేయుడమైనది. ఈ ప్రకటన వెలువడిన నాటి నుండి ఏడు (7) రోజులలోగా విధులలో మీరు చెరవలెను. లేనిఎడల మీపై క్రమశిక్షణా చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.

టు, శ్రీమతి పి.అరుణకుమారి, ఆఫీసు సబార్డినేటు, సెంట్రల్ సబ్ డివిజన్, దుగ్గిరాల.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, కృష్ణా పశ్చిమ భాగము, తెనాలి.

DIPR.No. 13529/CL/Advt/1/1/2022-23 తేది: 12.06.2024

వార్త

మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మనకున్నప్పుడు అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించుకోరాదు.

-ఫిలప్ మాసింగర్

# విద్యావ్యాపారంలో ఎవరిపాలెంత?

'చెట్టుకు మడికట్టి ఉంది కదా చెట్టు ఎలా ఎక్కుతారు, కాయలు ఎటుపోతాయి' అన్నట్లు గా ఉంది విద్యారంగం విషయంలో అధికార యంత్రాంగం వ్యవహరిస్తున్న వైఖరి. ప్రభుత్వంనుంచి ఎలాంటి అనుమతి, గుర్తింపు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల విషయంలో పాలకులు వ్యవ హరిస్తున్న తీరే ఈ ప్రైవేట్ విద్యావ్యాపారానికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని చెప్పకతప్పదు. తెలుగు రాష్ట్రాల్లో వేలాది ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపు లేకుండా నడుస్తూ పిల్లల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నా ఎన్నిసార్లు ప్రభుత్వాలకు ఫిర్యాదులు అందినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి, గుర్తింపు లేకుండా నడుస్తున్న పాఠశాలల్లో పిల్లలను చేర్చవద్దని పత్రికా ప్రకటనలు ఇచ్చాం కదా ఇంకెవరూ మోసపోరు అంటూ చేతులు ముడుచుకొని కూర్చోవడం అత్యంత దురదృష్టకరం. ప్రైవేట్ విద్యావ్యాపారం విషయంలో పాలకులు ఎంత ఉదాసీనంగా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారో ఈ ప్రకటనలే వెల్లడిస్తున్నాయి. ఎంతోకాలంగాప్రభుత్వ గుర్తింపు లేకుండా కనీస మౌలిక వసతులు కల్పించకుండా ఎన్నో పాఠశాలలు నిరాటంకంగా నడుస్తున్నాదక్షిణలతోనో, పైరవీలతోనో వీటన్నింటిని మించి రాజకీయ ఒత్తిడిలతోనో పాలకులు కళ్లుమూసుకుంటున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. బుధవారంనుండి తెలంగాణలో, గురువారం నుండి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త విద్యాసంవత్సరం ఆరంభం అవుతున్నది. ఈ సమయంలో నైనా అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ ప్రభుత్వాలు ఈవిషయంలో శ్రద్ధతీసుకొని ఈ గుర్తింపు, అనుమతి లేని పాఠశాలల విషయంలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్యాబోధన ప్రామాణికాల ఆధారంగా వాటికి గుర్తింపు ఇవ్వడమో లేక వాటిని మూసివేయించడమో చేయాలి. ఇలాంటి పాఠశాలల విషయంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అవసరమైతే నిబంధనలను సవరించి ఏదోఒక నిర్ణయం తీసుకోవాల్సిన తరుణమిది. అసలు గుర్తింపు లేని పాఠశాలలు ఎవరికి తెలియకుండా రహస్యంగా ఏమీ నడవడం లేదు. వాటి యాజమాన్యాల పెద్దపెద్ద బోర్డులు, కరపత్రాల ప్రకటనలతో భారీఎత్తున ప్రచారం చేసుకుంటున్నాయి. ఇదంతా విద్యాశాఖకు తెలియకుండా జరుగుతుందని అనుకోలేం. అలాఅక్రమంగా నడిచే పాఠశాలల తనిఖీకి వివిధ స్థాయిల్లో ఎందరో అధికారులు ఉన్నారు. ఈ పాఠశాలలు అధికార యంత్రాంగం వెళ్లలేనంత దూరంలో మారుమూల ప్రాంతాల్లో లేవు. నగరాల్లో, పట్టణాల్లో లెక్కకు మించి పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. అంతెందుకు సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి, మంత్రులు, సీనియర్ అధికారులు ఉండే తెలంగాణ రాజధాని హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో దాదాపు పదమూడువందలకుపైగా గుర్తింపులేని పాఠశాలలున్నట్లు అంచనా. ఈ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఐదోతరగతి వరకు మరికొన్నింటిలో ఏడో తరగతి వరకు ఇంకొన్నింటిలో పదోతరగతి వరకు కూడా విద్యార్థులు చదువుకుంటున్నారు. అధికారులు ప్రతియేడు విద్యాసంవత్సరం ఆరంభమైన రెండు, మూడు నెలల తర్వాత ఇలాంటి ప్రకటనలు ఇవ్వడంతో గందరగోళంలో పడేస్తున్నాయి. గుర్తింపులేని పాఠశాలలు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్లు ఇచ్చినా అవి చెల్లవు. పోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిద్దామనుకుంటే వాటి పరిస్థితి ఎలాఉందో వేరే చెప్పక్కర్లేదు. మధ్యాహ్నభోజనం పెడతాం, ఉచితంగా పుస్తకాలు ఇస్తాం, ఫీజులు అక్కర్లేదు అంటూ ఎన్నో ఆశలు చూపినా, ఇంటింటికి పోయి బడిబాటపేరుతో తల్లిదండ్రులను ప్రాధేయపడుతున్నా పేదలు సైతం వాళ్లవైపు కన్నెత్తిచూడడం లేదు. రోజుకూలీ చేసేవారు సైతం తమ పిల్లలను అప్పోసొప్పో చేసి ప్రైవేట్ పాఠశాలల్లో చేరుస్తున్నారే తప్ప సర్కారు బడులవైపు పోవడం లేదు. ఏ అవకాశం లేనివారు, మరోదారిలేనివారు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేరుస్తున్నారు. గతంలో ఈ ప్రైవేట్ విద్యావ్యాపారం నగరాలకు, పట్టణాలకే పరిమితమై ఉండేది. ఇప్పుడు మండల కేంద్రాలకు, చివరకు గ్రామాలకు విస్తరించింది. రకరకాల పేరుతో ఆ పాఠశాల స్థాయిని బట్టి ఫీజులు వసూలు చేస్తున్నారు. ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించినా, మరెన్ని చట్టాలు చేసినా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒకరూపంలో ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. చదువుల్లో కూడా పేద, ధనిక వ్యత్యాసం రోజురోజుకు పెరిగిపోతున్నది. అభంశుభం తెలియని పిల్లలను నర్సరీ, ఎల్‌కెజి, యుకెజిల్లో చేర్చేందుకు ఇంటర్వ్యూల పేరుతో తల్లిదండ్రులను ప్రశ్నలు అడుగుతున్నారు. వారిలో డబ్బులు చెల్లించే స్తోమత ఉందా? లేదా?, వారి ఆర్థిక పరిస్థితి ఏమిటి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే తాము అడిగిన డబ్బుఇస్తేనే సీటు ఇస్తున్నారు. చివరకు గుర్తింపు పొందని పాఠశాలల్లో కూడా ఇలా చేయడం ఆశ్చర్యకరం. ఇన్నేళ్లుగా వేలాది రూపాయలు డొనేషన్ల రూపేణ వసూలు చేసుకుంటూ విద్యావ్యాపారాలు చేసుకుంటున్నారంటే ప్రభుత్వ అసమర్థత అద్దం పడుతున్నది. తల్లిదండ్రులు ఎన్నోసార్లు రోడ్లపైకి వచ్చి ఈ ఫీజుల దోపిడీని నియంత్రించాలని ధర్నాలు కూడా చేశారు. అయినా ఫలితం లేకుండాపోతున్నది. రోజురోజుకు విద్యావ్యాపారం అంతకంతకు విస్తరిస్తున్నది. నాణ్యమైన విద్య పేదలకు దూరమవుతున్నది. లక్ష్మీప్రసన్నులకు మాత్రమే సరస్వతి కటాక్షం లభిస్తుందనే వాదనను తోసిపుచ్చలేం. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. ఈ విద్యాసంవత్సరం నుంచిఅయినా పిల్లలకు ఉత్తమ ప్రమాణాలతో విద్యను అందించే దిశగా మార్గదర్శకాలను నిర్దేశించుకొని అమలుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.

ఎంత సైంటిస్ట్ అయినా ఫార్ములాస్‌తో మాట్లాడలేడు కదా. ప్రధానంగా భాష సహాయంతోనే మాట్లాడాలి.



ఐన్‌స్టీన్

ఆత్మవిశ్వాసం లేకపోవడమే మన అపజయాలెన్నింటికో ప్రధాన కారణం.



వినోబా భావే

# ప్రజావాక్కు



## చట్టప్రకారం శిక్షపడాలి!

**అత్యధిక** ప్రజల మద్దతుతో నాల్గవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. చంద్రబాబు గారు చెప్పినట్లు తప్పులు చేసిన వారికి శిక్షపడకపోతే అదే అలవాటుగా మారుతుంది. ఇప్పటికే నమోదు అయిన ప్రతి కేసుని సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలి. తప్పు చేసినవారు ఎవరైనా ఎట్టిపరిస్థితుల్లోనూ ఉదాసీనంగా ఉండకూడదు. అలాగే అనేక మందిపై అక్రమ కేసులు కూడా బనాయించడం జరిగింది. వారందరికీ న్యాయం జరగాలి. చాలా మంది అధికారులు కోర్టు తీర్పుల ఉల్లంఘనలకు పాల్పడ్డారు. వారికి చట్టపరంగా శిక్షపడాల్సిందే. కేసుల తక్షణ పరిష్కారానికి, సరైన ఆధారాల సేకరణకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ప్రజల్లో వ్యవస్థలపై విశ్వాసం పెరిగేలా ప్రభుత్వం పనిచేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ఆరు గ్యారంటీలు

**తెలంగాణ** ఆవిర్భావదినోత్సవ వేడుకలను ఘనంగా నభూతో నభవిష్యత్ అన్నరీతిలో నిర్వహించింది కాంగ్రెస్ ప్రభుత్వం. పరేడ్ గ్రౌండ్స్‌లో టాంక్‌బండ్ వద్ద చేసిన ఏర్పాట్లు కన్నుల పండుగల ఉంది. అందరిని ఆకర్షించాయి. ఇందుకోసం ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారుల అనధికారుల ఎంతో కష్టపడ్డారు. చాలా శ్రద్ధచూపించారు. అయితే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరుగ్యారంటీల అమలు చేయడంలోనూ వారు ఇలానే కష్టపడాలి. ఇంతకన్న ఎక్కువ శ్రద్ధచూపించాలి. ప్రజలు మెప్పుపొందేలా కాంగ్రెస్ నాయకులు పనిచేయాలి.

-మిథునం, హైదరాబాద్

## భయానక పరిస్థితులు

**ఏడు** నెలల నుంచి పాలస్తీనియన్లకు నెలవైన గాజా నెత్తురోడ్డుతోంది. ప్రపంచంలోకెల్లా ఏకైక తీవ్రవాద దేశమైన ఇజ్రాయిల్ పాలస్తీనియన్ జాతినే అంతమొందించాలన్న కసితో గాజాపై నిరంతరం బాంబుల వర్షం కురిపిస్తోంది. యుద్ధతంత్రంలో భాగంగా ఇజ్రాయిల్ గాజా పౌరులను ఆకలికి మాడ్చి చంపుతున్నారు. యుద్ధంతో ఏమాత్రం సంబంధం లేనివారిని అమానుషమైన బాధలు పెడ్తున్నారు. ఈ యుద్ధంలో ఇంతవరకు కనీసం 35వేల మందికిపైగా మరణించారని అంచనా.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## చెరువుల నిర్మాణం చేపట్టాలి

**ప్రధాన** మంత్రి కృషి సించాయియోజనలోని ఒకభాగం అయిన వాటర్ షెడ్‌పథకం ద్వారా చెరువుల నిర్మాణంచేపట్టాలి. తద్వారా రెండు ప్రయోజనాలు ఒనగూరుతాయి. ఒకటి రైతుల చెలకలకు విస్తృతంగా నీరు అందడంతోపాటు చేపల పెంపకం కూడా ఉంటుంది. అలాగే నీటిని నిలువ చేసే సామర్థ్యం ఉంటుంది. ఇది తెలంగాణ లాంటి ఎత్తు కలిగిన రాష్ట్రాలలో నీటి ఎత్తిపోతుల పథకాలు తప్పనిసరి. దానికి విరుగుడుగా ఇది కొంతవరకు అయిన పనిచేసే అవకాశం ఉన్నది. అంతమాత్రమే కాదు. స్థిరమైన వ్యవసాయ వృద్ధిరేటు అవకాశం కూడా ఉంది. రైతులకు నీరుసమృద్ధిగా దొరకడంవల్ల పంట ఉత్పాదకత పెరిగే అవకాశంఉంది. పంట ఉత్పాదకతను పెంచడమే ఈ పథకం ఉద్దేశం కాబట్టి తద్వారా ఉత్పత్తికూడా పెరిగే అవకాశం ఉన్నది.

-భారత అవినాష్, జనగామ

## రాసిపెట్టి ఉంటుంది

**తాము** అమిత బలవంతులమని దైవభక్తులమని తమను ఎవరూ ఏమీచేయలేరని విర్రవీగి ఎన్నో ఆకృత్యాలకి పాల్పడి తమ చావుని తామే కొనితెచ్చుకున్నారు. పురాణకాలంలోని రాక్షసులు. చరిత్రలో కూడా కొందరు రాజులు, చక్రవర్తులు ఇదే విధంగా కన్నుమిన్ను కానక ప్రవర్తించి చివరికి కాలగర్భంలో కలిసిపోయారు. మరికొందరు రాజ్యాలను పోగొట్టుకుని అడవులు పట్టిపోయారు. ఇలాంటి వారి కథలను విని కూడా నేటి పాలకులకి బుద్ధిరావడం లేదు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైరిపక్షాలు పట్ల కఠినంగా వ్యవహరిస్తుంటారు. ఇష్టానుసారం ప్రవర్తిస్తుంటారు. నోటికి వచ్చినట్లు తిడుతుంటారు. చులకనగా చూస్తూ అవమానిస్తుంటారు. ప్రతిపక్ష నాయకులను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ల తాగిస్తున్న బిజెపికి ఈ లోక్‌సభ ఎన్నికలు మంచి గుణపాఠం చెప్పాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## వివేకం అవసరం

**రాష్ట్రంలోని** సచివాలయం వాలంటీర్లు ఎన్నికల సందర్భంగా రాజీనామా చేసి కొందరు స్వల్పకాలానికి, జీతం తక్కువైనా ప్రభుత్వ సేవల విలువను గుర్తెగక చేసినది కచ్చితంగా స్వయం కృతాపరాధమే. జయ, అపజయాలు ఒక్కొక్కసారి ఊహాకులతీతం. వారి పరిస్థితి బాధాకరం. వివేకంతో వృత్తిపట్ల నిర్ణయం తీసుకోవాలి. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం వాలంటీర్లు కోరితే బాధ్యతగా విధిని చేస్తామని హామీతో చేరితే సంతోషమే.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 2024 ఎన్నికలు.. కొన్ని గుణపాఠాలు

**చంద్రబాబు, నితీష్‌కుమార్ లాంటి నాయకులను అవసరానికి తగ్గట్లు తనతో ఉంచుకొని ఏకాభిప్రాయాన్ని ప్రజలు స్వీకరించే రీతిలో నమ్మించే సామర్థ్యం, నేర్పు మోడీకి ఉన్నాయి. అయితే కొన్ని సమస్యలను ఇలాంటి నాయకులు పట్టుపట్టినప్పుడు పరిష్కరించక తప్పని పరిస్థితిలో ప్రస్తుతం (బిజెపికి సీట్లు తక్కువ కావటంతో) మోడీ ఉండటం చరిత్ర పునరావృతం కాక తప్పదేమో అన్న సందేహాన్ని కలిగిస్తున్నది. ఆ విషయంలో వాజ్‌పాయ్ సహజంగానే ఉండే కలుపుగోలు తనంతో రాజకీయ నీతిజ్ఞుడితో ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మంచి ప్రభుత్వాన్ని, దేశంలోని అన్ని రాష్ట్రాలలోని ప్రజలకు సంతృప్తికర పాలనను ఇవ్వగలిగారు. ప్రధానిమోడీ ఈ టర్మ్‌లో వాజ్‌పాయ్‌ని మార్గదర్శకంగా తీసుకుంటే సిద్ధహస్తుడైన ప్రధానమంత్రి గానే కాకుండా స్టేట్స్‌మాన్‌గా కూడా పేరు తెచ్చుకొనే అవకాశం ఉంది. ఆ విధంగా ఉండగలుగుతే సుపరిపాలనను ప్రమాణ స్వీకారం ఉత్సవంలో చెప్పినట్లు భారతదేశ ప్రజలకు ఇవ్వగలరు.**



రావులపాటి సీతారాంరావు

రెండువేల ఇరవైనాలుగు లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఒక విధంగా భారతీయ జనతాపార్టీత కూటమికి (ఎన్.డి.ఎ) ఆశాభంగాన్నే కలిగించాయి. హిందుత్వం కానీ అయోధ్యరాముడు కానీ ఎన్నికలలో బిజెపికి పూర్తి మెజార్టీతో ఆశీర్వదించలేదు. అందరూ సమానులే అన్నట్లు తటస్థంగా ఉన్నట్లుంది. ముచ్చటగా మూడవసారి ప్రధానమంత్రిగా ఎన్నికలు, జవహర్‌లాల్ నెహ్రూ రికార్డుతో సమం చేయగలిగారు కానీ ప్రధాని మోడీకి ముఖ్యంగా 2019 కలిగించిన సంతృప్తి ఈ ఎన్నికలు కలిగించలేదు. నరేంద్రమోడీ ఆకర్షణ తగ్గిందా, ప్రాంతీయ పార్టీల ఆకర్షణ రాష్ట్రాలలో పెరిగిందా, లేక కాంగ్రెస్ పార్టీ పునరుద్ధరణ కార్యక్రమం గట్టిగానే దెబ్బతీసిందా అన్న విషయాలు విశ్లేషకులకు ప్రగాఢ ఆలోచనలను కలిగించే స్థాయిలోనే ఉన్నాయి. మేధావులు తేటతెల్లం చేసే విశ్లేషణలు ఇంకా మొదలు పెట్టలేదు. సర్వేలన్నీ కలిసికట్టుగా తప్పుదోవపట్టాయన్న అంశం ఎవరూ లేవనెత్తటం లేదు. ఛానెళ్లు, సర్వేల అధిపతులు ఈ దేశంలో ఏకతాటిపై నడిచే ధోరణిలోనే ఉండటం చేత ఎవరికి వారు తేలుకుట్టినా నొప్పి తెలియనివ్వకుండా సర్దుకొనిపోతున్నారు. రాహుల్‌గాంధీని అంతగా ప్రక్కన పెట్టాల్సిన అవసరం లేదని రెండు చోట్లా, యుపిలోనూ, కేరళలోనూ గెలిచి చిన్నపాటి వార్నింగ్ ఇచ్చినట్లయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఎంత కాదనుకున్నా బిజెపిని ఊపిరి పీల్చుకోనేట్లు చేశాయి. ఎన్డీయేలోని మిత్ర పక్షాలు నామమాత్రంగానే సీట్లు గెలిచినా ఈ రెండుతెలుగు రాష్ట్రాలూ ఈ ఎన్నికలలో ప్రధానికి అక్కరకొచ్చాయి. ముఖ్యంగా చంద్రబాబు నాయుడు చరిత్రను తిరగరాసినట్లుగా ఢిల్లీ రాజకీయాలకు సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా మిగిలిపోయిన మాటవాస్తవం. జాతీయ మీడియా చాలా సంవత్సరాలు ఈ చక్రధారిని మరిచిపోయింది! కానీ పదహారు సీట్లు గెలిచి గత ప్రాభవాన్ని గుర్తుకు తెచ్చేవిధంగా మళ్లీ బాబు చక్రాన్ని సవరించుకోవడం, ఢిల్లీలోని పత్రికలూ, ఛానెళ్లు ఆయన చుట్టూ చేరటం, దేశంలో రాజకీయ ఆసక్తి కలిగిన చాలా మంది ఫలితాల తర్వాత మొదలుపెట్టారు. లోక్‌నీతి (డియస్‌డియస్) పోస్టుపోల్ సర్వేలో 'నిరుద్యోగం' 'ధరల పెరుగుదల' విషయంలో ముఖ్యమైన కారణాలుగా ఓట్ల తగ్గుదల విషయంలో ప్రస్తావించడం గమనార్హం. ఎన్.డి.ఏకు 43.6 శాతం ఓట్ల షేరు ఈ ఎన్నికలలో వచ్చింది కానీ అది 1.4 పాయింట్లు 2019లో సాధించిన ఓట్ల కంటె తక్కువ అన్న లెక్క తేల్చింది. అంతేకాదు ఇండియా బ్లాక్ దాదాపు 41.4 శాతం (తృణముల్ కాంగ్రెస్ ఓట్ల షేరు కల్పుకుంటే) ఓట్ల షేరు సాధించడం ఒకవిధంగా 2019 కంటే మెరుగనే చెప్పకతప్పదు. భారతీయ జనతా పార్టీ గత ఎన్నికలోల పియమ్ కిసాన్ స్కీమ్, బాల్‌కోట్ యాక్షన్, 10 శాతం రిజర్వేషన్లు ఆర్థికంగా వెనుకబడినవారికి కల్పించడం లాంటివి బాగా కలిసివచ్చింది. దానితో 303 సీట్లు సాధించి ఈసారి 400 మార్కు దాటడం అంతకష్టం కాదనే బిజెపి నమ్మింది! రాజకీయ సమస్యలను ప్రాజెక్టు చేయడంలో ఇండియా కూటమి విజయం సాధించడంవల్లనే 400 సంఖ్య గడ్డుగా మారింది. ఒడిశాలో ఎన్‌డియే గెలుపు సాధించడం కూడా సంఖ్య పెంచటంలో అక్కరకు రాలేకపోయింది. యుపిలో సమాజ్‌వాదీ పార్టీ గణనీయ విజ



యాలు సాధించింది. దళితులు, ఇతర ఓబిసి, మైనార్టీలు కూడా కాంగ్రెసుకు, యుపితోపాటు ఇతర ఉత్తర ప్రాంతాల రాష్ట్రాలలో సపోర్టు చేయడం కూడా కలసివచ్చింది. బిజెపి రాజ్యాంగాన్ని మారుస్తుందేమోనన్న భయం కూడా ఆ ప్రాంతాలలో కారణంగా మారి ఉండవచ్చు. ఆశ్చర్యకరంగా రాహుల్ గాంధీకి 36 శాతం ఓటర్లు యుపిలో, మోడీకంటే నాలుగు పాయింట్లు (32 శాతం) ఎక్కువగా పియం బెటర్ అని సర్వేలో చెప్పటం బిజెపి ముందు ముందు ఆలోచించాల్సిన విషయంగా, ఒక హెచ్చరికగా తీసుకోక తప్పదు. హిందుత్వ ఎజెండాను ఆధారం చేసుకొని బిజెపి ఓట్లు గణనీయంగా ముందు ముందు సాధించలేదేమోననే అనుమానం యుపి ఫలితాలు కలిగిస్తున్నాయి. ఉత్తరాంచల్, మధ్యప్రదేశ్, గుజరాత్ లాంటి రాష్ట్రాలలో మాత్రం హిందుత్వవాదం ఇంకా బలంగానే ఓటర్లను బిజెపివైపు తిప్పుకోగలుగుతున్నది. కేవలం దాన్ని ఆధారం చేసుకొని బిజెపి బీహార్ లాంటి రాష్ట్రాలలో రాబోయే ఎన్నికలలో అతివిశ్వాసంతో ఉంటే ఎదురుదెబ్బ తినే అవకాశం ఉండొచ్చు. నిజానికి కాంగ్రెసు, ఇండియా కూటమి 2024 ఎన్నికలలో ఎన్.డిప కూటమికి వార్నింగ్ బెల్స్ మ్రోగించింది. కర్ణాటకలో లోక్‌సభ సీట్లు ఎక్కువగా రాలేదు కానీ కాంగ్రెసు ఓట్ల షేరు గత ఎన్నికలతో పోలిస్తే పెంచుకున్నది. కాంగ్రెసు ప్రతిసారీ ప్రతిపక్షంలోనే ఉండక తప్పదేమో అన్న బలహీనత నుంచి బయటపడాలి. ఇండియా కూటమిలో ముఖ్యంగా మమతను, కేజ్రీవాల్ లాంటి నాయకులను మరింతగా ప్రాముఖ్యతను ఇచ్చి బిజెపికి మేమూ అధికారంలోకి రాగలం అన్న బలమైన సంకేతాన్ని ఇచ్చే కార్యక్రమం చేస్తూనే ఉండాలి. బిజెపి కేవలం పడికట్టు పదాలతో ఎప్పుడూ చెప్పే వాదాలతో సైద్ధాంతిక దృక్పథం మాకే ఉంది అన్నవాదనతో ఇకముందు తేలిగ్గా గెలవటం కష్టం అన్న నిజాన్ని 2024 ఎన్నికలు హెచ్చరిక రూపంలో చెప్పకనే చెప్పాయి. ఇప్పటి దాకా ప్రధాన మంత్రి మోడీ మాజిక్ పనిచేసింది. ఎల్లకాలం నాయకత్వ ఆకర్షణ పనిచేయకపోవచ్చు. ఇందిరాగాంధీ, ఎన్.టిఆర్ లాంటి వారు ఎంతటి ఆకర్షణ కలిగిన నాయకులు అయినా ఓటమిని చవిచూశారు. ప్రజలు అవసరమనుకుంటే ఎవరినైనా కాదనగలిగే చొరవను చాలా ఎన్నికలలో మనదేశంలో చూపించారు. ప్రధానమంత్రి మోడీ అవసరమనుకున్నప్పుడు ఎక్కడ తగ్గాలో తెలిసిన నాయకుడు. బహుముఖ ప్రజ్ఞాశాలి కావటం చేత అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ప్రముఖమైన స్థానాన్ని, నెహ్రూ తర్వాత కల్పించగలిగారు. ఇప్పుడు ఆర్థికంగా భారతదేశం అంతర్జాతీయంగా నిలదొక్కుకొనే స్థాయికి సంస్కరణల ద్వారా తీసుకొని రాగలుగుతే 2024 లో కూడా ఎన్.డిప కూటమికి తిరుగులేని నాయకుడిగా ఉండగలరు. ఇండియా కూటమిలోని లుకలుకలు బహిర్గతమవుతున్నట్లుగా ఎన్.డిప కూటమిలోని మిత్రపక్షాల మధ్య ఉండే భేదాభిప్రాయాలను బయటపడనివ్వకుండా చాకచక్యంగా మోడీ పరిష్కరించగలరు. చంద్రబాబు, నితీష్‌కుమార్ లాంటి నాయకులను అవసరానికి తగ్గట్లు తనతో ఉంచుకొని ఏకాభిప్రాయాన్ని ప్రజలు స్వీకరించే రీతిలో నమ్మించే సామర్థ్యం, నేర్పు మోడీకి ఉన్నాయి. అయితే కొన్ని సమస్యలను ఇలాంటి నాయకులు పట్టుపట్టినప్పుడు పరిష్కరించక తప్పని పరిస్థితిలో ప్రస్తుతం (బిజెపికి సీట్లు తక్కువ కావటంతో) మోడీ ఉండటం చరిత్ర పునరావృతం కాక తప్పదేమో అన్న సందేహాన్ని కలిగిస్తున్నది. ఆ విషయంలో వాజ్‌పాయ్ సహజంగానే ఉండే కలుపుగోలు తనంతో రాజకీయ నీతిజ్ఞుడితో ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మంచి ప్రభుత్వాన్ని, దేశంలోని అన్ని రాష్ట్రాలలోని ప్రజలకు సంతృప్తికర పాలనను ఇవ్వగలిగారు. ప్రధానిమోడీ ఈ టర్మ్‌లో వాజ్‌పాయ్‌ని మార్గదర్శకంగా తీసుకుంటే సిద్ధహస్తుడైన ప్రధానమంత్రిగానే కాకుండా స్టేట్స్‌మాన్‌గా కూడా పేరు తెచ్చుకొనే అవకాశం ఉంది. ఆ విధంగా ఉండగలుగుతే సుపరిపాలనను ప్రమాణ స్వీకారం ఉత్సవంలో చెప్పినట్లు భారతదేశ ప్రజలకు ఇవ్వగలరు. ●

# కల్తీ విత్తనాలను నియంత్రించలేరా?

మన రాష్ట్రంలో వివిధ రకాల పంటలను పండించడం జరుగుతుంది. అందులో ఆహార పంటలు, వాణిజ్య పంటలు ఎక్కువగా ఉండటం మనం చూస్తూనే ఉన్నాం. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా పంటలు పండించడం జరుగుతుంది. అయితే పెద్ద మొత్తంలో రైతులు వివిధ రకాల నకిలీ మందులు వాడుతూ మోసపోతున్నారు. అది తెలంగాణలో మరీ ఎక్కువగా జరుగుతుంది. ప్రధాన పంట అయిన పత్తి, సాధారణంగా వర్షాధార పంట అది. పత్తిని పెద్దమొత్తంలో రైతులు పండిస్తారు. ఎందుకంటే అది వర్షాధార పంట కాబట్టి ఎలాంటి నెలలో అయిన పంట వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇటీవల కాలంలో నకిలీ విత్తనాలు ఎక్కువ అయ్యాయి. మార్కెట్‌లోకి ఎన్ని రకాలుగా అందుబాటులో ఉన్నాయి. కొత్త కంపెనీలు పుట్టుకొస్తున్నాయి. రైతులు కొత్తగా వచ్చిన వాటినే వాడుతూ ఉన్నారు. అందులో మంచిది ఏమిటి కల్తీ ఏమిటి అని గుర్తించలేని స్థితిలో ఉన్నారు. తీరా పంటవేశాక రైతుకి నకిలీవిత్తనాలు అని తెలుస్తుంది. అందులో రైతులు కూడా పెద్దగా చదువుకోని వారు ఉంటారు. కాబట్టి అగ్రికల్చర్ ఆఫీసర్‌లు ముందస్తుగానే మార్కెట్‌లో ఉన్న విత్తన కంపెనీలపై కన్నేసి కల్తీ విత్తనాలు, ఎరువులు గుర్తించి రైతులను ఆదుకోవాలి. పుట్టగొడుగులా పుట్టుకొస్తున్న ఫెర్టిలైజర్ షాప్లకు లైసెన్సులు ఇవ్వకూడదు. కనీసం బిఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ ఉంటేనే షాపు పెట్టుకోవడానికి అనుమతి

బి.కిరణ్ ఫిషర్

ఇవ్వాలి. లేకుంటే కనీస అవగాహనరాహిత్యం వల్ల మందుల అమ్మకం వల్ల రైతులు నష్టపోతున్నారు అని చెప్పుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో విచ్చలవిడిగా క్రిమిసంహారక మందులు వినియోగం పెర గడం జరుగుతుంది. పంట లాభం సంగతి



దేవుడెరుగు. కానీ విత్తనాలకు ఎరు వులకు క్రిమిసంహా రక మందులకు మాత్రమే ఉన్న డబ్బు అంతా పోయి పంటనష్టం వాటిల్లితే రైతు పూర్తిస్థాయిలో మగ్గిపోతూ, కొంతమంది రైతులు ఆత్మహత్య లు చేసుకుంటున్నారు. రోజురోజూకి సేంద్రియ వ్యవసాయం తగ్గి, ఉత్పత్తి కోసం అధిక ఎరువుల వాడకం, ఆరోగ్యానికి మంచిదికాదు అని తెలుస్తుంది. ఇప్పుడు ఏ పంట వేసినా పిచికారిలేని పంటలేదు. అంతా మందులు వాడే పంటలే ఎక్కువగా ఉన్నాయి. ఎందుకంటే మార్కెట్‌లో పెద్దమొత్తంలో రైతులకు అందుబాటులో ఉండటమే దీనికి కారణంగా చెప్పవచ్చు. ఎందుకు ఇలాఉంది. కార్పొరేట్ కంపెనీల వల్ల ఉత్పత్తి కోసం అధికఎరువుల, క్రిమిసంహారక మందుల వాడకంవల్ల ప్రజలు తీవ్రఅనారోగ్యానికి గురవుతున్నారు అనిచెప్పుకోవచ్చు. ఎందుకు సేంద్రియ పద్ధతినీ మనం కోల్పోతున్నాం. ప్రభుత్వాలు సైతం రైతుల విషయంలో ఆలోచించి సబ్సిడీ పెంచే విధంగాచేయాలి. సేంద్రియ వ్యవసాయం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకోవాలి. ఇలా అడ్వాన్స్ ఎరువుల వాడకంవల్ల భూమిలో ఉన్నసారం శాతంతగ్గి యేటా పంట తగ్గి, దిగుబడి కూడా దెబ్బతింటుంది అని చెప్పవచ్చు. ఇప్పుడున్న పరిస్థితులలో ఎక్కువమొత్తంలో రాష్ట్రంలో వ్యవసాయం చేసేది కౌలు రైతులు మాత్రమే. కొన్ని యేళ్ల నుండి కౌలు రైతులకు కన్నీళ్లే మిగిలాయి. రైతూ బంధు అందదు, రైతూబీమా అందదు, రైతులకు ఉచిత ఎరువులు సబ్సిడీ ఉండదు, పంట నష్టపరిహారం రాదు, తీరా నష్టంవచ్చినా కౌలు రైతుకి ఉచ్చు బిగుస్తోంది. అటూ ప్రభుత్వాలు కౌలు రైతులకు మద్దతు ధర ఇచ్చే విధంగా చూడాలి. కౌలురైతుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ పెట్టాలి. వారికి కూడా సహాయం అందే విధంగా చేయాలి. కాబట్టి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకోవాలి. నకిలీవిత్తనాలు ఎరువులు, క్రిమిసంహా రక మందులు తక్కువ మొత్తంలో వాడే విధంగా చేయాలి. లేకుంటే భవిష్యత్తులో ప్రజలు ప్రమాదంలో పడే అవకాశం ఉంటుంది. ●

# 'బడిబాట' ఆశించిన ఫలితాలు సాధించేనా?



మిద్దె సురేష్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బడిబాట కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా విద్యాశాఖ రూపొందించిన బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీయులు పాల్గొని ప్రతి ఇంటిఇంటికి వెళ్లి బడికి వెళ్లే పిల్లల సంఖ్య తెలుసుకుంటూ స్కూల్‌కు వెళ్లని పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ బాలకార్మిక నిర్మూలనకై కృషి చేస్తున్నారు. రోజూ జిల్లాలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు అవగాహన ర్యాలీని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. టీచర్లు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ తమ పిల్లలను ప్రభుత్వబడులకు పంపాలని కోరుతున్నారు. సర్కార్ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం, డిజిటల్ స్మార్ట్‌బోర్డు, నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నాయని వారి తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం జూన్ 19వరకు కొనసాగనున్న ఈ బడిబాటలో భాగంగా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య ను పెంచడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. కానీ ఇది ఎంతవరకు అమలు అవుతుందో వేచిచూడాలి. పిల్లలు ప్రభుత్వ స్కూళ్లలో చదివితే వచ్చే విద్యా, ఆపై అవకాశాలపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించబోతున్నారు. కానీ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉత్తీర్ణత సాధించలేకపోతున్నా రు. బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జూన్ 12న స్కూళ్లను ప్రారంభించింది. ఈకార్యక్రమానికి సరికొత్త విధానం అమలు చేయనున్నారు. అధికారులు గత ప్రభుత్వం కూడా ప్రభుత్వ బడుల బలోపేతానికి విశేషమైన కృషిచేసింది. ప్రస్తుత గవర్నమెంట్ గతం కన్నా మెరుగైన పనిచేస్తుందని చెప్పుతున్న ఫలితాలు ఎలా ఉంటాయని ముందు ముందు చూడవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం బడిబాట ప్రచారాన్ని అమ్మ కమిటీలకే బాగోగులు, బాధ్యతలను అప్పగించారు. ప్రైవేట్ మోజు నుంచి తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చే ప్రయత్నం చేయనున్నారు సంబంధిత అధికారులు. బడిబాట కార్యక్రమంలో అనేక అంశాలను అధికారులు ప్రచారం చేయనున్నారు. అవి ఏమిటంటే ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకు రావడం, విద్యార్థుల నమోదు శాతం పెంచడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం బడిబాట కార్య క్రమం నిర్వహిస్తుంది. ఈసారి ప్రభుత్వం వినూత్నంగా ప్రచారం ప్రారంభించింది. కానీ ఎంతవరకు ప్రభుత్వ పాఠ శాలల్లో పిల్లలను జాయిన్ చేస్తారన్నది చర్చ. గవర్నమెంట్ బడులలో నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలని తల్లి దండ్రులను



చైతన్యవంతులను చేస్తుంది ప్రభుత్వం. ప్రైవేట్ స్కూల్స్‌లో చేరితే రూ. 50వేల నుంచి రూ.1.50 లక్షల వరకు ఖర్చవుతుందని, ఇప్పుడు ఆదా చేసే డబ్బును మీ పిల్లల ఉన్నత చదువులకు పొదుపు చేయమంటూ సరికొత్త గా ప్రచారం చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగాదృష్టి సారించింది. కానీ దాంట్లో ఎంతవరకు విజయం సాధి స్తుందో చూడాలి. ప్రైవేట్‌పై మోజు తగ్గించేందుకు గతంలో ఎన్నడూ లేనివిధంగా తల్లిదండ్రుల్లో మార్పు తీసుకురావాలని ప్రయత్నాలు ప్రారంభించింది. రాష్ట్రమంతటా ప్రతి పాఠ శాలలో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీలను ఏర్పాటుచేసింది. వీటి ఆధ్వర్యంలో అన్ని పాఠశాలలను కొత్త హంగులతో తీర్చిదిద్దుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్, తెలుగు మీడియంలో విద్యాబోధనతోపాటు విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్నభోజనం అందిస్తోంది. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఒక జత షూస్‌ను ఉచితంగా అందిస్తోంది ప్రభుత్వం బడిఈడు పిల్లలను, బడి మానేసిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అమ్మ ఆదర్శ కమిటీలతోపాటు, విద్యాశాఖాధికారులు, హెడ్మాస్టర్లు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు ఇందులో పాల్గొంటారు. ఇదే బడిబాట సందర్భంగా ప్రైవేటు స్కూళ్లపై మోజు తగ్గించి ప్రభుత్వపాఠశాలల పునర్వవైభవానికి కృషి చేసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని, తల్లిదండ్రుల్లో మార్పుతెచ్చేందుకు ప్రయత్నం జరగాలని ముఖ్యమంత్రి విద్యాశాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. పాఠశాలల బాగోగులు, బాధ్యతలను అమ్మ కమిటీలకు అప్పగించిన ఈ ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరంలో ఆశించిన స్థాయిలో విద్యార్థుల నమోదుశాతం పెరిగి ఆశించిన ఫలితాలు వస్తాయని ప్రభుత్వం భావిస్తుంది. రాష్ట్రంలో మొత్తం 26,823 పాఠశాలలను గుర్తించింది. 20,680 చోట్ల ఇప్పటికే అమ్మ ఆదర్శపాఠశాలల కమిటీలను ఏర్పాటు చేశారనిసమాచారం. 17,729 పాఠశాలల్లో అవసరమై న పనులన్నీ ఈ కమిటీలకు అప్పగించారు. పాఠశాలల్లో తలుపులు, కిటికీలు, బ్లాక్ బోర్డులు, ఎలక్ట్రిక్ స్విచ్‌బోర్డులు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల తాత్కాలిక మరమ్మతుల పనులన్నింటినీ ప్రభుత్వ పాఠశాల పునర్ ప్రారంభానికి ముందే మొదలు పెట్టింది. ఈ పనులకు రూ. 667.25 కోట్లు కేటాయిం చింది. అందులో ఇప్పటికే రూ.147 కోట్లు కమిటీలకు అడ్వాన్సుగా కూడా చెల్లించిందని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. ప్రభుత్వం చేస్తున్న హడావుడి మంచిదేకానీ ఎంత వరకు అనుకున్న లక్ష్యాలు నెరవేరుస్తుందని అందరుఎదురు చూస్తున్న తరుణం. ప్రభుత్వానికి సంపూర్ణ అక్షరాస్యతను తీసుకురావడం ఒక సవాలుగా మారనుంది. కేంద్ర, స్వచ్ఛంద సంస్థలు బాలకార్మికుల నిర్మూలనకై పోరాడుతున్న పూర్తి స్థాయిలో బాలకార్మికులను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. అదే విధంగా ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులను నియంత్రించలేకపోతున్నాయి. దీంతో చదువువ్యాపారంగా మారింది. పేద విద్యార్థులకు నాణ్యమైన చదువు అందలేకపోతుంది. ఐఐటి, సిబిఎస్, ఎస్ఎస్‌సి, వంటి సిలబస్‌లు ప్రభుత్వ పాఠశాలలో పెడితే బాగుంటుందని విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. ఈ బడిబాట కార్యక్రమం ఎంత వరకు విజయవంతం కానుంది అని వేచి చూడాలి. ●

## మంత్రిగా నారా లోకేష్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మంగళగిరిలో సంబరాలు

మంగళగిరి,జూన్ 12,ప్రభాతవార్త : మంగళగిరి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొంది నేడు ఆంధ్రప్రదేశ్ మంత్రిగా నారా లోకేష్ ప్రమాణ స్వీకారం చేసిన శుభసందర్భంగా బుధవారం మంగళగిరి టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు.టిడిపి





నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి బాణాసంచా కాల్చారు.ఈ సందర్భంగా నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార ్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గోవాడ దుర్గారావు,గాజుల శ్రీనివాసరావు,గుంటి నాగరాజు,ఆకురాతి నాగేంద్ర ,జొన్నా దుల బాలకృష్ణ,మన్నవ అశోక్, కొప్పుల మధుబాబు,వెలగపాటి విలియం,షేక్ ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.నియోజకవర్గంలోని పలు చోట్ల బిగ్ స్క్రీన్లు ఏర్పాటుచేసి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ప్రజలు తిలకించారు.

## డాక్టర్ యల్లాప్రగఢ మల్లికార్జునరావు ఆధ్యాత్మిక,సాహితీ సేవలు ప్రశంసనీయం

--గుంటూరు పశ్చిమ శాసనసభ్యులు గల్లా మాధవి

గుంటూరు కల్చరల్,జూన్ 12,ప్రభాతవార్త : మూడున్నర దశాబ్ధాలకు పైగా ప్రతికారంగంతోపాటు సాహిత్య వేత్తగా వేలాది వ్యాసాలు,ఆధ్యాత్మిక సామాజిక చైతన్య గ్రంధాలు రాయడం ద్వారా కోట్లాది ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలతోపాటు ప్రవాస ఆంధ్రుల అభిమానాన్ని చూరగొన్న డాక్టర్ యల్లాప్రగఢ మల్లికార్జునరావు సాహితీ రంగ లబ్ధ ప్రతిష్టుడని గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గళ్ళ మాధవి పేర్కొన్నారు.స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలోని అన్నమయ్య కళావేదికపై గ్రంధాలయ జ్యోతి డాక్టర్ వెలగా వెంకటప్పయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వేదికపై డాక్టర్ మల్లికార్జునరావు రాసిన "మన పురాణాలు-కథా సంపుటాలు" ఆవిష్కరణ సభ ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిధిగా పాల్గొని పుస్తకాలను శాసనసభ్యురాలు మాధవి ఆవిష్కరించి తొలి ప్రతులను భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపకులు బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతులకు అందజేశారు.

# అమరావతి వార్త



## రాష్ట్రమంత్రిగా అనగాని



రేపల్లె, జూన్ 13, ప్రభాతవార్త :గత మూడు పర్యాయాలుగా స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ రేపల్లె నియోజకవర్గంలో విజయం సాధిస్తూ హ్యాట్రిక్ విజయం సాధించారని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాచంశెట్టి మహేష్ అనా ్నరు. బుధవారం స్థానిక రాజ్యలక్ష్మీ సెంటర్‌లో అనగాని మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బాణాసంచా కాల్చుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న మంత్రి పదవి అనగాని దక్కటంతో ఈ ప్రాంతంలో టిడిపి, బిజెపి, జనసేన శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబు కేబినేట్ ప్రమాణస్వీకారం








## కూటమి నేతల సంబరాలు

మాచర్ల, జూన్ 12 ప్రభాతవార్తః రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతో బుధవారం మాచర్ల పట్టణంలో కూటమి నేతలు సంబరాలు జరుపుకున్నారు.



పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో గల స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, బుల్లి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నడిపించాలి

మాచర్ల, జూన్ 12 ప్రభాతవార్తః అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం మాచర్ల నియోజకవర్గంను అభివృద్ధిలో నడిపించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మాచర్ల




నియోజకవర్గం నుంచి గెలుపొందిన బ్రహ్మారెడ్డి నియోజకవర్గంలో తాగు, సాగునీటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. వరికపూడిశెల ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రానికే మార్గనిర్దేశంగా నిలపాలన్నారు. కక్షలు, కార్పణ్యాలకు దూరంగా ప్రజలు ప్రశాంత జీవనం సాగించేందుకు తోడ్పడాలన్నారు. ఆయన వెంట షేక్ బాబు, వంగపాటి నాగరాజు, షకీర్ అలి తదితరులు ఉన్నారు.

## వర్సిటీ వద్ద బాణాసంచా పేల్చి సంబరాలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్ 12,ప్రభాతవార్త : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు నాల్గవసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయంలోని టిఎన్‌టియుసి,టిఎన్ఎస్ఎఫ్ సంఘాలు బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు.ముందుగా డైక్‌మన్ ఆడిటోరియంలో చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని తిలకించిన విద్యార్థి ఉద్యోగ సంఘ నాయకులు వర్సిటీ ముఖద్వారం వద్దకు వచ్చి భారీ కేకును కట్ ఈ చేశారు.ఈ సందర్భంగా అధ్యాపకులు ఆచార్య వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముందుచూపు గల నాయకుడిగా చంద్రబాబుకు గొప్ప పేరుందని,దాన్ని నిజం చేస్తూ ప్రపంచం గరి ్వంచేలా ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతిని నిర్మిస్తారని పేర్కొన్నారు.తద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కలి ్పస్తారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా విద్యార్థినులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దే క్రమంలో నూతన ప్రణాళికలు తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమం,అభివృద్ధి,ఉపాధి కల ్పన వంటివి పూర్తి చేస్తారని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉద్యోగులు డాక్టర్ వెంకట రమణ,టిఎన్‌టియుసి అధ్యక్షుడు వి.విష్ణుప్రసాద్,ఎన్.వేంకటేశ్వర్లు,ఎన్.కోటేశ్వరరావు,ఎల్.రాంబాబు,ఎన్.కోటేశ్వరరావు,ఎన్.సాంబయ ్య,ఆర్.ఆనంద్,కనకరాజు,ఏ.గోపి,కె.అభిషేక్,ఎన్.శ్రీనివాసరావు,ఎన్.నాగేశ్వరరావు,వి.వరప్రసాద్,ఎ ంవిఎస్ ప్రభాకర్,ఎన్.విజయ్,టిపి సురేంద్రరెడ్డి,ఉద్యోగులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షపై విద్యార్థులు,తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేయాలి

గుంటూరు కల్చరల్, జూన్ 12,ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎంబిబిఎస్,బిడిఎస్,ఆయుష్ తదితర కోరు ్సల్లో ప్రవేశానికి ఉద్దేశించిన నీట్ పరీక్ష నిర్వహించిన రోజునే ప్రశ్నాపత్రం లీక్ అయినట్లు విద్యార్థులు,వారి తల్లిదండ్రుల లేవనెత్తున్న సందేహాలను నివృత్తి చేయాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది.67మంది విద్యార్థులు పూర్తిమార్కులతో మొదటి ర్యాంకులో నిలవడం,హర్యానాలో ఆపరీక్షాకేంద్రంలో రాసిన విద్యార్థులకు అత్యధిక మార్కులు రావడం అందర్ని ఆందోళనకు గురిచేసిందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.గ్రేస్ మార్కుల విషయంలో కూడా అన్యాయం జరిగిందని వైద్య వృత్తికి నేడు సమాజంలో ఉన్న ప్రాధాన్యత రీత్యా నీట్ పరీక్ష విషయంలో సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని కేంద్రాన్ని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది.

## మన పురాణాలు పుస్తకావిష్కరణ

గుంటూరు కల్చరల్,జూన్ 12,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ యల్లాప్రగఢ మల్లికార్జునరావు రచించిన మన పురాణాలు - కథా సంపుటాలు పుస్తకావిష్కరణ సభ బుధవారం జరిగింది.సభకు సాహితీవేత్త పెద్ద సాంబశివరావు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి పుస్తకాన్ని ఆవిష్కరించారు.అతిధులుగా ఆలయ కమిటీ అధ ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమా మహేశ్వరరావు,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మల్లాది కైలాసనాథ్,పావులూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.తొలి కాపీని భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ నిరా ్వహకులు బొల్లేపల్లి సత్యనారాయణ,లలితాంబ దంపతులకు అందజేశారు.ఈ సందర్భంగా రచయిత డాక్టర్ యల్లాప్రగఢ మల్లికార్జునరావు ఇందిరాశేషు దంపతులను ఘనంగా సత్కరించారు.

## విద్య,వైద్య వ్యవస్థల్లో సమూల మార్పులు రావాలి

గుంటూరు కల్చరల్,జూన్ 12,ప్రభాతవార్త : కారొ ్పరేట్ సంస ్కృతి పుణ్యమా అని విద్యాసంస్థల్లో పేద,ధనిక అంతరాలు పెరిగిపోతున్నాయని విద్య,వైద్యం అందని ద్రాక్షలా మారాయని పేదలకు ఉచితంగా అందించాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థల దయాదాక్షిణ్యాలకు వదిలేస్తున్నాయని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మేధావులు,విద్యావంతులు ఆందోళన వ్యక్తంచేశారు.సంస్థ కార్యాలయంలో విద్య,వైద్య వ్యవస్థల్లో సమూల మారు ్పలు రావాలి అన్న అంశంపై పాల్గొన్నవారు చర్చించారు.చర్చలో సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ స్కూల్ ్స అంటే పేదవారికి,కార్పొరేట్ ప్రవేట్ స్కూల్ ్స అంటే మధ్యతరగతి,డబ్బున్న వాళ్ళ పిల్లలకు చెందినవని అందరూ భావిస్తున్నారని మోయలేని ఫీజుల భారంతో పేద పిల్లలు ఎక్కువగా మున్సిపల్,ప్రభుత్వ స్కూళ్ళకే పరిమితమవుతున్నారన్నారు.పేరెంట్స్ అసోసియేషన్ కన్వీనర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ నేటి పిల్లలు మొబైల్ ఫోన్లు,ఐప్యాడ్‌లకు అతుక్కు పోతున్నారన్నారు.కార్పొరేట్ స్కూళ్ళలో ఆటలాడించడం,సంగీతం,నృత్యం లాంటివి ఉండవని సబ్జక్టులు బట్టీ పట్టించడం తప్ప ఏమి చేయరన్నారు.

## ఎన్డీఏ కూటమి సంబరాలు

గురజాల, జూన్ 12 ప్రభాతవార్తః ఎన్డీఏ కూటమి అభ్యర్థి నారా చంద్రబాబునాయుడు బుధవారం నాలుగోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో గురజాల పట్టణంలో ఎన్డీఏ కూటమి నేతలు సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఎన్డీఏ కూటమి నేతలు కేక్ కట్ చేశారు. రాష్ట్రాభివృద్ధి కేంద్రంలో బీజేపీతోపాటు రాష్ట్రంలో చంద్రబాబునాయుడుతోనే సాధ్యమన్నారు. రాజధానిగా అమరావతి కావాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్నా కూటమికే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ పుల్లయ్య, బీజేపీ నేతలు లీలాకృష్ణ, జక్కా కోటేశ్వరరావు, మారం రామలింగేశ్వరరావు,



జనసేన మండల కన్వీనర్ ఉప్పిడి నరసింహారావు, పసుమర్తి మణి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆర్యవైశ్య నేతలు కూడా సంబరాలు జరుపుకున్నారు. పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు. కేబినేట్లో డీజే భరత్‌ను తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతంగి నాగేశ్వరరావు, భవిరిశెట్టి ఫణికుమార్, చీతిరాళ్ల సుబ్బారావు, పంతంగి వాసు, దాస నరసింహ, ప్రభాకరరావు, మాడ రమేష్, బొగ్గవరపు అక్కేశ్వరరావు, మూర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

june 13MN 6 PG -GNTffffff.qxd:june 13MN 6 PG -GNTffffff.qxd 01/01/01 7:08 AM Page 1



# పల్నాడు జిల్లా వార్త



## ట్రాఫిక్ జామ్‌తో... స్కూటర్‌పై సిఎం ప్రమాణస్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్12, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకార మహోత్సవం సందర్భంగా భారీస్థాయిలో లక్షలాదిమంది అభిమానసంద్రంతోగన్నవరం హైవే పరిసరాలు స్దంభించిపోవడంతో చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు వెళుతున్న కారు ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుపోయింది. అక్కడనుంచి ప్రమాణ స్వీకార ప్రాంతానికి చేరుకోవటానికి ప్రత్తిపాటి సాహసయాత్ర చేశారు. జాతీయ రహదారిపై పూర్తిగా వాహనాలు కిక్కిరిసిపోవడంతో తాను ప్రయాణిస్తున్న కారును అక్కడే వదిలిపెట్టి స్దానిక కార్యకర్తల సహాయంతో స్కూటర్‌పై



సభాప్రాంగణానికి చేరుకున్నారు. బుధవారం కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లి ఐటిపార్క్ సమీపంలో చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమానికి మూడు పార్టీల శ్రేణులు లక్షలాదిగా పోటెత్తారు. భారీ సంఖ్యలో వాహనాలలో తరలిచ్చారు. దీనితో జాతీయ రహదారిపై విపరీతమైన రద్దీ ఏర్పడింది. వాహనాలు ముందుకు కదలలేని పరిస్దితి నెలకొంది. ఫలితంగా ముందుగానే ప్రమాణస్వీకార కార్యక్రమానికి బయలుదేరినా మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. ఎంత ప్రయత్నించినా ప్రమాణ స్వీకార సభకు చేరుకోలేని పరిస్దితి ఏర్పడింది. వేదికవద్దకు షుమారు 2కిలోమీటర్ల దూరంలో ట్రాఫిక్‌లో ప్రత్తిపాటి చిక్కుకున్నారు. ఎటూ కదలలేని పరిస్దితులలో కారులోనుంచి దిగి కార్యకర్తకు చెందిన ద్విచక్రవాహనంపై సభా ప్రాంగణంకు చేరుకున్నారు. అప్పటికే ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణస్వీకారం పూర్తయింది. అక్కడకు చేరుకున్న ప్రత్తిపాటి అందరికి శుభాకాంక్షలు తెలిపి వెనుదిరిగారు. అయితే ఇదే సమయంలో ట్రాఫిక్ రద్దీ, అభిమానం సందోహం మద్య ప్రత్తిపాటి స్కూటర్‌పై ప్రయాణ దృశ్యాలు అందరిని అకట్టుకున్నాయి.

## గంగమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్న 38వ వార్డు టిడిపి నాయకులు

చిలకలూరిపేట, జూన్12, ప్రభాతవార్త: పట్టణంలోని 38వ వార్డుకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు జంగా వినాయకరావు ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా కాలనీకి చెందిన టిడిపి వీరాభిమాని జక్కులమాత రాజు మాజీమంత్రి ప్రత్తిపాటి ఇటీవల జరిగిన ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలవాలని గంగమ్మతల్లికి మొక్కుకున్నారు. దానిలో భాగంగా బుధవారం వారి కుటుంబసమేతంగా టిడిపి వార్డు నాయకుల సమక్షంలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి



నాయకులు, కౌన్సిలర్లు, టిడిపి మహిళా నాయకులు మాట్లాడుతూ చిలకలూరిపేట అభివృద్ధి ప్రధాత, నిత్యం ప్రజల సమస్యలపై కృషిచేస్తున్న కృషీవలుడు ప్రత్తిపాటి చిలకలూరిపేట నియోజకవర్గంలో ఒక ప్రభంజనం సృష్టించడమే కాకుండా భారీ మెజారిటీతో గెలవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో మరెన్నో ఉన్నాత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డుకౌన్సిలర్ జంగా సుజాత, టిడిపి నాయకులు ఆరికట్ల భూలక్ష్మీ, రమావతు సాలిబాయి. అనంత నాగేశ్వరరావు, బి శ్రీనునాయక్, ఇంటూరి శేఖర్, బొజ్జా మల్లిఖార్జునరావు, కన్నెగంటి వెంకటేశ్వర్లు, కె నాగేశ్వరరావు, కుమారి, చినయలమంద, గురవయ్యలతో పాటు వివిధ హోదాలలో ఉన్న టిడిపి మహిళా నాయకులు, వార్డు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పూజలలో పాల్గొన్నారు.

## సిఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం సందర్భంగా స్వీట్లు పంపిణీ

చిలకలూరిపేట, జూన్12, ప్రభాతవార్త: ఇటీవల జరిగిన ఎన్నికలలో కూటమి అభ్యర్దులు అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం జరిగింది. కాగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం



పట్టణంలోని 10,11 వార్డుల పరిధిలో మెమిన్ బజారుకు చెందిన ముస్లిం మైనారిటి మహిళలు స్వీట్లు తీసుకొని ఆయావార్డులలో అందరికి పంచిపెట్టి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. రాష్ట్రానికి పట్టిన శని విరగడైపోయిందని, రాష్ట్ర ప్రజలందరికి మంచిరోజులు వచ్చాయని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతి..దర్యాప్తు చేస్తున్న పోలీసులు

యడ్లపాడు, జూన్ 12, ప్రభాతవార్త : మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలో వ్యక్తి అనుమానాస్పద పరిస్తితులలో మృతి చెందిన సంఘటన చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై జి శామ్యూల్ రాజీవ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం స్దానిక సినిమాహాల్ సమీపంలో షేక్ మీరాబికి సంబంధించిన ఇంటిలో గత కొన్ని సంవత్సరాల నుండి అద్దెకు ఉంటున్న బట్ల నాగిరెడ్డి(40) మృతి



చెందటం చోటుచేసు కుందని, అయితే ఇతను తిమ్మాపురం గ్రామంలోని వసంతా నూలు మిల్లులో సెక్యూరిటి గార్డుగా విధులు నిర్వహించుతున్నాడని, ఇతని స్వంత గ్రామం ఎన్‌టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గండెపల్లి గ్రామమని, ఇతను వివాహితుడని, ఇక్కడ ఒక్కడే ఉంటున్నాడని, అయితే ఇతనికి మద్యం అలవాటు ఉందని, ఇంటి తలుపులు వేసి ఉండి లోపలి నుండి దుర్వాసన రావటంతో స్దానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వటంతో వెంటనే వెళ్ళి పరిశీలించగా మృతుడు గత రెండు లేదా మూడు రోజుల క్రితం మృతి చెంది ఉంటాడని, వంటి నిండా ఈగలు దుర్వాసన వస్తుందన్నారు. మంచం ప్రక్కనే మద్యం సీసా ఉందని, మృతికి సంబంధించిన వివరాలు తెలియరాలేదని, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వటం జరిగిందన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు అదారంగా కేసు నమోదుచేసి దర్యాప్తు నిర్వహించటం జరుగుతుందన్నారు.

## సాగుకు సమాయత్తమైన రైతు

యడ్లపాడు, జూన్ 12 ప్రభాతవార్త : ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎప్పుడు పడితే అప్పుడు కురుస్తున్న వర్షాలకు రైతన్నలు సమస్యల సుడిగుండంలో పడి సతమతమవుతున్నారు. గత నాలుగైదు సంవత్సరాల నుండి పంటలు అన్నీ నష్టాలనే చూపుతున్నా, దానికి భిన్నంగా గత ఏడాది ఒకింత అశాజనకంగా సంవత్సరం ప్రారంభమైనదిగదా అనుకుంటే దానికి అనుగుణంగా అప్పుడప్పుడు క్రమం



తప్పకుండా కురిసిన వర్షాలకు ప్రత్తి పంట ఇతర పంటలు రైతులకు అశాజనకంగా ఎదుగుదల సాగింది. కాని ఏఇతర అపరాల పంటలు పెట్టుబడులు కూడా రాకుండా నష్టాలను చూపాయి. వాటికి ఒకి ంత రైతులు నిరాశ వెలుబుచ్చినా ప్రత్తి ఉందిగా అన్ని నష్టాలను పూడుస్తుందిలే అన్న ధీమాగా ఉన్న రైతన్నలకు ఇది కూడా అవే పంటల జాబితాలోకి చేరక తప్పలేదు. గతేడాది అల్పపీడన ప్రభావం వల్ల కురిసిన భారీ వర్షాలకు వాగులు, చెరువులు, కుంటలు పొంగి పొర్లి పంటలను ము ంచెత్తాయి. ఒక్కసారిగా అకాల వర్షం ప్రభావం అశలు అన్నీఅడియాశలుగా మిగిల్చిందని, ఎక్కడి ప్రత్తి అక్కడ పొలంలో తడిచి పోవటం వల్ల అదిదేనికి పనికిరాకుండా పోయిందని, ఇప్పటి వరకు ఉన్న డబ్బులు పెట్టుబడుల రూపంలో పెట్టామని, ఇప్పుడు చేతికందిన పంట కళ్ళము ందే పాడైపోతున్నదని వారంటున్నారు. పేరుకుపోతున్న అప్పులు కొంతవరకు తీరి వడ్డున పడవచ్చులే అనుకున్న అన్నదాతకు రుతుపవనాల వచ్చిన అకాల వర్షం రైతులకు కంటిమీదకునుకు లేకుండా చేసిందన్నారు. ప్రతి రైతు సొంత భూమి ఉన్నా లేకున్నా కౌలు భూములను వేల రూపాయలు వెచ్చించి ఈ పంటలను సాగుచేయుచున్నారు. ఉన్న అప్పులు తీరితేగాని కొత్తవి ఇవ్వటం జరుగుతుందని అంటున్నారనిరైతులు తెలుపుతున్నారు. ఉన్న అప్పుల సంగతి ఏమిటి.. కోత్త రుణాల మాటేమిటి. ప్రతి ఏడాదికేడాదికి అప్పులు పెరగటం తప్ప మరేమి కనపడటంలేదని, అందుకు పొలంవేయాలాలేదా అనే సందిగ్ధంలో పడ్డామని కౌలు రైతులు అంటున్నారు. మరి ఈ ఏడాది ఏవిధంగా ఉంటుందోనన్న సందేహం వ్యక్తపరుస్తున్నారు వారు. ఏది ఎమైనా రైతు పండిస్తేగాని సామాన్యుడికి దొరకని నిత్యఅవసర సరకులు. వారికి అన్నివిధాల అదుకోవలసిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు పలువురు.

## నూతన మంత్రివర్గానికి శుభాకాంక్షలు తెలిపిన కొమ్మాలపాటి

నరసరావుపేట, జూన్ 12 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు కావటం పట్ల బుధవారం పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ సంతోషం వ్యక్తం చేసారు. అదే విధం గా రాష్ట్ర ప్రభుత్వంలోని నూతన మంత్రివర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సమక్షంలో నూతన ప్రభుత్వం కొలువు తీరటం గొప్ప విషయమన్నారు. రాష్ట్ర ప్రగతి జట్టు సిద్దమైందని, వారికి పార్టీ చేయూత ఉంటుందన్నారు. అవినీతి రహిత పాలన అందించే చంద్రబాబు వంటి నాయకుడు ముఖ్యమంత్రి గా ఉండటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న ఆదృష్టమన్నారు. ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్దిని పరుగులు పెట్టించే బలం ఆయనకు మాత్రమే ఉందన్నారు. జిల్లా ప్రజలు అందరి తరుపున నూతనంగా ఏర్పాడిన ప్రభుత్వానికి శుభకాం క్షలను టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తెలిపారు.

## ఎమ్మెల్యే అరవిందబాబును కలిసిన రెడ్‌క్రాస్ ప్రతినిధులు

నరసరావుపేట, జూన్ 12 ప్రభాతవార్త : శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబును బుధవారం పల్నాడు జిల్లా రెడ్‌క్రాస్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసారు. కమిటి ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్ మోహన్‌రెడ్డితో పాటు వైస్ ఛైర్మన్ పివియం శరత్‌బాబు, సభ్యులు బత్తుల మురళి, కెయంఎన్‌వి శ్రీనివాసగుప్తా, డా.రెహమతుల్లా, జివిఎస్ రాము, డా.మురళీధర్, మస్తాన్‌వలి




తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎమ్మెల్యేగా విజయం సాధించిన డాక్టర్ అరవిందబాబును వారు ఘన ంగా సత్కారించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రెడ్‌క్రాస్ చేస్తున్న సేవలను వాటి పురోగతిని, బ్లడ్ సెంటర్ స్దితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేగా తన వంతు ప్రోత్సాహం అందిస్తామన్నారు. తన పరిధిలో సహాయ సహకారాలు ఇవ్వటం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు రెడ్‌క్రాస్ ప్రతినిధులకు తెలిపారు.

## పరస్పర దాడులు...ఒకరికి గాయాలు

దుర్గి, జూన్ 13, ప్రభాతవార్త : ఆత్మకూరు ఎస్సీ కాలనీలో ఇరువర్గాలు పరస్పర దాడులు చేసుకున్న సంఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. ఎస్సీ కాలనీకి చెందిన సమీప బంధువులు బోరు నీటిని పట్టుకునే విషయంలో ఇరు వర్గాల మద్య వివాదం చోటుచేసుకుంది. దీంతో ఇరువర్గాలు పరస్పర దాడులు చేసుకున్నారు. ఈ సంఘటనలో ఒకరికి గాయాలవ్వగా పలు ద్విచక్ర వాహనాలు



ధ్వంసమయ్యాయి. విషయం తెలుసుకున్న దుర్గి ఎస్సై కోటయ్య సంఘటనా స్థలాన్ని సందరి ్శంచి ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## టిడిపి విజయోత్సవ ర్యాలీ

దుర్గి, జూన్ 13, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించటం పట్ల కోలగొట్లకు చెందిన టిడిపి శ్రేణులు బుధవారం విజయోత్సవ వేడుకలను జరిపారు. కోలగొట్ల నుంచి భారీ స్థాయిలో ట్రాక్టర్‌లో అభిమాన నాయకుల ఫోటోలు, బ్యానర్లతో అడిగొప్పల శ్రీనిదానంపాటి అమ్మవారి సన్నిధి వద్దకు భారీ ర్యాలీ నిర్వహించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాగులూరి నారయ్య, మేకల దాసు, పలువరు టిడిపి అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతానికి పశువుల కాపరి మృతి

దుర్గి, జూన్ 13, ప్రభాతవార్త :విద్యుత్ షాక్‌కు పశువుల కాపరి మృతి చెందిన సంఘటన శ్యామరాజుపురంలో జరిగింది. గ్రామానికి చెందిన మేకల సురేష్(19) పశువులను తోలుకొని మేతకు పొలం వెళ్లాడు. భూమిలో ఉన్న విద్యుత్ తీగలు తగలటంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని దుర్గి ఎస్సై సందర్శించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సామాజిక సమతూకం, యువతరానికి పెద్దపీటగా మంత్రివర్గం: జీ.వీ




వినుకొండ, జూన్12, ప్రభాతవార్త: అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ సామాజిక సమతూకం పాటిస్తూ యువతరానికి పెద్దపీట వేసిన రాష్ట్ర మంత్రివర్గ కూర్పు అద్భుతంగా కుదిరిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. 17 మంది కొత్తవారికి అవకాశం కల్పించడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరదృష్టికి నిదర్శమన్నారు. అన్ని సామాజిక వర్గాలు, ప్రాంతాలు, జిల్లాలకు ప్రాధాన్యత లభించేలా చంద్రబాబు జాగ్రత్తలు తీసుకున్నారని కితాబిచ్చారు. చంద్రబాబు ఎంచుకున్న ఈ జట్టు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రప్రధాన నిలుపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సియం చంద్రబాబు ప్రమాణస్వీకార ప్రత్యక్ష ప్రసారంలో జిల్లా కలెక్టర్


నరసరావుపేట, జూన్ 12 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాత్కర్ బుధవారం పట్టణంలో నిర్వహించిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం లో పాల్గొన్నారు. స్దానిక టౌన్ హాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రివర్గం ప్రమాణస్వీకారంకు సంబంధించి ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. నేరుగా అక్కడ వరకు వెళ్లే అవకాశం లేని వారు కోసం



జిల్లా యంత్రాంగం టౌన్‌హాల్లో భారీ ఎల్ ఈడిలు ఏర్పాటు చేసింది. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాత్కర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం పా ర్టీ నాయకులు ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టిడిపి విజయంతో రాష్ట్రానికి మేలు

నరసరావుపేట, జూన్ 12 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ విజయంతో రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ అన్నారు. బుధవారం ఆయన సినీ నటులు సుమన్, ఎమ్మెల్యే డాక్టర చదలవాడ అరవిందబాబును మర్యాద పూర్వకంగా కలిసి వారిని సత్కారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నీ వర్గాల ప్రజలు వైకాపాపాలన వలన తమకు నష్టం కల్గుతుందని భావించి టిడిపి కూటమి



అభ్యర్థులను అత్యధిక మెజార్టీలతో గెలిపించటం జరిగిందన్నారు. సియం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్రం అభివృద్ధి వైపు వేగంగా ఎదుగుతుందని ఈ సందర్భంగా కపలవాయివిజయకుమార్ తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, డాక్టర్ చింతా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్‌యు ఎంఎస్‌సి లో కృష్ణవేణి విద్యార్ధుల ప్రతిభ

నరసరావుపేట, జూన్ 12 ప్రభాతవార్త : ఏఎన్‌యు ప్రకటించిన ఎంఎస్‌సి లో కంప్యూటర్ సైన్స్, కెమిస్ట్రీలలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థు లు అత్యధిక మార్కులు సాధించారు. వివరాలను బుధవారం ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. యూనివర్శిటి విడుదల చేసిన ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 4వసెమ్‌లో మంచి ప్రతిభను తమ విద్యార్థులు ప్రదర్శిచారన్నారు. ఎంఎస్‌సిలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో కెశ్రీ లక్ష్మి 450 మార్కులకు గాను 375 మార్కులు, పి ఆస్మాబేగమ్ 372 మార్కులు, కె వెంకటసాయిప్రియ 369 మార్కులు సాధించారని తెలిపారు. అదే విధంగా ఎంఎస్‌సి కెమిస్ట్రీలో ఆర్ శ్రీ వల్లి 650మార్కులకు గాను 507 మార్కులు, ఎం అనూష 498, షేక్ అఫ్‌రిన్ హసన్484 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు డైరెక్టర్ కె నాసరయ్య, టి సురేఖ, డి యేగేశ్వరరావు, వై శ్రీకాంత్, కె అప్సర, డి చెన్నకేశవులు అభినందించారు.

## నేటి నుండి పాఠశాలల పునఃప్రారంభం



కారంపూడి, జూన్ 12 ప్రభాతవార్త: వేసవి సెలవులు ముగియడంతో గురువారం నుండి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. మండలంలో 10 జిల్లా పరిషత్ హైస్కూల్స్, 37 ప్రాథమిక పాఠశాలలు, 7 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉండగా పాఠశాల విద్యార్థులకు విద్యాకానుక కింద పాఠ్యపుస్తకాలు చేరుకున్నాయి. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేయనున్నారు. మండల విద్యాశాఖ అధికారులు రవికుమార్, కాంతారావులకు ఇప్పటికే పాఠశాలలు పునఃప్రారంభానికి విద్యాశాఖ ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు అందాయి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అధికంగా చేర్చుకునే విధంగా విద్యాశాఖ కృషి చేస్తుంది.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

కారంపూడి, జూన్ 12 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం సందర్భంగా బుధవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూటమి నేతల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు న్యాయం జరగాలంటే టీడీపీతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, చికెన్ కొట్టు జానిబాష, బడిగడుగుల లక్ష్మీనారాయణ, కొండా రమణ, కాటంరెడ్డి, నాగలక్ష్మి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా మేజర్లు సాగునీరు చివరి భూములకు అందేదెలా..!

కారంపూడి, జూన్ 12 ప్రభాతవార్త: సాగర్ కుడి కాలువవ పరిధిలోని కారంపూడి సబ్ డివిజన్లో ఉన్న మేజర్లు అధ్వానంగా ఉన్నాయి. మేజర్లకు సిమెంటు లైనింగ్ పడిపోయి, బిచ్చులు లేచి పగుళ్ల తేలి, ముళ్ల పొదలతో మేజర్లు ఉన్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. సబ్ డివిజన్ పరిధిలో మిరియాల, రామాపురం, కేసానుపల్లి, పెద్దకొదమగుండ్ల, గుత్తికొండ, కోటనెమలిపురి, చర్లగుడిపాడు, జానపాడు మేజర్లు ఉండగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఈ ఖరీఫ్‌లో సాగునీరు విడుదల చేస్తే పరిస్థితి ఏమిటని అర్థం కావటం లేదు. నీరు వృథాగా పోయే అవకాశం ఉండగా అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని పలువురు రైతులు విమర్శలు చేస్తున్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలో 1120 లక్షల ఎకరాల భూమి సాగులో ఉంది. ప్రతి ఏటా రెవెన్యూ శాఖ అధికారులు రైతుల వద్ద నీటి తీరువా వసూలు చేస్తున్నా, మేజర్ల అభివృద్ధికి కృషి చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. నాగార్జున సాగర్ పూర్తి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 504.70 అడుగులు మాత్రమే నీరు ఉంది. ఈ ఏడాది వర్షాలు సానుకూలంగా కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు



తెలపడంతో సాగర్ జలాశయానికి నీరు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. నీరు విడుదలయితే సాగర్ ప్రధాన కాలువ నుండి మేజర్లకు వెళ్లే నీరు చివరి భూములకు వెళ్లే అవకాశాలు లేవని కొందరు రైతులు తెలుపుతున్నారు. గత అయిదేళ్ల నుండి మేజర్లు మరమ్మతులకు నోచుకోకపోవడంతో ముళ్ల చెట్లతో నిండిపోయాయి. జలవనరుల శాఖ అధికారులు మాత్రం మేజర్ల మరమ్మతులకు చొరవ చూపనట్లు తెలుస్తుంది. పల్నాడు ప్రాంతంలో వరి పంటకు రైతులు ప్రాధాన్యత ఇస్తారు. గతేడాది వర్షాభావ పరిస్థితులు సానుకూలంగా లేకపోవడంతో వరిపంట సాగు చేయక కేవలం బోర్ల కింద అరకొరగా వరి పంట వేశారు. పెద్దకొదమగుండ్ల, కేసానుపల్లి, గుత్తికొండ, జానపాడు మేజర్లు పూర్తి శిథిలావస్థలో ఉండి సరైన లైనింగ్‌లు కూడా లేకపోవడం, నీరు వస్తే రోడ్లపై పారే అవకాశాలు ఉన్నట్లు కనిపిస్తుంది. 2021లో మేజర్ల మరమ్మతులకు అధికారులు నిధులు కేటాయించారు. పనులు చేయకుండా ఆ నిధులు స్వాహా అయినట్లు తెలుస్తుంది. అధికారులు కొందరు ప్రజాప్రతినిధులతో కలిసి నిధులు మింగేశారని విశ్వసనీయంగా తెలుస్తుంది. అయినా ఆ నిధుల గురించి మాట్లాడే అధికారే కరవయ్యారు. గతేడాది సబ్‌డివిజన్ పరిధిలోని కొన్ని మేజర్ల మరమ్మతులకు కోటి 20 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు పంపారు. ప్రతిపాదనలు పంపినా జలవనరుల శాఖ అధికారులు మాత్రం నిధుల మంజూరుకు చొరవ చూపలేదు. ఈ ఏడాది అయినా అధ్వానంగా ఉన్న మేజర్లను దృష్టిలో పెట్టుకొని మరమ్మతులు చేపట్టి సాగునీరు చివరి భూములకు అందేవిధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.


# నాదెండ్ల మనోహర్ అను నేను..

తెనాలి, జూన్ 12, ప్రభాతవార్త: రాష్ట్ర రాజధాని అమరావతిలో భాగమైన ఆంధ్రాప్యారీస్ తెనాలి నుండి గత రికార్డులను బద్దలు చేస్తూ భారీ మెజార్టీతో శాసన సభ్యుడిగా ఎన్నికైన నాదెండ్ల మనోహర్ కూటమి నూతన మంత్రి వర్గంలో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. గన్నవరం సమీపంలో కూటమి మంత్రి వర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అతిరథుల మహారథుల నడుమ అశేష జనవాహిని ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ క్రమంలో గుంటూరు పార్లమెంట్ జిల్లా నుండి మంత్రి వర్గంలో నారా లోకేష్ తరువాత జనసేన పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించే ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌కు మంత్రి వర్గంలో స్థానం లభించడం పట్ల బుధవారం పట్టణంలో కూటమి శ్రేణులలో ఆనందం వెల్లివిరిసింది. పలు కూడళ్ళలో నవ్యాంధ్ర రెండో సారి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన క్రమంలో తెనాలి నుండి నాదెండ్ల మనోహర్ అను నేను అంటూ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున పట్టణంలో సందడి వాతావరణాని న్ని సృష్టించారు. ఈ క్రమంలో 15వ వార్డులో తెలుగుదేశం, జనసేన శ్రేణులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బారీ కేక్‌కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యదేవర శివలింగప్రసాద్, వాసిరెడ్డి సులోచన, గిరిగణేష్, రాఘవరావు, వెంకటేశ్వరరావు, నన్నపనేని శ్రీను, సూర్యదేరవ నిర్మల, గుంటుపల్లి సుజాత, వాసిరెడ్డి జ్యోతి, ఏలూరిపద్మ, దేవాభక్తుని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గంగానమ్మపేట కూడలిలో తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య సంఘ నాయకులు బారీ కేక్‌ను కట్ చేసి బాణాసంచా కాల్చి నూతన మంత్రి వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. రైల్వే స్టేషన్ సెంటర్‌లో 34వ వార్డుకు చెందిన తెలుగుదేశం, జనసేన నాయకులు బాణసంచాకాలి ్చ బారీ కేక్‌ను కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మంత్రి నాదెండ్ల మనోహర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న కూటమి ప్రభుత్వంలో రాజధానిలో భాగమైన తెనాలి అభివృద్ధిలో ప్రత్యేకతను చాటుకోనుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జగన్, బిట్రా కనకదుర్గ, గాలి సుజన్, యర్రగుంట్ల మహేష్, దావూద్, అహ్మద్ షరీఫ్, కోటేశ్వరరావు, లింగినేని సాంబశివరావు, చల్లా శ్రీనివాసరావు, బి. శ్రీకాంత్, నేల పాటి రాముడు పాల్గొన్నారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన ఆనందాన్ని నియోజకవర్గ ప్రజలు విశేషంగా ఆస్వాదించారు.



## మేరునగధీరుడు నరేంద్ర.....మంత్రి పదవికి దూరం..?

పొన్నూరు, జూన్ 12, ప్రభాతవార్త: చిరునవ్వుకు కేరాఫ్ అడ్రస్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్. ఆప్యాయతగా పలుకరిస్తూ, సమస్యలను పరిష్కరిస్తూ మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం కొనసాగింపులో నియోజకవర్గంలో తనదైన ముద్ర వేశారు. ఏ ఊరెళ్ళినా...ఏవార్డుకెళ్ళినా....ప్రతి ఒక్కరిని పేరుతో పలుకరించడం ఆయన తండ్రి స్వర్గీయ వీరయ్య చౌదరి నుంచి ఈయనకు సంక్రమించింది. పిలుపుకే పులకరించి పోతారు ఓటర్లు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మాజీ మంత్రి ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, మంత్రిగా సంగం డెయిరీ ఛైర్మన్‌గా పనిచేసి పేరు ప్రఖ్యాతులు గడించారు. ఆయన మరణానంతరం రాజకీయ ఆరంగేట్రం చేసిన ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అంచెలంచెలుగా ఎదుగుతూ ఎంతో అనుభవాన్ని పుణికిపుచ్చుకున్నారు. వరుసగా ఐదు పర్యాయాలు ఓటమి ఎరుగని మేరునగధీరుడు ఎమ్మెల్యేగా తన బాధ్యతలు నిర్వర్తిస్తూ సంగం డెయిరీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఏనాడూ కార్యకర్తలను అధైర్యపరచలేదు. 2004సంవత్సంలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలైనప్పటికీ గుంటూరు జిల్లాలో 19నియోజకవర్గాల్లో



18నియోజకవర్గాలలో కాంగ్రెస్ గెలుపొందగా ఒకే ఒక్క స్వర్ణపురిని గెలిపించుకొని నరేంద్రకుమార్ చరిత్ర పుటల్లో నిలిచారు. 2019లో స్వల్ప మెజార్టీతో ఓటమి పాలైనప్పటికీ నరేంద్రకుమార్‌ను ఈ ప్రాంత ప్రజలు మాజీగా ఎన్నడూ చూడలేదు. ప్రస్తుత ఎన్నికల్లో అఖండ మెజార్టీ(32,915)గెలుపొంది పార్టీ అధిష్టానానికి తన ప్రతిభను మరోసారి రుజువు చేశారు. అయితే గెలిచిన ప్రతిసారి టిడిపి అభిమానులు మంత్రి పదవి వస్తుందని దృఢవిశ్వాసంతో ఎదురు చూడడం...తీరా ధూళిపాళ్ళ పేరు లేకపోవడం షరా మామూలు అవుతుంది. ఆరవసారి విజయాన్ని సాధించిన ధూళిపాళ్ళ సుదీర్ఘ అనుభవజ్ఞులుగా మంత్రి పదివిని కైవసం చేసుకొంటారని యావత్ జిల్లా ఎదురు చూసింది. చివరి క్షణంలో జాబితాలో నరేంద్ర పేరు లేకపోవడం శ్రేణుల్లో నిరుత్సా హం మిగిలింది. ఇంతటి ప్రతిభావంతుడైన నాయకునికి మంత్రి పదవి కట్టబెట్టకపోతే ఈ ప్రాంత అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందని కొందరు సీనియర్ నాయకులు ఆవేదన, ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. పార్టీ పుట్టిన నాటి నుంచి నేటి వరకు ధూళిపాళ్ళ కుటుంబం అంకితమై పనిచేస్తోంది. ధూళిపాళ్ళ సతీమణి జ్యోతిర్మయి సయితం ఎంతో సమయాన్ని పార్టీ అభివృద్ధికి కేటాయిస్తూ, గృహిణిగా తన బాధ్యత నిర్వర్తిస్తూ నియోజకవర్గంలో మన్ననలు పొందడం గమనార్హం. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ కుటుంబాన్ని గుర్తించాలని పార్టీ అధిష్టానానికి ద్వితీయశ్రేణి నాయత్వం తెలియజేస్తూనే ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి దయాదాక్షిణ్యంతో నరేంద్రకుమార్ నేతృత్వంలో స్వర్ణపురి అభివృద్ధి చెందుతుందనే దృఢవిశ్వాసంతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా అపరిష్కృతంగా ఎన్నో సమస్యలు చుట్టిముట్టి ఉన్నాయి. ఆటోగనర్ నిర్మాణం, అండ్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం, బైపాస్ రోడ్డు నిర్మాణం ఈ మూడు జరగాల్సి ఉంది. ప్రస్తుత పాలనలో వీటిని సాధించుకోగలమనే విశ్వాసం కూడా నాయకులు, కార్యకర్తల్లో ఉండడం గమనార్హం. అందుకే నరేంద్రకుమార్‌కు మంత్రి పదవి ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలు వక్కాణిస్తున్నారు.

## వీరవల్లి ఆధ్వర్యంలో సంబరాలు

తెనాలి, జూన్ 12, ప్రభాతవార్త:: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి తెలియజేశారు. ఈ సందర్భంగా మండల గ్రామమైన అంగలకుదురులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద బారీ కేక్‌ను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడికి మరియు మంత్రివర్గ ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును నాయకులు కనగాల నాగభూషణం, ఎల్ఎంఎల్ ఖాదర్, కనగాల పిచ్చయ్య, బొద్దులూరి వేణు, హనుమంతరావు, విష్ణు, నియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ద్వారానే అభివృద్ధి

తెనాలి, జూన్ 12, ప్రభాతవార్త:కూటమి ద్వారానే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని ఈగల్ ఫ్యామిలీ రెస్టారెంట్ అధినేత ఈదర వెంకటపూర్ణచంద్ రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరుగుతుందని ఈగల్ ఫ్యామిలీ రెస్టారెంట్ అధినేత ఈదర వెంకట పూర్ణచంద్ పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ఉన్న కార్యాలయంలో కూటమి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం నారా



చంద్రబాబునాయుడు చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి టిడిపి నాయకులు కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనకు ప్రజలు శర్మగీతం పాడి అత్యధిక మెజార్టీతో కూటమి పాలనకు తెరతీశారని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో అందరికీ సంక్షేమ పాలన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందించటం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ప్రజలు కోరుకున న్న విధంగానే రాష్ట్రంలో ప్రజా సంక్షేమం అబివృద్ధి అందించేందుకు కూటమి ప్రభుత్వం పని చేయనున్నట్లు తెలిపారు. ముందుగా బస్టాండ్ ఔట్‌గేట్ ఎదురు గల ఈగల్ రెస్టారెంట్ వద్ద గల రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ కార్యాలయం వద్దవారి ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు మరియు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన పవన్‌కళ్యాణ్, నారా లోకేష్, నాదెండ ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్ మరియు మంత్రులకు అభినందనలు తెలియజేస్తూ బాణసంచాకాల్చి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కన్నెగంటి మురళీకృష్ణ, కాకుమాను ఉపేంద్ర, ఈదర శ్రీనివాసరావు, పావులూరిరాంబాబు, చాట్రగడ్డ ఆంజనేయులు, యర్రగుంట్ల మహేష్, కాకుమాను నరేంద్ర, ఆలపాటి కిరణ్, మేదూరి భాస్కర్, తిరుమలశెట్టి సత్యనారాయణ, గుమ్మడి ప్రసాద్, గిరి, బిట్ర కనకదుర్గ, గాలిసుజన్, ఎన్టీఆర్ జగన్, ఎరగుంట్ల మహేష్, దావిద్, అహ్మద్ షరీఫ్, కోటేశ్వరరావు, లింగినేని సాంబశివరావు, చల్ల శ్రీనివాసరావు, బొందలపాటి శ్రీకాంత్, నెలపాటి రాము తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి మంచి రోజులు: సాంబిరెడ్డి

కొల్లిపర, జూన్ 12 ప్రభాతవార్త: చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయటంతో రాష్ట్రానికి మంచి రోజులు రానున్నాయని తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని పురస్కరించుకుని కొల్లిపర మండలంలో కూటమికి చెందిన నాయకులు..కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. బాణా సంచా కాల్చారు..మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా



సాంబిరెడ్డి మాట్లాడుతూ ఇక నుండి రాష్ట్రాబివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా ఒక్క చంద్రబాబునాయుడు మాత్రమే ఉందన్నారు. ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ గెలుపొందిన వెంటనే తెనాలి నియోజవర్గం అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టటం జరిగిందన్నారు. అటు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు..ఇటు మన తెనాలి నియోజకవర్గంలో మనోహర్‌లు సంక్షేమం..అభివృద్ధి చేసి వెలుగులు నింపుతారన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నాయకులు భీమవరపు లంక కోటిరెడ్డి, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## యార్డుకు 30వేలకు పైగా మిర్చిబస్తాల రాక



గుంటూరు, జూన్ 12, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 30,238 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 30,471 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 12,608 బస్తాల మిర్చి నిల్వఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.8,000నుంచి 18,000వరకు, ఐదవ నంబర్ రకం రూ.8,000నుంచి 15,000 వరకు, 273 నంబర్ రకం రూ.14,500 నుంచి రూ.15,200 వరకు, 341 నంబర్ రకం రూ.8,500 నుంచి 18,000 వరకు, తేజ రకం రూ.8,000నుంచి రూ.19,500వరకు, బాడిగి రూ.8,000 నుంచి 17,600వరకు, తాలురకం రూ.5,000 నుంచి రూ.11,000 వరకు ధరపలికింది.

## ప్రమాణస్వీకారానికి తరలి వెళ్ళిన నాయకులు, అధికారులు

పొన్నూరు, జూన్ 12, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడు కార్యక్రమానికి పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు పట్టణం నుంచి రెండు ఆర్టీసీ



బస్సుల్లో కార్యకర్తలను, నాయకులను తరలించారు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద నుంచి ఆర్టీసి బస్సుబలు బయలు దేరాయి. డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.రామకృష్ణ బస్సులకు నాయకత్వం వహించారు. బస్సుల్లో తరలి వెళుతున్న నాయకులకు, కార్యకర్తలకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు చేశారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### - పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు



పొన్నూరు, జూన్ 12, ప్రభాతవార్త: ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబునాయుడు, ఇతర మంత్రి వర్గానికి ఏపి పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ గుంటూరు జిల్లా తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు అధ్యక్షుడు ఎం.వేణు ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల సమస్యలు అయిన పిఆర్సీ ఇవ్వడంతోపాటు ఐఆర్ ప్రకటించాలని, ఉద్యోగులందరికీ గుర్తుండిపోయేలా ఒక ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు. 2019నుంచి ఇప్పటి వరకు స్వేచ్ఛ లేకుండా ఒక విధమై భయముతో ఉద్యోగాలు చేసినవారందరూ నేడు ఎంతో ఊపిరి పీల్చుకున్నట్లు చెప్పారు. 2020సంవత్సరంలో రివర్స్ పిఆర్సీ ఇచ్చి నేటికి వాటి తాలూకు ఎరియర్స్ ఎవ్వరికీ ఇవ్వకుండా గత ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందన్నారు. అడిగినవారిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. రివర్స్ పిఆర్సీ వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతో ఆర్థికంగా నష్టపోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని వేణు కోరారు.

## గ్రామాల్లో తిలకించిన చంద్రబాబు ప్రతిజ్ఞ

కొల్లూరు, జూన్ 12 (ప్రభాతవార్త) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా కొల్లూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం 11గంటలకు స్క్రీన్ పై ప్రమాణ స్వీకార మహోత్స



కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఆహ్వానం మేరకు కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు మైనేని మురళీకృష్ణ, ఉద్యోగులు, డ్వాక్రా సంఘాలు, పంచాయితీ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, మధ్య ప్రత్యక్ష ప్రసారాన్ని



వీక్షించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు పంచాయితీ కార్యదర్శి బి.మల్లిఖార్జున్, కొల్లూరు మండల పరిషత్తు అభివృద్ధి అధికారిని లక్ష్మీకుమారి, పిఓపిఆర్డి రవిబాబు, కొల్లూరు మండలం వివిధశాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, విఆర్వోలు, కొల్లూరు మండల ప్రజానీకం తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

రేపల్లె, జూన్ 13, ప్రభాతవార్త : మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందిన బెజవాడ వంశీ(23) గత రాత్రి హైవే రోడ్డులో వెళ్తుండగా పేటేరు హైవే సమీపంలో బండి అదుపు తప్పి పడిపోవటంతో



తలకు బలమైన గాయం తగిలింది. కుడికాలుకు తీవ్ర గాయలవ్వటంతో వంశీ అక్కడికక్కడే మృతి చెందినట్లు పట్టణ సి.ఐ నజీర్‌వేగ్ తెలియచేశారు. మృతుని తల్లి బెజవాడ భారతి ఇచ్చిన ఫిర్యాదు మేం ్కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్ట నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## ఘనంగా విజ్ఞాన్ ఆన్‌లైన్ 'ఇగ్నైట్' ఫెస్ట్

అమరావతి, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి: విజ్ఞాన్ ఫౌండేషన్ ఫర్ సైన్స్, టెక్నాలజీ, రీసెర్చ్ ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్. విజ్ఞాన్ ఆన్‌లైన్ విజయవంతంగా తమ వార్షిక కార్యక్రమంలో 'ఇగ్నైట్'ను నిర్వహించింది. విజ్ఞాన్ ఆన్‌లైన్ కమ్యూనిటీ ప్లాట్‌ఫారమ్‌ప, వివో ఎక్స్ ఈసమావేశం నిర్వహించింది. విజ్ఞాన్ వర్సిటీ, విజ్ఞాన్ ఆన్‌లైన్ రెండింటి నుంచి పూర్వవిద్యార్థులు, అధ్యాపకులను ఈ కార్యక్రమం ఒకచోట చేర్చిందిదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విజ్ఞాన్ కమ్యూనిటీని ఏకం చేయటం నెట్‌వర్కింగ్, కనెక్షన్ కోసం ఒక ప్రాంగణం అందించాలనేది ఇగ్నైట్ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో లైవ్ సంగీతం, నృత్యప్రదర్శనలు, సరదా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు , ముఖాముఖి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విజ్ఞాన్ గ్రూప్ విజ్ఞాన్ ఆన్‌లైన్ సిఇఒ శ్రీకాంత్ నందిగం మాట్లాడుతూ, దేశంలోని మా అభ్యాసకులను విజ్ఞాన్ క్యాంపస్‌కు స్వాగతించటం చాలా ఆనందంగా ఉందన్నారు. కమ్యూనిటీ స్ఫూర్తిని అనుభవించటానికి అద్భుతమైన వేదికగా నిలిచిందన్నారు.

## అంగన్‌వాడి కార్యకర్త దేవమణి మృతి



రేపల్లె, జూన్ 13, ప్రభాతవార్త :అంగన్‌వాడి కార్యకర్త యన్.దేవమణి (59) అనారోగ్యంతో చికిత్స పొందుతూ గుంటూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో మృతి చెందారు. మండలంలోని బేతపూడి పంచాయితీలో అంగన్‌వాడి కార్యకర్తగా పనిచేస్తున్నారు. మృతిరాలికి భర్త, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు పి,నాగమలే ్ల శ్వరమ్మ, నాగాంజనేయులు, వై.కనకదుర్గ, విజయలక్ష్మీ, అనూష మృతదేహాన్ని సందర్శిం చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుబూతిని తెలియచేశారు. ఈ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించాలని కోరారు.

## ఉద్యోగార్థులందరిలో సాధించాలనే లక్ష్యమే ఏకైక ధ్యేయంగా ఉండాలి

పెదకాకాని, జూన్12, ప్రభాతవార్త: ఉదోగ్యాల పోటీ పరీక్షలకు శిక్షణ పొందే అభ్యర్థులందరూ అనుకున్నది సాధించాలనే ఏకైక లక్ష్యమే ధ్యేయంగా ఉండాలని ప్రముఖ రొటేరియన్ ,చార్టెడ్ అకౌంటెంట్‌డాక్టర్ వడ్లమాని రవి అన్నారు. బుధవారం ఉదయం పెదకాకాని మండల పరిధిలోని



వెనిగండ్ల గ్రామ శివారులోని కౌండిన్య ఐఏఎస్ అకాడమీ నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగాల శిక్షణా తరగతుల ప్రారంభోత్సవసభలో డాక్టర్ వడ్లమానిరవి ముఖ్యఅతిధిగా పాల్గొనిప్రసంగించారు. సభకు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు ఛైర్మన్ డాక్టర్ ఈవి నారాయణ అధ్యక్షత వహించారు. డాక్టర్ రవి మాట్లాడుతూ మనం ఎక్కడపుట్టాం, అన్నది కాకుండా ముఖ్యంగా ఏ స్థాయికి చేరామన్నచేరాయన్నదే ముఖ్యమన్నారు. అందుకే అందరూ ఎంతో కష్టమైన, మనం అనుకున్న దానికంటే ఎక్కువస్థాయి లో లక్ష్యాన్ని పెట్టుకుంటే అనుకున్న స్థాయికిప్రతి ఒక్కరం చేరవచ్చునన్నారు. కేవలం అధ్యాపకుల ఖర్చులు, నిర్వహణ చార్జీలను మాత్రమే ఫీజుగా స్వీకరించడం జరుగుతుందన్నారు. సభలో న్యాయమూర్తి దాసరి బాలకృష్ణ, అధ్యాపకులు కోటేశ్వరరావు, అమర్నాధ్ అరుణకిరణ్, సందిప్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపి ఈఏపి సెట్లో జీవిఆర్ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు విద్య, జూన్ 12, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో రా ష్ట్రవ్యాప్తంగా మే 18నుంచి 23వ తేది వరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాల్లో జీవిఆర్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ రా ్యంకులు సాధించారని సంస్థ డైరెక్టర్ తురక వీరయ్య తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో జి.సాయి మకర దీపిక 5,463వ ర్యాంకు సాధించారని, ఏ.సిద్దిక్ 9,873ర్యాంకు, జి. ప్రణీత్ 11,209ర్యాంకు, వై.తరుణ్ నాగసాయి 15,942, యం.శ్రీవల్లి 19,075వ ర్యాంకు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో శ్రీచైతన్య కార్తీక్ రాష్ట్రసా ్థయిలో 5,956వ ర్యాంకు, బి.నిర్మల 19,948ర్యాంకు సాధించినట్లు వీరయ్య తెలిపారు. షార్ట్ టర్ ్మ కోచింగ్‌లో రాష్ట్రస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా డైరెక్టర్ వీరయ్య అధ్యాపకులు అమలదాస్, శ్రీను, రవితేజ, శ్రీధర్, ఆనంద్ అభినందించారు. కార్యక్రమంలో ఆఫీసు సిబ్బంది దేవరాజ్, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌ను హీరోగా పరిచయం చేయడం నా అదృష్టం - డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి

తెలుగు చిత్రసీమలో విశిష్టమైన నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ, లెజెండరీ శ్రీ ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత జానకిరామ్‌తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు ఫిలిమ్స్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌ని 'న్యూటాలెంట్ రోర్స్.' గీత నిర్మించనున్నారు. రమేష్ అత్తిలి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. నందమూరి తారక రామారావు ఇంటెన్స్ ట్రెనింగ్ తీసుకొని, హీరోగా ఎదగడానికి కావాల్సిన స్కిల్స్ అన్నీ నేర్చుకున్నారు. తన అద్భుతమైన కెరీర్‌లో ఎందరో నటీనటులను పరిచయం చేసిన వైవిఎస్ చౌదరి తన కమ్‌బ్యాక్ మూవీతో నందమూరి తారక రామా రావును లాంచ్ చేసే బాధ్యతను తీసుకున్నారు. డైరెక్టర్ వైవిఎస్ చౌదరి నందమూరి హీరోలతో గొప్ప అను బంధం ఉంది. ఆయన హరికృష్ణ, బాలకృష్ణ సినిమాలు చేశారు. ఇప్పుడు నందమూరి తారక రామారావుని పరిచయం చేస్తున్నారు. నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా ఈ చిత్రాన్ని అనౌన్స్ చేశారు. అనౌన్స్‌మెంట్‌లో ఈవెంట్‌లో డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ, సభకు నమస్కారం. ఈ రోజు మీ అందరి ముందు నిల్చోగలిగానంటే అది నా దైవంగా భావించే నందమూరి తారక రామారావు దివ్యమోహన రూపం చలువ. ఆయన దివ్యమోహన రూపం నన్ను సినిమాలవైపు నడిపించింది. పరిశ్రమలోకి వచ్చిన తర్వాత అసిస్టెంట్‌గా, అసోసియేట్‌గా, కో-డైరెక్టర్‌గా, నిర్మాతగా ఇలా అంచెలంచెలుగా ఎదుగుతూ ఎన్ని శాఖలు నిర్వహించినా కూడా నేను ఇప్పటికీ ఎన్టీఆర్ వీర అభిమానిని అని చెప్పుకోవడం నాకు ఆనందంగా వుంటుంది. నిర్మాత యలమంచిలి గీత మాట్లాడుతూ, మా స్నేహితులు, సన్నిహితులు అందరి అండదండలతో న్యూటాలెంట్ రోర్స్ ఫస్ట్‌ప్రొడక్షన్ స్టార్ట్ చేయబోతున్నాం. మీ అందరి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నాం' అన్నారు. నందమూరి తారకరామారావు అద్భుతంగా ప్రజెంట్ చేసే విధంగా వైవిఎస్ చౌదరి కథ, స్క్రీన్‌ప్లే రాశారు. ఖచ్చితంగా, ఈ చిత్రం తెలుగు సినిమా ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందిస్తుంది. సినిమా జానర్, హీరోయిన్, ఇతర కీలక అంశాలకు సంబంధించిన వివరాలు త్వరలో తెలియజేస్తారు.



# 'యేవమ్' డిఫరెంట్ థ్రిల్లర్ - దర్శకుడు సందీప్‌రాజ్

చాందిని చౌదరి, వశిష్టసింహా, భారత్‌రాజ్, ఆషరెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతోన్న చిత్రం యేవమ్. ప్రకాష్ దంతులూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. ఈ నెల 14న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈచిత్రం ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాస్ కదాస్ విశ్వక్ సేన్, దర్శకుడు సందీప్‌రాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వక్‌సేన్ మాట్లాడుతూ హీరో నవదీప్ యాక్టింగ్ చేస్తే రొమాన్స్ ఎక్కువ, నిర్మాతగా చేస్తే వాయిలెన్స్ ఎక్కువ అని అర్థమైంది. ఈ సీస్పెస్ అనే సంస్థతో నిర్మాతగా టాలెంట్ యంగ్ పీపుల్‌కు నవదీప్ మంచి ప్లాట్‌ఫామ్ క్రియేట్ చేశారు. సాధారణంగా అందరూ సినిమాలు చేసిన తరువాత అందరూ ఆ సినిమాలోని చాలా తక్కువ మందితో టచ్‌లో వుంటారు. ఇక నేను నటించిన రెస్పెక్ట్ చేసే వాళ్లలో చాందిని చౌదరి ఒకరు. టెన్షన్‌పడే క్యాండేట్ చాందిని. ఈసినిమాతో చాందినికి ఆ భయం పోయింది అన్నారు. చాందినిచౌదరి మాట్లాడుతూ ఈ సంవత్సరం నా సినిమాలు వరుసగా వస్తాయని ఊహించలేదు. అన్ని సినిమాలు అనుకోకుండా ఒకేసారి విడుదల అవుతున్నాయి. నా ఇన్నేళ్ల కృషి ఇప్పుడు ఫలితం చూపిస్తుంది. నా లైఫ్‌లో మెమొరబుల్ సినిమాను ఇచ్చిన సందీప్‌రాజ్ నా కోయాక్టర్ విశ్వక్‌సేన్‌కు థ్యాంక్స్ అన్నారు. సందీప్‌రాజ్ మాట్లాడుతూ ఈసినిమా చూశాను. ఇప్పటి వరకు చాలా థ్రిల్లర్‌లు చూసి వుంటాం. అందులో ఇది చాలా డిఫరెంట్‌గా వుంటుంది. నాకు బాగా నచ్చింది అన్నారు. నవదీప్ మాట్లాడుతూ కంటెంట్ బేస్డ్ సినిమాలకు విశ్వక్‌సేన్ లాంటి హీరోలు ప్రమోషన్ విషయంలో సపోర్ట్ వుంటుంది. ఈ విషయంలో విశ్వక్ సూపర్‌స్టార్ లాంటివాడు. మంచి ఇంటెన్స్‌తో నిజాయితీగా చేసిన సినిమా ఇది. సినిమా మీద పిచ్చి తపన వున్న హీరోయిన్ చాందినిచౌదరి, ఎప్పుడూ సినిమాల గురించే ఆలోచిస్తుంది. రెగ్యులర్ సినిమాలు కాకుండా ఎప్పుడూ డిఫరెంట్ సినిమాలు, వైవిధ్యమైన పాత్రల కోసం తపన పడుతుంది. తప్పకుండా ఈ చిత్రం చాందిని కెరీర్‌లో దిబెస్ట్‌గా వుండాలని కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు ప్రకాష్ దంతులూరి మాట్లాడుతూ నా కథను, నాపాత్రను నమ్మి ఈసినిమా చేసింది చాందిని. నాకు ఈ సినిమా విషయంలో నవదీప్ సపోర్ట్ వుంది. ప్రతి విషయంలో ఆయన నాతో వున్నాడు. ఈ సినిమా చూసి సందీప్‌రాజ్ ఇచ్చిన ఫీడ్ బ్యాక్ మాలో ధైర్యాన్ని నింపింది. కీర్తన నేపథ్య సంగీతం ఈ చిత్రానికి ఎంతో ప్లస్ అవుతుంది. ఈ సినిమా నటీనటులు, సాంకేతిక నిపుణులు నేను ఊహించిన దానికంటే బెటర్ అవుట్‌పుట్ ఇచ్చారు అన్నారు.



# విజయ్ దేవరకొండ అమెరికా టూర్‌కు హ్యూజ్ రెస్పాన్స్

హీరో విజయ్ దేవరకొండ తన ఫ్యామిలీ మెంబర్స్‌తో కలిసి అమెరికా టూర్‌లో ఉన్నారు. ఈ పర్యటనకు విజయ్ ఫాదర్ గోవర్ధన్, మదర్ మాధవి, సోదరుడు ఆనంద్ దేవరకొండ కూడా వెళ్లారు. విజయ్ దేవరకొండ యూఎస్‌టూర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. విజయ్ దేవరకొండ తన కుటుంబ సభ్యులతో కలిసి అమెరికాకు రావడం పట్ల అక్కడి తెలుగువారు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. విజయ్‌ను కలిసేందుకు, ఆయనతో కలిసి ఫొటోస్ తీసుకునేందుకు తెలుగువారు పోటీపడ్డారు. అమెరికాలో విజయ్ దేవరకొండ క్రేజ్‌కు ఈ టూర్ నిదర్శనంగా నిలుస్తోంది. అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆటా) ఏర్పాటు చేసిన ఈవెంట్ గెస్ట్‌గా పాల్గొన్నారు. విజయ్ దేవరకొండ, శ్రీముఖి ఈ కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరించింది. ఈ తర్వాత వుమెన్ ఆర్గనైజేషన్ మీటింగ్‌కు కూడా విజయ్ దేవర కొండ అతిథిగా వెళ్లారు. ఆటా ఈవెంట్‌లో విజయ్ హీరోగా నటించిన సినిమాలతోపాటు ఆయన ప్రొడ్యూస్ చేసి మూవీస్ పోస్టర్స్ చేశారు. ఆటా కార్యక్రమంలో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, ఆటా ఈవెంట్‌కు గెస్ట్‌గా రావడం సంతోషంగాఉంది. ఇక్కడి మన తెలుగు వాళ్లను కలుసుకుని మాట్లాడటం హ్యాపీ ఫీల్ కలిగిస్తోంది. వాళ్ల నాపై చూపిస్తున్న లవ్ అండ్ అఫెక్షన్‌కు థ్యాంక్స్. మన తెలుగువారు చదువుల కోసం, ఉద్యోగాల కోసం యూఎస్ వచ్చారు. ప్రస్తుతం రెసిషన్ టైమ్ నడుస్తోంది. మీరంతా స్ట్రాంగ్‌గా ఉండండి. తమ పిల్లల కోసం అమెరికా వచ్చిన అత్తమ్మలు, మామయ్యలకు కూడా హాయ్ చెబుతున్నా అన్నారు.



# న్యూ ఏజ్ కమర్షియల్ మూవీ 'హరోం హర'

'హీరో' సుధీర్‌బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర'. శ్రీ సుబ్రహ్మణేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి.నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్స్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ చార్ట్ బస్టర్‌హిట్స్‌గా అలరిస్తున్నాయి టీజర్, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ హైప్ క్రియేట్ చేశాయి. జూన్ 14న హరోం హర గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ జ్ఞానసాగర్ ద్వారక విలేకరుల సమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు.



డైరెక్టర్ జ్ఞానసాగర్ ద్వారక

**హరోం హర సినిమా ఎలా మొదలైంది?**

సెహరి సినిమాని సుధీర్ వైఫ్ చూడటం, డైరెక్టర్‌ని కలమని సజెస్ట్ చేయడం, అదేటైంలో నేను హీరో మేనేజర్‌ని అప్రోజ్ అవ్వడం, స్టోరీ పిక్స్ చేయడం జరిగింది. ఫస్ట్ సిట్టింగ్‌లోనే సుధాకర్ ఓకే చేశారు. ఇందులో చాలా యాక్షన్ సీన్స్ వుంటాయి. అవి ఎలా వర్క్ అవుట్ చేయాలనే దానిపై మాట్లాడుకున్నాం. ప్రొడ్యూసర్ సమంత్ నాఫ్రెండ్. ఇదే సమయంలో తను ఫోన్‌చేసి ఏం చేస్తున్నావని అడిగారు. 'సుధీర్‌తో డిస్కర్షన్ జరుగుతుందని చెప్పాను.మనం చేద్దామని చెప్పారు. అలా సినిమా మొదలైంది.

**హరోం హర స్టోరీ ఎంటీ?**

ట్రైలర్ చెప్పాం. ఇదొక అండర్ డాగ్ స్టోరీ. కుప్పంలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేసే సుబ్రహ్మణ్యం మామూలు కుర్రాడు. తను గన్‌మేకింగ్ ఇన్వాల్ అయి పవర్‌ఫుల్ సుబ్రహ్మణ్యంగా ఎలా ఎదిగాడనేది థ్రెడ్. దీంతో పాటు చాలా థ్రెడ్స్ వున్నాయి.

**ఈ కథకు రియల్‌లైఫ్ స్ఫూర్తి ఉందా?**

కొన్ని ఆర్టికల్స్ వున్నాయి. ఓ కామన్ మ్యాన్ గన్ తయారు చేశాడనే ఆర్టికల్ చదివాను. అయితే అది సినిమా కథకి సరిపోదు. దీనికోసం నా నేటివిటీ రూట్స్‌లో ఏం చేయాలో అవన్నీ చేశాను. మాది కుప్పం పక్కన ఓ చిన్న ఊరు. ఆ మట్టి వాసన కనిపించేలా కేర్ తీసుకున్నాం. కుప్పం తమిళనాడు, కర్ణాటక బోర్డర్స్‌లో వుంటుంది. అక్కడ మిక్స్ కల్చర్ వుంటుంది.

**హరోంహరకి పార్ట్ 2 ఉందా?**

ప్రత్యేకంగా పార్ట్ 2ని స్క్రీన్ మీద వేయడం నాకు ఇష్టం లేదు. సినిమా చూసిన తర్వాత ఆడియన్సె పార్ట్ 2 కావాలని అడుగుతారనే నమ్మకం వుంది.

**గన్స్‌మేకింగ్ కోసం ఎలాంటి రిసెర్చ్ చేశారు?**

దీనికోసం బుక్స్ చదవడం, డ్యాక్యుమెంటరీలు చూడడం జరిగింది. బుక్స్ నుంచి చాలా నాలెడ్జ్ గెయిన్ చేశాం.


**సెహరికి ముందు మీ ఎక్స్‌పీరియన్స్ ఏమిటి?**

నేను యాడ్ ఫిల్మ్‌మేకర్‌ని దాదాపు వందకు పైగా యాడ్ ఫిల్మ్ చేశాను.

**హరోం హర కలర్‌పేలెట్ చాలా ఎట్రాక్టివ్‌గా వుంది. దీని గురించి?**

ఇప్పటి వరకు సినిమాచూసిన అందరికీపిచ్చిపిచ్చిగా నచ్చింది.

# 26న 'రాయన్' థియేట్రికల్ రిలీజ్



నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ యాక్టర్‌గా తన 50వ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్‌కిషన్ మరో లీడ్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ 'రాయన్' కాళిదాస్ జయరామ్ మరో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రాన్ని సన్‌పిక్చర్స్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషన్ కంటెంట్, సాంగ్స్‌కి ట్రెమండస్‌రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ రాయన్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. జూన్ 26న ఈ చిత్రం థియేటర్స్‌లో విడుదల కానుంది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి తెలుగు వెర్షన్‌ను గ్రాండ్‌గా విడుదల చేయనుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ధనుష్ ఇంటెన్స్ ఫవర్‌ఫుల్ లుక్అదిరిపోయింది. ఫస్ట్‌క్లాస్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌తో హై టెక్నికల్ తెరకెక్కతున్న ఈ సినిమాలో ఎస్‌జె సూర్య, సెల్వరాఘవన్, అపర్ణ బాలమురళి, దుషావిజయన్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, ఓం ప్రకాష్ కెమెరా హ్యాండిల్ చేస్తున్నారు. ప్రసన్న జికె ఎడిటర్‌గా, జాకీ ప్రొడక్షన్ డిజైనర్‌గా, పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. తారాగణం: ధనుష్, సందీప్‌కిషన్, కాళిదాస్ జయరామ్, ఎస్‌జెసూర్య, సెల్వరాఘవన్, అపర్ణబాలమురళి, దుషారవిజయన్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ధనుష్, నిర్మాత: సన్ పిక్చర్స్, తెలుగు రిలీజ్: ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి, సంగీతం : ఏఆర్ రెహమాన్, డీవోపీ: ఓం ప్రకాష్, ఎడిటర్: ప్రసన్న జికె, ప్రొడక్షన్ డిజైనర్: జాకీ, యాక్షన్ కొరియోగ్రాఫర్: పీటర్ హెయిన్స్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శ్రేయాస్ శ్రీనివాసన్, పీఆర్వో: వంశీ -శేఖర్.

# 'తుఫాన్ హెచ్చరిక' టైటిల్, ఫస్ట్ లుక్

శ్రీ పాద క్రియేషన్స్ బ్యానర్ రెండో చిత్రంగా సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ 'తుఫాన్ హెచ్చరిక' టైటిల్, ఫస్ట్ లుక్ నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జగదీష్ కెకె మాట్లాడుతూ, సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న మా చిత్రం ఈ ఉపశీర్షిక మీదే రూపొందించబడింది. ఒక అందమైన హిల్ స్టేషన్‌లోమంచిగా నివసించే అబ్బాయి జీవితంలో ఒక తుఫాన్ లాంటి విధ్వంసం జరిగితే, ఆ పరిస్థితుల నుంచి తాను ఎలా పడ్డాడన్నదే మా చిత్రం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ థ్రిల్లింగ్ సినిమాటిక్ విజయన్‌కి ప్రాణం పోయడం అనేది మా ప్రతిభావంతులైన తారాగణం యొక్క లక్ష్యం. మా సాంకేతిక నిపుణుల మధ్య ఉన్న అపురూపమైన సమన్వయాన్ని నేను తప్పక హైలైట్ చేయాలి. ఆర్టిస్టులు కూడా ఎలాంటి అవాంతరాలు లేకుండా అతి తక్కువ ఉష్ణోగ్రతలలో, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రతీ సన్నివేశాన్ని భావోద్వేగాలతో సజావుగా ప్రదర్శించారు. లంబసింగి, చింతపల్లి లోని మంచుతో కూడుకున్న పచ్చని కొండలు, అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు కథలో అంతర్భాగమైన ప్రకృతి సౌందర్యాన్ని చూపించడానికి కారణం అయ్యాయి. చిత్రీకరణను పునః ప్రారంభించడానికి, ఆ అందమైన సీజనల్ వేరియేషన్‌లను సరిగ్గా చిత్రీకరించడానికి మేము ఏడాది పొడవునా ఓపికగా వేచి ఉండాల్సి వచ్చింది. దాని ఫలితాన్ని త్వరలో వెండితెరపై చూడబోతున్నారు. హిల్ స్టేషన్‌లో ఉండే ఆ ఫ్రెష్‌నెస్ స్పష్టంగా ఫీల్ అయ్యేలా చేసిన మా సినిమాటోగ్రాఫర్ ఆర్‌కెనాయుడు చాలా కష్టపడ్డారు. ఈ ప్రాజెక్ట్ పట్ల నా అభిరుచిని పంచుకుని చిత్రీకరణ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సపోర్ట్ చేసిన మా నిర్మాతలు డా. శ్రీనివాస్ కిషన్, డా.రజనీకాంత్, సన్నీబన్సల్‌కి నా కృతజ్ఞతలు. అలాగే డైరెక్షన్ డిపార్ట్మెంట్, ఆర్ట్, మ్యూజిక్, మిగిలిన అన్ని క్రాఫ్ట్‌ల టెక్నీషియన్లు చాలా చక్కగా సహకరించారు. ఈ ఉత్కంఠభరితమైన చిత్రంలో లీనమై పోవాలని నేను మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను, ఈ చిత్రంలో ప్రతి మలుపు కచ్చితత్వంతో, రూపొందించబడింది. ఈ చిత్రం కేవలం కథ కాదు. ఒక అనుభవం, ఇది మిమ్మల్ని అలరిస్తుంది నేను నమ్ముతున్నాను. 48 గంటలలోపు టైటిల్ వెల్లడి చేయబడే ఉత్కంఠభరితమైన సమయం కోసం మీతో పాటు నేను కూడా వేచి చూస్తున్నాను. బ్యానర్ శ్రీపాద క్రియేషన్స్ లిమిటెడ్.





రుహాని శర్మ నయా లుక్

# 'సరిపోదా శనివారం' ఫస్ట్ సింగిల్ అదుర్స్



నేచురల్ స్టార్ నానీ తన అప్ కమింగ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం'లో సూర్యపాత్రలో మునుపెన్నడూ చూడని ఇంటెన్స్ పవర్-ప్యాక్డ్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ అడ్రియనలిన్‌తో కూడిన యూనిక్ అడ్వంచర్‌ని భారీ కాన్వాస్‌పై హై బడ్జెట్‌తో డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంతో జరుగుతోంది. తాజాగా మూవీ టీం మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ చేసింది. సరిపోదా శనివారం ఫస్ట్ సింగిల్ జూన్ 15 రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. జేక్స్ బిజోయ్ ఈ సినిమా కోసం అద్భుతమైన ఆల్బమ్ కంపోజ్ చేశారు. మేకర్స్ రిలీజ్ చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో నాని స్లో మోషన్ నడుచుకుంటూ క్లాత్‌ని తొలగించాక టేప్‌రికార్డ్ రివిల్‌కావడం, పవర్ ఫ్యాక్ట్ మ్యూజిక్ వినిపించడం చాలా క్రియేటివ్, ఇంట్రస్టింగ్‌గా వుంది. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఎస్జే సూర్య కీలకపాత్రలో కనిపించనున్నారు. మురళి జి.డివోపీగా పనిచేస్తున్నారు. కార్తీక శ్రీనివాస ఎడిటర్. ఈ చిత్రం ఆగస్టు 29, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ బాషల్లో విడుదల కానుంది.

# 'సీతా కళ్యాణ వైభోగమే' ట్రైలర్ లాంచ్

సుమన్ తేజ్, గరీమచౌహాన్ హీరో హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మించిన 'సీతా కళ్యాణ వైభోగమే' ఈ సినిమాను జూన్ 21న విడుదల చేయబోతున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను బలగం నిర్మాత హర్షిత్‌రెడ్డి విడుదల చేశారు. ఈ వెంట్‌లో.. హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ, ఓ మై ఫ్రెండ్ టైంలోనే సతీష్ పరిచయంఏర్పడింది. ఈ మూవీ ఐడియాను ఏడాదిరన్నర క్రితమే చెప్పాడు. సుమన్ అనే కొత్త కుర్రాడు, యంగ్ టాలెంట్‌తో చేస్తున్నానని అన్నాడు. సుమన్ ఫస్ట్ ఫిల్మ్, సతీష్ రెండో చిత్రానికి ఆల్‌ది బెస్ట్ నీరూస్ సంస్థకు ఆల్‌దిబెస్ట్. రాచాల యుగంధర్‌కు ఆల్‌ది బెస్ట్. జూన్ 21న ఈ చిత్రం రాబోతోంది అందరూ థియేటర్లో చూడండి' అని అన్నారు.బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుంది. మన తెలుగు సంప్రదాయాన్ని చాటేలా ఉంది. యుగంధర్‌కి విజయం దక్కాలి. ఈ సినిమాను అందరూ చూసి ఆశీర్వదించండి అని అన్నారు. దర్శకుడు సతీష్ పరమవేద మాట్లాడుతూ, మా సినిమా పాటలు టీ - సీరిస్ ద్వారా రిలీజ్ అయ్యాయి. మా ట్రైలర్ అందరికీ నచ్చింది. హర్షిత్ రెడ్డి బలగం సినిమాతో బలం ఇచ్చారు. హర్షిత్‌రెడ్డి, కజిన్ సుమన్‌తేజ్ ఈ సినిమాతో పరిచయం కాబోతున్నారు. ఈ చిత్రం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడ్డారు. హీరో సుమన్ తేజ్ మాట్లాడుతూ, మా ఈవెంట్‌కు వచ్చిన హర్షిత్ అన్నకి థ్యాంక్స్. ఈ చిత్రం 90ఎస్ కిడ్స్ అందరికీ నచ్చుతుంది. ఈ మూవీ ప్రయాణంలో మాకు అన్నిరకాల ఎమోషన్స్ ఎదురయ్యాయి. జూన్ 21న మా చిత్రం రాబోతోంది. మేం పడిన కష్టాన్ని చూసేందుకు థియేటర్‌కు రండి నీరూస్ సంస్థ ఇచ్చిన ప్రోత్సాహాన్ని మర్చిపోలేమని అన్నారు. నిర్మాత రాచాల యుగంధర్ మాట్లాడుతూ, మా ఈవెంట్‌కు వచ్చిన హర్షిత్‌కి బెక్కం వెణుగోపాల్‌కి థ్యాంక్స్. చిన్న చిత్రంగా మొదలై పెద్ద సినిమాగా మారింది. గాంగ్స్ ఆఫ్ గోదావరిలో గగన్ విహారి అద్భుతంగా నటించారు. ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేశారు. సుమన్ తేజ్, గరిమలకు ఈ చిత్రంతో మంచి పేరు రాబోతోంది. పూర్ణాచారి పాటలు అద్భుతంగా రాశారు. జూన్21న మా సినిమా రాబోతోంది. ప్రేక్షకులు మా చిత్రాన్ని చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. గగన్ విహారి మాట్లాడుతూ, సతీష్ నాకు మంచి క్యారెక్టర్ ఇచ్చారు. మాలాంటి కొత్త వారిని నమ్మి సినిమా తీసిన యుగంధర్‌కి థ్యాంక్స్ అన్నారు. గరిమచౌహాన్ మాట్లాడుతూ, మాలాంటి కొత్తవాళ్లని నమ్మి యుగంధర్‌గారికి థ్యాంక్స్. సతీష్ ప్రతీ సీన్ ఎంతో వివరించారు. పరుషరామ్ గారు మా అందరినీ అద్భుతంగా చూపించారు అన్నారు.



13-6pg5.qxd:13-6pg5.qxd 01/01/01 6:37 AM Page 1



## భారత్‌లో నాలుగేళ్ల చిన్నారికి బర్డ్‌ఫ్లూ..

### వెల్లడించిన డబ్ల్యుహెచ్‌ఓ

**న్యూఢిల్లీ, జూన్ 12:** భారత్‌లో నాలుగేళ్ల చిన్నారికి బర్డ్‌ఫ్లూ సంక్రమించినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. సాధారణంగా పక్షులకు సోకే బర్డ్‌ఫ్లూ అడపాదడపా మనుషుల్లో కూడా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే పశ్చిమబెంగాల్‌లో ఈ కేసు వెలుగుచూసింది. తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు, జ్వరంతో బాధపడిన ఆ చిన్నారిని ఫిబ్రవరిలో ఆసుపత్రిలో చేర్చారు. ఐసియులో ఉంచి చికిత్స అందించారు. కోలుకున్న తర్వాత కొద్దిరోజుల క్రితమే ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. ఆ చిన్నారి ఇంటితో పాటు సమీపంలో కోళ్లు ఎక్కువగా ఉండేవని ఆరోగ్యసంస్థ పేర్కొంది. అయితే ఆ కుటుంబంలో మరెవరికీ ఈ వైరస్ నిర్ధారణ కాలేదని తెలిపింది. భారత్‌లో హెచ్9ఎన్2 బర్డ్‌ఫ్లూను మనుషుల్లో గుర్తించడం ఇది రెండోసారి. 2019లో ఒకరు దీని బారినపడ్డారని డబ్ల్యుహెచ్‌ఓ తెలిపింది. ఈ వైరస్ రకంతో వ్యాధి లక్షణాలు స్వల్పంగా ఉంటాయని వెల్లడించింది. ఇదిలా ఉంటే బర్డ్‌ఫ్లూ హెచ్5ఎన్2 వేరియంట్‌తో మెక్సికోలో ఓ వ్యక్తి మరణించినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ వైరస్ వల్ల ప్రపంచంలో నమోదైన తొలి మరణం అదే అని వెల్లడించింది. అయితే పౌల్ట్రీ, జంతువుల వద్దకు అతడు వెళ్లిన ఆధారాలు కూడా లేవని తెలిపింది. ఆయనకు మొదటి నుంచే కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నాయని వాటి వల్ల పరిస్థితి మరింత దిగజారి ఉండవచ్చని పేర్కొంది.

## రాయ్‌బరేలి లేదా వయనాడ్

### సందిగ్ధంలో రాహుల్‌గాంధీ



**వాయనాడు, జూన్ 12:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ సందిగ్ధంలో పడ్డారు. సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ రెండు నియోజకవర్గాల్లోపోటీచేసి రెండుచోట్లాకూడా భారీ మెజార్టీతో గెలిచారు. కేరళలోని వాయనాడు, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలిల్లో ఆయన గెలుపొందిన సంగతి తెలిసిందే. అయితే రెండింటిలో ఏదో ఒక నియోజకవర్గంలోనే ఆయన కొనసాగాల్సి ఉంది. దీనిపై తాను ఎటూ తేల్చుకోలేకపోతున్నానని త్వరలోనే ఒక నిర్ణయం ప్రకటిస్తానని అన్నారు. తాను ఎలాంటి నిర్ణయం తీసుకుంటున్నది త్వరలోనే మీరు చూడబోతున్నారని వాయనాడు పర్యటనలో రాహుల్ నియోజకవర్గ ప్రజలకు స్పష్టంచేసారు. నియోజకవర్గంనుంచి భారీ మెజార్టీతో గెలిచిన తర్వాత తొలిసారిగా ఆయన నియోజకవర్గంలో పర్యటించారు. కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశంలో కూడా రాహుల్ రెండింటిలో ఒక నియోజకవర్గానికి రాజీనామాచేయనున్నట్లుపార్టీ పెద్దలకు చెప్పారు. మరికొద్దిరోజుల్లోనే పార్టీ పెద్దలు రాహుల్ నిర్ణయాన్ని ప్రకటించనున్నారని తెలుస్తోంది. ఈసందర్భంగానే రాహుల్‌ప్రధాని మోడీపై సెటైర్లు వేసారు. తాను ప్రధాని మోడీ లాగా దేవుడు పంపించిన మనిషిని కాదని, తనకు పేద ప్రజలు, దేశమే దైవం అని అన్నారు. అయోధ్యప్రజలచేతిలో బిజెపి ఓడినట్లే వారణాసిలో తన చెల్లెలు పోటీచేసి ఉంటే ప్రధాని మోడీ ఓటమి చవిచూసేవారన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సీట్లను సొంతంగా గెలుచుకోనందుకు మోడీ నైతిక బాధ్యత వహించాలని రాహుల్ సవాల్‌చేసారు. ఎన్నికలముందు రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ బిజెపి నాయకులు మాట్లాడారని, అయితే అదే రాజ్యాంగానికి ప్రమాణస్వీకారం వేళ మోడీ దండంపెట్టుకున్నారని ఎద్దేవాచేసారు. దేశప్రజలు వారికి ఏంకావాలో ప్రధానికి స్పష్టంగా తెలిసేలా చేసారన్నారు. ఆదాని అంబానీలకు మేలుచేసేందుకే బహుశా దేవుడు మోడీని పంపించి ఉంటాడని ఛలోక్తులు విసిరారు. మోడీ పరమాత్మ అన్ని నిర్ణయాలను ఆదాని అంబానిలకు అనుకూలంగా తీసు కుంటారని ఎద్దేవాచేసారు. ముంబయి ఎయిర్ పోర్టు, లక్నో ఎయిర్‌పోర్టు, పవర్‌ప్లాంట్‌లను ఆదానికి కట్టబెట్టాలని ఆపరమాత్మ మోడీని కోరారన్నారు. తనకు దేశంలోని పేదలందరూ వాయనాడు ప్రజలు దేవుళ్లనిరాహుల్ స్పష్టం చేసారు.

## కేంద్రంలో కొత్త మంత్రుల్లో ఆరుగురు శత కోటీశ్వరులు

# 28మందిపై క్రిమినల్ కేసులు

**న్యూఢిల్లీ, జూన్12:** కేంద్రంలో కొత్తగా కొలువుదీరిన మంత్రి మండలి సభ్యుల్లో 99 శాతం లేదా 70 మంది కోటీశ్వరులేనని ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం ఓ నివేదికలో తెలిపింది. మంత్రుల సగటు ఆస్తి రూ.107.94 కోట్లని వెల్లడించింది. మంత్రుల్లో ఆరుగురు రూ.100 కోట్లు అంతకన్నా ఎక్కువ ఆస్తులను ప్రకటించారని పేర్కొంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రూ.5,705.47 కోట్ల ఆస్తులు ప్రకటించి ఈ జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. ఆ తర్వాత రూ.424.75 కోట్ల విలువైన ఆస్తులు ప్రకటించిన కేంద్ర కమ్యూనికేషన్లు, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా రెండో స్థానంలో ఉన్నారు. ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమార్‌స్వామి రూ.217.23 కోట్ల విలువైన ఆస్తులతో మూడో స్థానంలో నిలిచారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా, 71 మంది కేంద్రమంత్రులు, సహాయమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. మంత్రులుగా ప్రమాణం చేసిన 71 మందిలో 66 శాతం మంది వయసు 51 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల మధ్య ఉంది. 51 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న మంత్రులు 22 మంది ఉన్నారు. 24 శాతం మంది మంత్రులు లేదా 17 మంది వయసు 31 ఏళ్ల నుంచి 50 ఏళ్ల మధ్య ఉండగా, వారిలో ఇద్దరి వయసు 31,40 మధ్య ఉండడం విశేషం. కొత్త మంత్రుల్లో 28 మందిపై క్రిమినల్ కేసులు ఉండగా, వారిలో 19 మందిపై హత్యాయత్నం, మహిళలపై నేరాలు, విద్వేష ప్రసంగం వంటిఅభియోగాలతో తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఎడిఆర్ విశ్లేషణలో వెల్లడయింది. పోర్టులు, నౌకాయానం, జలరవాణా శాఖ సహాయమంత్రి శాంతను ఠాకుర్, విద్య, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ సహాయమంత్రి సుఖాంత మజుందార్‌లు ఐపిసి 307 కింద హత్యాయత్నం అభియోగాలను ఎదుర్కొంటున్నారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్, పెట్రోలియం,

సహజవాయువు, పర్యాటక శాఖల సహాయమంత్రి సురేష్‌గోపి సహా అయిదుగురు మంత్రులపై మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు నమోదయ్యాయి. మంత్రిమండలి సభ్యుల్లో 11 మంది విద్యార్హత 12వ తరగతి మాత్రమే. అదే సమయంలో 57 మంది మంత్రుల విద్యార్హత గ్రాడ్యుయేట్ లేదా అంతకంటే ఎక్కువగా ఉంది.

## రూ.300 కోట్ల ఆస్తికోసం

## మామను హత్యచేయించిన కోడలు



**నాగ్‌పూర్, జూన్ 12:** మహారాష్ట్ర పోలీసులు కేసుల దర్యాప్తులో నంబర్‌వన్ టీమ్ అని దేశవ్యాప్తంగా పేరున్న సంగతి తెలిసిందే. 82 ఏళ్ల వృద్ధుడిని హిట్ అండ్ రన్ కేసును పరిశోధించిన నాగ్‌పూర్‌పోలీసులు ఇది ప్రమాదం కాదు కుట్రపూరిత హత్య అని నిగ్గుతేల్చారు. అందులోనూ ఈ కుట్రకు పాల్పడిందికూడా స్వయంగా ఆతని కోడలే కావడంతో మరింత ఆశ్చర్యం కలిగించింది. ఆ వృద్ధుడికి ఉన్న 300 కోట్ల ఆస్థిని కాజేసేందుకే కోడలు ఈకుట్రకు పాల్పడినట్లు పోలీసులు తేల్చారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న అర్చనా మనీష్ పుట్టేవార్‌ను పోలీసులు గత వారంలో అరెస్టుచేసారు. పక్షంరోజులక్రితం ఆమె మామగారు పురుషోత్తం పుట్టేవార్‌పైనుంచి ఒక కారు దూసుకుపోవడంతో హత్యకు గురయ్యాడు. ఈకేసులో దర్యాప్తుచేసిన పోలీసులు కోడలే ప్రధాన నిందితురాలని తేల్చారు. అర్చన ఆమె మామను హత్యచేసేందుకు కోటి రూపాయలు ఖర్చుచేసి కొంతమందిని కిరాయికి తీసుకుందని, ఒకసారి వినియోగించిన కారును కొనుగోలుచేసేందుకు ఆమె ఈ నిందితులకు సొమ్ములు ఇచ్చింది. ఈకారుతోనే వారు ఆమె మామగారిని ఢీకొట్టి వెళ్లిపోయారు. నిజానికి హత్యజరిగినా చూసేవారికి కేవలం ప్రమాదంగా మాత్రమే కనిపించింది. 53 ఏళ్ల ఈ మహిళ తన భర్త డ్రైవర్ బాగ్డే, మరో ఇద్దరు నిందితులను కిరాయికి తీసుకుంది. మరో నిందితుడు నీరజ్ నింజే, సచిన్ ధార్మిక్‌లు కూడా ఈ హత్యలో పాలుపంచుకున్నాడు. పోలీసులు వారిపై హత్య అభియోగాలతో కేసులునమోదుచేసారు. మోటారు వాహణ చట్టంకిందకూడా మరో కేసు నమోదుచేసి రెండు కార్లు, బంగారు ఆభరణాలు, మొబైల్‌ఫోన్లను సీజ్‌చేసారు. హత్యకు ప్లాన్‌చేసిన రోజున పురుషోత్తం పుట్టేవార్ తన భార్య శకుంతలను కలిసేందుకు ఆసుపత్రికి వెళ్లారు. ఆమె శస్త్రచికిత్స నుంచి కోలుకుంటున్నది. తిరిగి వస్తూన్న సమయంలోనే హంతకులు అద్దెకు తీసుకున్న కారును ఆయనపైనుంచి పోనిచ్చారు. పుట్టేవార్ కుమారుడు అర్చన భర్త మనీష్ వైద్యుడుకావడంతో ఆసుపత్రిలోనే ఆపరేషన్ చేయించుచున్న భార్యను చూసి తిరిగి వస్తున్న క్రమంలో ఈ హత్యజరిగింది. అంతేకాకుండా టౌన్‌ప్లానింగ్ విభాగంలో పుట్టేవార్ పనులు కూడా చాలా అవకతవకలున్నట్లు తేలింది. ఆమెపై అనేక ఫిర్యాదులున్నాయి. ఇప్పటివరకూ ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆమెకు రాజకీయ పలుకుబడి కూడా ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణం. అక్రమ లే అవుట్‌లకు అనుమివ్వడం, నిబంధనలను అతిక్రమించి ప్లాన్లు అప్రూవ్‌చేయడం వంటివి అనేకం ఆమె పరిధిలోజరిగాయని తేలింది. ఆమె స్వయంగా తన మామనే హత్యచేయించిన కేసులో ఇపుడు ఆమె విధినిర్వహణలోని అక్రమాలు అవినీతి, అవకతవకలపైనా మరింత లోతుగా దర్యాప్తుచేయాలని నాగ్‌పూర్ పోలీసులు నిర్ణయించారు.



## అత్తయ్యను 95 సార్లు పొడిచి చంపిన కోడలికి మరణశిక్ష

**రేవా(మధ్యప్రదేశ్), జూన్ 12:** వరుసకు అత్తయ్యే మహిళను 95 సార్లు పొడిచి హత్యచేసిన 24 ఏళ్ల యువతికి రేవా కోర్టు మరణశిక్ష విదించింది. రేవా జిల్లాలోని నాల్గవ అదనపు సెషన్స్ జడ్జి పద్మాజాతవ్ ఈ తీర్పు వెలువరించారు. తన 50 ఏళ్ల అత్త సరోజ్ కోల్‌ను పొడిచి చంపిందని కోడలు కంచన్‌కోల్‌కు మరణశిక్ష విధించినట్లు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వికాస్ ద్వివేది తెలిపారు. మంగావా పోలీస్‌స్టేషన్‌పరిధిలోని అత్రేలా గ్రామంలో ఈసంఘటన జరిగింది. అక్కడే నివసిస్తున్న కంచన్ తన అత్తను ఒక కొడవలితో 95 సార్లు పొడిచిందని పోలీసులు కేసునమోదుచేసి కోర్టుకు హాజరుపరిచారు. 2022 జులై 12వ తేదీ ఈ సంఘటన జరిగింది. హత్యజరిగిన సమయంలో వృద్ధురాలు ఇంట్లో ఒక్కరే ఉన్నట్లు పోలీసులకు విచారణలో తెలిపింది. ఆమె కుమారుడు పోలీసులకు సమాచారం అందించి ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అక్కడే డాక్టర్లు ఆమెను చనిపోయాకా తీసుకువచ్చారని డిక్లేర్‌చేసారని వికాస్ ద్వివేది తెలిపారు. బాధితురాలు సరోజ్‌కోల్ భర్త వాల్మీక్‌కోల్ కూడా ఈ కేసులో సహనిందితుడిగా ఉన్నట్లు ఎపిపి తెలిపారు. అత్తను హత్యచేసేందుకు మామ పురికొలిపాడని అయితే సాక్ష్యాధారాలు లభించకపోవడంతో ఆతడిపై అభియోగాలనుకొట్టివేసారని ఎపిపి తెలిపారు.

## నా భర్త సిఎం అని టివిలో వచ్చాకే తెలిసింది!

### ఒడిశా కొత్త సిఎం సతీమణి ప్రియాంక



**భువనేశ్వర్, జూన్ 12 :** ఒడిశాకు కొత్త ముఖ్యమంత్రి ఎన్నికైన మోహన్ చరణ మాఝి నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సీఎం పదవి దక్కడంపై ఆయన కుటుంబం అమితానందం వ్యక్తం చేస్తోంది. శాసనసభ్యులంతా ఆయన్న ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించింది. మోహన్ చరణ మాఝి సీఎంగా ప్రమాణం చేయనున్నారు. మీడియాలో ఈ వార్త చూసిన ఆయన కుటుంబం సంభ్రమాశ్చర్యాలకు గురైంది. ఇలాంటి ఓ సందర్భం ఒకటి వస్తుందని అనుకోలేదంటూ మీడియా ఆనందం వ్యక్తం చేసింది. మోహన్ సతీమణి ప్రియాంక మాట్లాడుతూ.. 'నా భర్త సీఎం అవుతారని నేనెప్పుడు అనుకోలేదు. ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని భావించా. ఇది మాకు చాలా గొప్పవిషయమ్మ్ అని చెప్పారు. కొత్త మంత్రి ఎవరొస్తారా..? అని టీవీని చూస్తున్న తమకు ఈ విషయం తెలిసిందన్నారు. రాష్ట్ర ప్రజలు సంక్షేమ దిశగా ఆయన పాలన సాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 'యువకుడిగా ఉన్నప్పుడే తోటివారికి సహాయం చేయడంలో ముందుండేవాడు. సర్పంచ్, ఎమ్మెల్యేగా పనిచేసిన నా కుమారుడు ఇప్పుడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగాడ్ను అని ఆయన తల్లి బాలే మాఝి పుత్రోత్సాహం పొందారు. మోహన్‌కు ఇద్దరు కుమారులు. తమ స్నేహితులు ట్రీట్ అడుగుతున్నారంటూ వారు వెల్లడించారు. ఆయన స్వస్థలం రైకలాలో గ్రామస్థులు సంబరాలు చేసుకున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన హేమానంద బిస్వాల్, గిరిధర్ గమాంగ్ మాత్రమే ఒడిశాకు గిరిజన ముఖ్యమంత్రులుగా పనిచేయగా, ఇప్పుడు మాఝి మూడో గిరిజన ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యత చేపట్టనున్నారు. ఆయన తండ్రి సెక్యూరిటీ గార్డుగా పనిచేసేవారు. 1997 నుంచి 2000 వరకు మాఝి సర్పంచ్‌గా పనిచేశాడు. దాంతోపాటు బీజేపీ గిరిజన మోర్చాకు ప్రధాన కార్యదర్శిగా ఉండేవారు. న్యాయశాస్త్ర పట్టభద్రుడైన మాఝి.. కెఝుర్ అసెంబ్లీ నుంచి నాలుగుసార్లు 2000, 2009, 2019, మళ్లీ 2024లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019 నుంచి 2024 వరకూ శాసనసభలో బీజేపీ సభాపక్ష కార్యదర్శిగా, చీఫ్ విప్‌గా విధులు నిర్వహించారు.

## ఎన్‌కౌంటర్‌కు ముందు ఇంటింటికీ తిరిగి మంచినీళ్లడిగిన ఉగ్రవాదులు



### గ్రామస్తులు అనుమానంతో కాల్పులు చుట్టుముట్టిన భద్రతా బలగాలు

### ఇద్దరు ఉగ్రవాదులు హతం, సిఆర్‌పిఎఫ్ జవాను మృతి

**శ్రీనగర్, జూన్ 12:** జమ్ములోని కతువ జిల్లాలో కాల్పులు జరిపిన ఉగ్రవాదులు ఇద్దరిని భద్రతా దళాలు మట్టుపెట్టాయి. ఈ ఎదురుకాల్పుల్లో పారా మిలిటరీ సైనికుడు కూడా ఒకరు చనిపోయారు. జమ్ములో రాత్రిపూట జరిగిన రెండు ఎన్‌కౌంటర్లు తెల్లవారేవరకూ కొనసాగాయి. దోడా వద్ద జరిగిన కాల్పుల్లో ఐదుగురు సైనికులు, ఒక ప్రత్యేక పోలీస్ అధికారికి గాయాలయ్యాయి. ఉగ్రవాదులు ఆర్మీపోస్టుపై దాడులకు తెగబడటంతో ఎదురు కాల్పులు జరిపారు. అంతకుముందు రెండు రోజుల ముందే ఉగ్రవాదులు జమ్ములో ఒక యాత్రీకుల బస్సుపై దాడిచేసి తొమ్మిదిమందిని హత్యచేయడంతోపాటు 33 మందిని తీవ్ర గాయాలపాలుచేసిన సంగతి తెలిసిందే. జమ్ముజోన్ అదనపు డిజిపి కతువాలో ఉగ్రవాదుల ఏరివేతను పర్యవేక్షిస్తున్నారు. ఈ ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్ల వివరాలను ఆయన మీడియాకు విడుదలచేసారు. దోడా సంఘటనలో ఉగ్రవాదులు పోలీసులు, రాష్ట్రీయ రైఫిల్స్ ఉన్న ఆర్మీబేస్ ఛత్తర్‌గాలా వద్ద గత రాత్రి ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని అదనపు డిజి వివరించారు. చత్తర్‌గాలావద్దనే ఎగువ ప్రాంతంలో ఉగ్రవాదులు, ఆర్మీకి ఎన్‌కౌంటర్ తీవ్ర స్థాయిలో కొనసాగిందన్నారు. కతువా దాడిలో ఇద్దరు ఉగ్రవాదులు పాల్గొన్నారని, గత రాత్రి ఒకడు చనిపోయాడు. రెండో ఉగ్రవాది అమెరికా తయారీ ఎం4 కార్బైన్ అస్సాల్ట్ రైఫిల్‌తో ఉన్నట్లు గుర్తించిన దళాలు చుట్టుముట్టాయి. చివరకు బుధవారం ఉదయం ఆతడిని మట్టుపెట్టారు. ఉగ్రవాదులు ఇంటింటికి తిరిగి నీటిని అడిగారు. దీనితో గ్రామస్తులకు అనుమానాలు వచ్చాయి.

కొందరు గ్రామస్తులు ప్రశ్నించి నందుకు కాల్పులకు తెగబడినట్లు కూడా పోలీసులు తెలిపారు. ఒక పౌరుడు ఈ కాల్పుల్లో గాయపడ్డాడు. అనేకమందికి గాయాలు, ముగ్గురుచనిపోయారన్న వార్తలు వాస్తవం కాదన్నారు. సిఆర్‌పిఎఫ్ జవాను ఒకరు ఈకాల్పుల్లో చనిపోయాడు.

కతువా దాడి తాజా చొరబాట్లను స్పష్టంచేస్తోందని తెలిపారు. ఈ దాడులతోనే జమ్ముప్రాంతంలో ఉగ్రవాదులు చొరబాట్లకు భారీగా యత్నిస్తున్నట్లు భద్రతా దళాలు అనుమానిస్తున్నాయి.



## టికెట్‌లేని ప్రయాణికులతో వందేభారత్ రష్..

**లక్నో, జూన్ 12 :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన వందేభారత్. టికెట్ లేని ప్రయాణికులతో కిక్కిరిసిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై రైల్వేశాఖ స్పందించింది. సాధారణ రైళ్ల సామాన్య ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటాయి. కొందరు టికెట్ కొనుగోలు చేయకుండా ప్రయాణిస్తూ టీసీకి దొరికిపోయిన సందర్భాలు చాలానే చూశాం. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన వందేభారత్ రైలులోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉన్న వీడియో ఒకటి నెట్టింట వైరల్‌గా మారింది. అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన ఈ రైలు..టికెట్ కొనుగోలు చేయకుండా ప్రయాణిస్తున్న వారితో కిటకిటలాడింది. లక్నో నుంచి డెహ్రాడూన్ మధ్య ప్రయాణించిన వీడియోను షేర్‌చేసిన ఓ వ్యక్తి ప్రీమియం రైలులో ఈ పరిస్థితి తలెత్తడంపై ఆందోళన వ్యక్తం చేశారు. నెటిజన్లు స్పందిస్తూ.. దేశంలో మరికొన్ని రైళ్లను నిర్మించడం లేదా బోగీలను పెంచే ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. వైరల్‌గా మారిన ఈ వీడియోపై ఉత్తర రైల్వేశాఖ స్పందించింది. ఇది పాత వీడియో అని స్పష్టం చేసింది. 'కొందరు రైతులు బలవంతంగా రైలులోకి ఎక్కినప్పుడు జరిగిన సంఘటన ఇది. పాత వీడియోను ప్రస్తుతం షేర్ చేశారు. దయచేసి ఇలాంటివి ప్రచారం చేయకండి. ప్రయాణికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోండ్షి అని ఎక్స్ వేదికగా పేర్కొంది.

## ఎన్సీపి అజిత్ వర్గం నుంచి భార్యకు రాజ్యసభ?



**ముంబయి, జూన్ 12:** మహారాష్ట్రలో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత ఇపుడు రాజ్యసభ ఎన్నికలపై గురిపెట్టాయి రాజకీయ పార్టీలు. అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ ఈసారి తన భార్య సునేత్రను కాని లేదా కుమారుడు పార్థ్ పవార్‌ను కాని రాజ్యసభ ఎన్నికల్లో పోటీచేయించాలని నిర్ణయించారు. రాజ్యసభకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్‌పటేల్ రాజీనామాచేసారు. ఫిబ్రవరిలో ఆయన ఎగువసభకు మళ్లీఎన్నికయ్యారు. అజిత్‌పవార్ మంత్రులు, ఎ మ్మెల్యేలకు సునేత్ర పవార్ నామినేషన్‌పై వివరించాలనిచూస్తున్నట్లు సమాచారం. ఆమె పేరునే ఖరారుచేసినట్లు తేలింది. ఎన్సీపీ ఎస్పి విభాగానికిచెక్‌పెట్టేందుకే ఇపుడు సునేత్ర పవార్‌ను రాజ్యసభకు పంపించాలని చూస్తున్నారు. ఆమెపై పోటీచేసిన సుప్రియా సూలే బారామతినుంచి ఎన్నికయానయరు. ఇపుడు రాజ్యసభకు సునేత్ర కానీ ఆమె కుమారుడు పార్థ్‌పవార్‌ను కాని పంపించాలని చూస్తున్నారు. ఇద్దరూ కూడా లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చవిచూసారు. బారామతినుంచి సునేత్రపోటీచేసి శరద్‌పవార్‌కుమార్తె సుప్రియా సూలే చేతిలో ఓటమి పాలయ్యారు. 2019లో పార్థ్ కూడా మావల్ లోక్‌స భ స్థానంనుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. శివసేన అభ్యర్థి శ్రీరంగ్ బార్నే ఆయనపై గెలిచారు. ఇపుడు రాజ్యసభ సీటుపై కన్నేసిన అజిత్‌కుమారుడు ఎన్సీపీ వర్కింగ్‌ప్రెసిడెంట్‌ప్రఫుల్ పటేల్, రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌తత్కారేను కలిసి 45 నిమిషాలపాటు చర్చలుజరిపారు. నారిమన్ పాయింట్‌లోని పార్టీకార్యాలయంలోనే వీరు కలుసుకున్నారు. గతంలో ఫిబ్రవరిలో కూడా ఒకసారి పార్థ్ రాజ్యసభపై దృష్టిపెట్టి కసరత్తులుచేసారు. అయితే పార్టీనాయకత్వం ఆయన్ను వ్యతిరేకించింది. గురువారమేరాజ్యసభ నామి నేషన్లకు చివరిరోజు కావడంతో పవార్ కుటుంబ రాజకీయ వ్యూహంపై జోరుగా ఇపుడు చర్చలు సాగుతున్నాయి.

## అంత్యక్రియలు జరిగిన 13 రోజుల తర్వాత ఇంటికి తిరిగొచ్చిన వ్యక్తి!

**భోపాల్, జూన్12:** రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తిని గుర్తించిన ఒక కుటుంబం మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించింది. అయితే పెద్ద కర్మ ముందు రోజు ఆ వ్యక్తి తన కుటుంబానికి ఫోన్ చేశాడు. ఆ తర్వాత ఇంటికి తిరిగి వచ్చాడు. అతడు బతికే ఉన్నాడని తెలుసుకున్న కుటుంబం షాక్ అయింది. మధ్యప్రదేశ్‌లోని షియోపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లహచోరా గ్రామానికి చెందిన సురేంద్రశర్మ, రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని క్లాత్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. కాగా రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్ సమీపంలోని సుర్వాల్‌లో గత నెలలో రోడ్డు ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని గుర్తించాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఒక ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఆ వ్యక్తిని సురేంద్రగా అతడి కుటుంబ సభ్యులు గుర్తించారు. జైపూర్‌లోని ఆసుపత్రికి వారు తరలించగా చికిత్స పొందుతూ అతడు మరణించాడు. దీంతో రాజస్థాన్ పోలీసులు పోస్ట్‌మార్టం తర్వాత ఆ వ్యక్తి మృతదేహాన్ని సురేంద్ర కుటుంబానికి అప్పగించారు. మే 28న అంత్యక్రియలు నిర్వహించారు. మరోవైపు 13వ రోజున సురేంద్రకు దశ దిన కర్మలు చేసేందుకు అతడి కుటుంబం సిద్ధమైంది. అయితే ముందు రోజు సురేంద్ర నుంచి ఫోన్ వచ్చింది. నమ్మని సోదరుడు వీడియో కాల్ చేయాలని చెప్పాడు. అతడు వీడియో కాల్ చేయగా సురేంద్ర బతికే ఉన్నాడని కుటుంబ సభ్యులు తెలుసుకుని షాక్ అయ్యారు. వెంటనే ఇంటికి తిరిగి రావాలన్నారు. అలాగే 13 రోజున నిర్వహించాల్సిన కర్మకాండలను వాయిదా వేశారు. కాగా ఇంటికి తిరిగి వచ్చిన సురేంద్ర తన ఫోన్ పాడైందని తెలిపాడు. అందుకే రెండు నెలలుగా కుటుంబానికి ఫోన్ చేయలేదని చెప్పాడు. అయితే అతడు బతికే ఉన్నాడని రాజస్థాన్ పోలీసులకు తెలిసింది. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని తప్పుగా గుర్తించిమృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన సురేంద్ర కుటుంబంపై దర్యాప్తు చేస్తున్నారు.



## భద్రతా విధుల నుంచి తప్పకోనున్న 'బ్లాక్ క్యాట్స్'

**న్యూఢిల్లీ, జూన్ 12 :** దేశంలోని ప్రముఖ భద్రతా తీరుతెన్నులు కేంద్రంలో కొత్తగా కొలువుదీరిన మోడీ ప్రభుత్వం సమీక్షించనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించారు. దేశంలోని ప్రముఖుల భద్రతా తీరుతెన్నులు కేంద్రంలో కొత్తగా కొలువుదీరిన మోడీ ప్రభుత్వం సమీక్షించనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఆ దిశగా అడుగులు పడినట్లు, కేంద్ర హోంమంత్రి శాఖ కసరత్తు చేపడుతోందని పేర్కొన్నాయి. వీఐపీలకు వ్యక్తిగత భద్రత విధుల్లో ఉన్న ఎన్‌ఎస్‌జీ కమెండోలతో పాటు ఐటీబీపీ సిబ్బందినీ ఉపసంహరించనున్నారు. 'జడ్ష్ విభాగంలోని తొమ్మిది కేటగిరీల్లో ఉన్న వారి రక్షణ బాధ్యతలను సీఆర్పీఎఫ్‌కు, సీఐఎస్ఎఫ్‌లోని స్పెషల్ సెక్యూరిటీ గ్రూఫ్ (ఎస్ఎస్‌జీ)కు అప్పగించనున్నట్లు తెలుస్తోంది.

## రామ మందిరంతో అయోధ్యలో ఓట్లు వస్తాయనుకున్నారు.. శరద్‌పవార్!



**ముంబయి,జూన్ 12 :** ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తమ ఓట్ల ద్వారా ప్రజాస్వామ్యానికి ఉన్న శక్తి చాటిచెప్పారని ఎన్సీపీ(ఎస్పీ) నాయకుడు శరద్‌పవార్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ద్వారా ప్రజలు రాజకీయాలును ఎలా సరిదిద్దగలరో చూపించారని ఎన్సీపీ (ఎస్పీ)నాయకుడు శరద్ పవార్ అన్నారు. బీజేపీ అభ్యర్థిని ఓడించడం ద్వారా అయోధ్య ప్రజలు మతపరమైన రాజకీయాలను ప్రోత్సహించమని చెప్పకనే చెప్పారన్నారు. ప్రజలు రాజకీయాలను, మత విశ్వాసాలను కలిపి చూడరని ముందే ఊహించారన్నారు. బారామతిలో జరిగిన ఓ సమావేశంలో పవార్ మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం ఎన్నికల్లో 300 కంటే ఎక్కువ సీట్లు సాధించిన బీజేపీ ఈసారి 240 సీట్లుతో సరిపెట్టుకుందన్నారు. 'బీజేపీ రామమందిరాన్ని ఎన్నికల ఎజెండాగా ఉపయోగించుకుకోవాలని అనుకుంది. కానీ మన దేశప్రజలు చాలా తెలివైనవారు. ఆలయం పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని గ్రహించారు. అందుకే కాషాయ పార్టీకి 60 సీట్లు తగ్గాయి. ఈ విషయంలో ఉత్తరప్రదేశ్ కీలక పాత్ర పోషించింది. ఇక్కడి ప్రజలు వారు అనుకున్న దానికంటే భిన్నమైన తీర్పు ఇచ్చారు. ఒక విధంగా చూస్తే బీజేపీ ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింద్షి అని శరద్ పవార్ అన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం చెక్కుచెదరకుండా ఉందని దానిని అంతం చేయడం రాజకీయాల వల్ల సాధ్యం కాదని ఆయన వ్యాఖ్యానించారు. గత 10 ఏళ్లుగా అధికారంలో ఉన్నవారు వారికి నచ్చిన విధంగా మార్పులు చేశారని అందువల్లే ప్రజలు వారిని తిరిగి నేలమీదకు తెచ్చారని విమర్శించారు. ఇప్పుడు

మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సొంతంగా సాధించిన మెజారిటీతో కాదన్నారు. చంద్రబాబు నాయకుడు(టీడీపీ), నితీష్‌కుమార్(జేడీయు), సహాయం తీసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు.

13-6p6exHMNWJQE.qxd:13-6p6exHMNWJQE.qxd 01/01/01 7:18 AM Page 1



## సిఎం హోదాలో దర్శనానికి తిరుమలలో చంద్రబాబు



**తిరుమల,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్య మంత్రిగా నాల్గవసారి ప్రమాణస్వీకారం చేసిన నారాచంద్రబాబునాయుడు తనయ ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం బుధవారం రాత్రి గంటలకు తిరుమలకు చేరు కున్నారు. తిరుమలలోని గాయత్రినిలయం అతిధిగృహం వద్ద టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ వీరబ్ర హ్మం, డిప్యూటీ ఇఒ హరీంధ్రనాథ్ పుష్పగుచ్ఛా లందించి స్వాగతం పలికారు. చంద్రబాబువెంట సతీమణి నారా భువనేశ్వరి, కుటుంబసభ్యులు ఉన్నారు. నేటి ఉదయం వెంకన్నను దర్శనం చేసు కుంటారు. తిరుమలలో సిఎం చంద్రబాబు వెంట జిల్లాకలెక్టర్ ప్రవీణ కుమార్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, అధికారులు ఉన్నారు.



# సిఎం చంద్రబాబు

## ప్రమాణ స్వీకారోత్సవ విశేషాలు

- చంద్రబాబునాయుడు అనే నేను అనగానే సభాప్రాంగణం మొత్తం ఈలలు చప్పట్లతో కోలాహలంగా మారింది.
- చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తున్నంత సేపు సభా ప్రాంగణాన్ని కార్యకర్తలు నాయకులు చప్పట్లతో మొతెక్కించారు.
- పవన్‌కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేసేందుకు ముందుకు రాగా సభా ప్రాంగణం చప్పట్లతో హోరెత్తించారు.
- పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యాన్ని ఆయన సతీమణి సెల్‌ఫోన్‌లు విడియో తీసారు.
- ప్రమాణస్వీకారం అనంతరం పవన్ తన సోదరుడు చిరంజీవికి పాదాబివందనం చేసారు.
- నారా లోకేష్ ప్రమాణస్వీకారం చేస్తుండగా ఆయన సతీమణి బ్రాహ్మణి కుమారుడు దేవాన్ష్‌ని ప్రమాణసీ ్వకారం చూడు అంటూ దేవాన్ష్ తలను వేదికవైపు తిప్పారు.
- ప్రమాణసీ ్వకారోత్స వానికి రజనీకాంత్, చిరంజీవిలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.
- వేదికపైకి వచ్చిన తమిళసైకి అమిత్‌షాలు ఏదో విషయంపై చర్చించుకోవటం సభికుల్లో ఆసక్తి కనపరచింది. ఈసందర్బంగా అమిత్‌షా ఏవో సూచనలిస్తూ కనిపించారు.
- సాంస్కృతికశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమాలు అలరించాయి.
- కార్యక్రమం ముగిసిన అనంతరం చిరంజీవి, పవన్‌లతో కలిసి మోడీ చేతులు పైకెత్తి అభివాదం చేసారు.
- పవన్‌కళ్యాణ్, చంద్రబాబులకు సంఘీభావం తెలిపిన మోడీ ఈకాంబినేషన్ కలకాలం ఇలాగే ఉండాలని ఆశీర్వదించారు.
- ఒకేవేదికపై నందమూరి, కొణిదేల, దగ్గుబాటి కుటుంబసభ్యుల కలయిక సభీకుల్లో ఉత్సా హాన్ని నింపింది.
- నందమూరి బాలకృష్ణ వేదిక అసీనులైన ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు.
- చిరంజీవి వద్దకు వెళ్ళిన బాలకృష్ణ కరచాలనం చేయటంతో సభాప్రాంగణంలో కోలాహలంగా మారింది.
- రజనీకాంత్‌కు బాలకృష్ణ కరచాలనం చేసి పలకరించారు.
- ప్రమాణస్వీకారోత్స కార్యక్రమంలో వేదికపై నుండి ఒక్కరు కూడా ప్రసగించకపోవటం గమనార్హం.
- ప్రసంగాలు లేకుండా కేవలం ప్రమాణసీ ్వకారానికే కార్యక్రమం పరిమితమయ్యింది.

# తిరుమల సమాచారం

## వెంకన్న సేవలో విశ్వవల్లభ తీర్థస్వామి



**తిరుమల,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఉడిపి మఠంపీఠాధిపతి విశ్వవల్లభ తీర్ధస్వామిశిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలమ అధికారులు,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న సేవలో జస్టిస్ గోపాల్‌రెడ్డి



**తిరుమల,జూన్ 12ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని బుధవారం ఉదయం సీనియర్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాల్‌రెడ్డి కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. బుధ వారం ఉదయం వీరు తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగ నాయకుల మండపంలో వేదపండి తులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

### - శ్రీవారి సేవలో తెలంగాణ ఎమ్మెల్యే మురళినాయక్



**తిరుమల,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారికి వేడుకున్నట్లు తెలంగాణా ఎమ్మెల్యే మురళీనాయక్ తెలిపారు. బుధవారం ఉదయం ఆయన తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో సినీనటులు



**తిరుమల,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంక టేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఇద్దరు సినీనటులు తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సినీనటి ఐశ్వర్యరాజేశ్, శ్రీలక్ష్మి ఇద్దరూ ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం వేళ తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# చంద్రబాబు మంత్రి వర్గంలో సత్యసాయి జిల్లాకు అగ్రతాంబూలం

### - రెండు మంత్రి పదవులు కేటాయింపు
### - అనంతపురం నుంచి పయ్యావుల కేశవ్‌కు అవకాశం



**అనంతపురం, జూన్ 12 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం కూటమి 14 అసెంబ్లీ స్థానాలకుగాను 14 అసెంబ్లీ స్థానాలు ఈ ఎన్నికల్లో విజయకేతనం టిడిపి కూటమి అభ్యర్థులు ఎగురవేయడంతో మంత్రి వర్గంలో అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్యాబినెట్‌లో శ్రీ సత్యసాయి జిల్లా నుంచి ఇద్దరికి, అనంతపురం జిల్లా నుంచి ఒక్కరికీ అవకాశం ఇవ్వడం విశేషం. దేశ ప్రధాని నరేంద్రమోదీ, దేశ హోంశాఖ మంత్రి అమిత్‌షా, మాజీ దేశ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు లాంటి అతిరథ మహారాజుల సమక్షంలో రాష్ట్ర గవర్నర్ చేతులు మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, ఇతర మంత్రులు కూడా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. కన్నుల పండువగా జరిగిన ప్రమాణస్వీకారోత్స వ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉరవకొండ ఎమ్మెల్యేగా గెలుపొందిన పయ్యావుల కేశవ్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించారు. శ్రీ సత్యసాయి జిలాలో ధర్మవరం ఎమ్మెల్యేగా బిజెపి తరుపున గెలుపొందిన సత్యకుమార్‌కు, పెనుకొండ నుంచి టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందిన సవితమ్మకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు క ల్పించారు. సత్యసాయి జిల్లాలో మాజీ మంత్రి పరిటాల, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పని చేసిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు లాంటి ముఖ్యులు ఉన్న నేపథ్యంలో పెనుకొండ ఎమ్మెల్యే సవితకు మంత్రి వర్గంలో చోటు కల్పించడం విశేషంగా చెప్పవచ్చు. కురుబ సామాజికవర్గానికి చెందిన సవితమ్మ, యాదవ సామాజిక వర్గానికి చెందిన సత్యకుమార్‌లకు మంత్రి వర్గంలో చోటు కల్పించడం ద్వారా శ్రీ సత్యసాయి జిల్లాలో బిసిలకు ప్రాధాన్యత ఇచ్చినట్లైంది. పెనుకొండ ఎమ్మెల్యే సవితమ్మ వైసీపీ హయాంలో తనదైన శైలిలో ఒకవైపు ఆందోళనలు చేస్తూ మరోవైపు సేవా కార్యక్రమాలు కూడా కొనసాగించింది. మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి కుమార్తె సవితమ్మ గత పదేళ్ల కాలంలో తనదైన శైలిలో ఆందోళనలు చేసినప్పుడు వైసీపీ ప్రభుత్వం కేసులు పెట్టి ఇబ్బందులకు కూడా గురి చేసింది. అయినప్పటికీ తన పోరాటాలను ఆపలేదు. 2024 ఎన్నికల్లో పెనుకొండ టికెట్ కోసం టిడిపి సీనియర్ నాయకులు బి.కె.పార్థసారధి సవితమ్మ పోటీ పడగా సవితమ్మకు అసెంబ్లీ టికెట్ ఇచ్చి, బికె.పార్థసారధికి హిందూపురం ఎంపిటి టికెట్ ఇచ్చారు. ఎన్నికల్లో గెలిచి ఒక్కసారైనా మంత్రి కావాలని బికె.పార్థసారధి ఆశిస్తూ ఉండేవారు. అయితే పెనుకొండ అసెంబ్లీ టికెట్ సవితమ్మకు రావడం, ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవడం, మంత్రి వర్గంలో తొలిసారి చోటు దక్కడంతో పెనుకొండ ప్రాంత టిడిపి వర్గీయుల్లో ఆనందోత్సా హాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో బిజెపి తరుపున పలువురు ఎమ్మెల్యేలు ఎన్నికల్లో విజయం సాధించినప్పటికీ ధర్మవరం స్థానం నుంచి బిజెపి తరుపున గెలుపొందిన బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌కు మంత్రి పదవి ఇవ్వడం విశేషం. రాష్ట్ర మంత్రి వర్గంలో బిజెపి తరుపున సృజనాచౌదరికి, సత్యకుమార్‌కు అవకాశం వస్తుందని ప్రచారం జరిగినప్పటికీ సత్యకుమార్‌వైపే బిజెపి అధిష్టాన వర్గం మొగ్గడం గమనించ దగ్గ విషయం. మంగళవారం రాత్రి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విజయవాడకు చేరుకునే వరకు ఎవరి పేరు ప్రతిపాదిస్తారన్నది టెన్షన్ నెలకొంది. బిజెపి అధిష్టాన వర్గం సత్యకుమార్ పేరును కేంద్ర మంత్రి అమిత్‌షా తెలియజేయడంతో మంత్రి వర్గంకూర్పులో సత్యకుమార్‌పేరు వచ్చేసింది. ఈ నేపథ్యంలో మంత్రిగా సత్యకుమార్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. కడప జిల్లా పొద్దుటూరు ప్రాంత నివాసి అయిన సత్యకుమార్ బిజెపిలో అంచెలంచెలుగా ఎదిగి బిజెపి జాతీయ కార్యదర్శిగా పని చేస్తూ వచ్చారు. అనేక భాషలపై పట్టు కూడా ఉండటంతో వివిధ రాష్ట్రాలకు బిజెపి తరుపున ఇన్‌చార్జ్‌గా కూడా పని చేశారు. మాజీ దేశ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వివిధ హోదాల్లో ఉన్నప్పుడు ఆయనకు వ్యక్తిగత సహాయకునిగా ఎన్నో ఏళ్ల పని చేసి గుర్తింపు తెచ్చుకున్నారు.



## ఆనం, కొలనులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎం

**విజయవాడ,జూన్12, ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ ప్రభుత్వంలో దాదాపు నాలుగేళ్ళకుపైగా మంత్రి పదవి కోసం ఎదురు చూసి, భంగపాటు గురైన నెల్లూరు జిల్లాకు చెందిన శాసనసభ్యుడు ఆనం రామనారాయణరెడ్డికి, అదే దిశలో మంత్రి పదవి లభిస్తుందని ఆశపడి విసిగి పోయిన కొలను పార్దసారధిలకు ఎట్టకేలకు మంత్రి పదవులు దక్కాయి. వీరిద్దరిలో ఆనంను వైకాంగ్రెస్ పార్టీనుంచి బయటకు బలవంతంగా పంపి, శాసనసభ్యత్వానికి అనర్హుడిని చేసింది. ఎన్నికలకు ముందు పెనమలూరు నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్దసారధి సీటు మార్పు చేస్తానంటే వైకాంగ్రెస్‌కు రాజీనామా ఇచ్చారు. టీడీపీలో చేరారు. ఆనం, కొలను ఇద్దరు కుడా తమకు అసెంబ్లీ టిక్కెట్టుతో పాటు మంత్రి పదవి ఇవ్వాలని చంద్రబాబును కోరారు.

ఆయన మాట ఇవ్వడంతో టీడీపీ చేరారు. చంద్రబాబు మాట నిలుపుకోవడంతో మంత్రులయ్యారు. వీరిద్దరికి తప్పించి వైకాంగ్రెస్ నుంచి తెలుగుదేశంలో వచ్చిన పలువురు శాసనసభ్యులు టీడీపీలో చేరి గెలిచినా వారెవ్వరికి మంత్రి పదవులు దక్కలేదు.

# ప్రధాని నరేంద్రమోడీకి స్వాగతం పలికిన టిడిపి సెంట్రల్ సెక్రటరీ జనార్ధనరావు



ప్రధాని నరేంద్రమోడీకి స్వాగతం పలుకుతున్న చంద్రబాబుతోపాటు టిడిపి సెంట్రల్ కార్యనిర్వాహక కార్యదర్శి టిడి జనార్ధనరావు.

**జగ్గయ్యపేట, జూన్ 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి విచ్చేసిన ముఖ్యఅతిధి భారత ప్రధాని నరేంద్రమోడీకి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయు డుతో పాటు టిడిపి సెంట్రల్ కార్యనిర్వాహక కార్యదర్శి టిడి జనార్ధనరావు స్వాగతం పలికారు. విజయవాడకు సమీపంలోని కీసరపల్లిలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబుతో పాటు మంత్రుల పదవీ ప్రమాణస్వీకారోత్స వానికి విచేసిన నరేంద్రమోడీకి స్వాగతం పలికిన బృందంలో చంద్రబాబుతోపాటు జనార్ధనరావు పాల్గొన్నారు. ప్రధానికి ముకుళిత హస్తాలతో జనార్ధనరావు నమస్కరించగా ప్రధాని కూడా అదేరీతిలో నమస్కరించి సంస్కారాన్ని ప్రతిబింబించారు.

కాగా నూతన ప్రభుత్వ పాలకుల ప్రమాణ స్వీకారోత్స వంలో జనార్ధనరావు సముచితపాత్ర నిర్వర్తించారు.

## 16 దేవాలయాలకు కుంభాభిషేకాలు: 8 దేవాలయాల పునర్నిర్మాణం : ధర్మకర్తల మండలి చైర్మన్



మీడియాతో మాట్లాడుతున్న ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,జూన్ 12 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న శ్రీకాళహస్తీశ్వరుని పుణ్యక్షేత్రంలో సేవలందించే భాగ్యం తమకు 29 నెలల పాటు కల్గటం తమ పూర్వజన్మ సుకృతమని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. బుధవారం గత ప్రభుత్వం రెండవ సారి నామినేట్ చేసిన ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, వారి సహచర సభ్యులు, ప్రత్యేకాహ్వానితులు ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్‌వి నాగేశ్వరరావుకు రాజీ నామా పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఇఒకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మెన్‌తో పాటు సభ్యులు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, స్థానిక మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తమకు మహోన్నత అవకాశం కల్పించారని వివరించారు. 29 నెలల పాలనలో పురాతన కాలం నాటి ఆలయాలకు కొత్త రూపురేఖలు దిద్దామన్నారు. ధార్మికత ఉట్టిపడేటట్లు పరిపాలిం చామన్నారు. శ్రీకాళహసీ ్వరాలయానికి సంబంధించిన 16 దేవాల యాలను జీర్ణోద్ధారణ గావించి కుంభాభిషేకాలు జరిపించామన్నారు. ఇంకా 8దేవాలయాల పనులు జరుగుతున్నా యన్నారు. అంతేకాక తమకు అవకాశం కల్పించి నందుకు పట్టణ ప్రాధాన్యతను తెలియ జేయటానికి పొలిమేరల్లో భక్త కన్నప్ప సర్కిల్, నంది సర్కిల్, శివ సర్కిల్స్‌ను ఏర్పాటు చేసామన్నారు. కైలాసగిరి పర్వత పంక్తుల్లో బిల్వ వనంగా మార్చామన్నారు. కాగా గిరి ప్రదక్షిణ సందర్భంగా 9 విడిది మండపాలను ఏర్పాటు చేసామన్నారు. హరహరతీర్థంలో స్వామి అమ్మవార్లకు నూతనంగా ఆలయాలను నిర్మించామన్నారు.

ఏడుగంగమ్మల జాతరను రాష్ట్ర పండగగా ప్రకటించటం, సమీపంలోని గ్రామ దేవతలకు ఆలయం నుంచి సారె అందించే సరికొత్త సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టి కొత్త దనాన్ని తెచ్చామన్నారు. కాగా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామమందిరాలకు శ్రీరామనవమి సందర్భంగా పట్టు వస్త్రాలను ఆనవాయితిగా అందించే ఏర్పాటు చేసామన్నారు.

## రాష్ట్ర నెడ్‌కాప్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి రవికుమార్ రాజీనామా



వేల్పుల రవికుమార్

**జగ్గయ్యపేట, జూన్ 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నెడ్‌కాప్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి బుధవారం వేలు ్పల రవికుమార్ రాజీనామా చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియో జకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్‌ఆర్‌సిపి నాయకుడైన రవికుమార్ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటంతో తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. నాటి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తనకు నెడ్‌కాప్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని అప్పగించారని, ఈబాధ్యతలను నిర్వర్తించేందుకు అప్పటి ఎంఎల్‌ఏ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కృషిచేశారని పేర్కొంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా నూతన ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్ధానాలను అమలుచేసేందుకు కృషి చెయ్యాలని, రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు కృషిచెయ్యాలని ఆయన ఆకాంక్షించారు.

## వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణోత్సవం - దుర్గమ్మ సేవలో ప్రముఖులు



కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దుర్గమ్మచిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 11, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కళ్యాణోత్స వాన్ని బుధవారం పండితులు వైభవంగా నిర్వహించారు. జేష్ఠమాసం శుద్ద షష్టి సందర్భంగా నిర్వహించిన ఈ కళ్యాణోత్స వంలో భాగంగా ముందుగా ప్రత్యేకంగా ముస్తాబు చేసిన వేదికపైకి నూతన వధూవరులుగా అలంకరించిన శ్రీ స్వామి అమ్మవార్లను వేంచేపు చేసి కళ్యాణాన్ని నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ మాంగళ్యధారణ పూర్తిచేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దుర్గమ్మను బుధవారం కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ లు దర్శించుకున్నారు. వారికి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## ఎపి రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ఓ సంచలనం!

### - కూటమి విజయంలో చెరగని ముద్ర - మంత్రివర్గంలో సుస్థిర స్థానం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 12, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో పవర్‌స్టార్ ఇమేజ్‌తో కొణిదెల పవన్ కళ్యాణ్ ఓ సంచలనంగా మారారు. తనదైన ఇమేజ్‌తో చెరగని ముద్ర వేశారు. సమకాలిన రాజకీయాల్లో తన అమోఘ ప్రసంగాలతో సవాల్ విసిరారు. బిజెపి-టిడిపి- జనసేన కూటమి సంచలన విజయానికి కళ్యాణ్ వెన్నుముకగా నిలిచారు. కూటమి తరుపున జనసేన పార్టీ పిఠాపురం ఎమ్మెల్యేగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. కొణిదెల పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రస్థానం ఈ విధంగా ఉంది. మెగా ఫ్యామిలీ నుంచి సినీ నటుడిగా 1996లో 'అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి' సినిమాతో తెరంగేట్రం చేసిన కొణిదెల పవన్ కళ్యాణ్ పవర్ స్టార్ ఇమేజ్‌తో పెద్ద ఎత్తున అభిమానులను సొంతం చేసుకున్నారు. తొలిప్రేమ, తమ్ముడు, బ ద్రి, ఖుషి సినిమాతో కళ్యాణ్ స్టార్ ఇమేజ్ అమాంతం పెరిగింది. తండ్రి కొణిదెల వెంకట్రావు తల్లి కె.అంజనాదేవిల కుమారుడు పవన్ కళ్యాణ్. 02-09-1968లో జన్మించారు. 10వ తరగతి వరకు చదివారు. భార్య అన్నా లెజీనవా, పిల్లలు అకిరా నందన్ , పోలేనా అంజానా, పవనోవ, మార్క్ శంకర్ పవనోవిచ్ ఉన్నారు. 2008లో రాజకీయాల్లో వచ్చారు. సోదరుడు మెగా స్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో యువ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. కామన్‌మెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ ( సీఎంపీఎఫ్) ట్రస్ట్ ద్వారా సేవలందించారు.

ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్‌లో విలీనం తర్వాత బయటకు వచ్చి 2014లో జనసేన పార్టీ స్థాపించారు. 2022లో భీమ్లా నాయక్ చిత్రం తర్వాత తదుపరి రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు. అప్పట్నుంచి ప్రజా సమస్యలపై పోరాడు తున్నారు. ఎపి రాజకీయాల్లో కూటమి భారీ విజయానికి చెరగని ముద్ర వేసిన కొణిదెల పవన్ కళ్యాణ్‌కి మంత్రి వర్గంలో సముచిత స్థానం దక్కింది.

## భారతీయ రైల్వేను ప్రపంచంలోనే అత్యుత్తమ రైల్వేగా రూపొందించాలి

### - రైల్వే బోర్డు సభ్యులతో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన రైల్వేశాఖ సహాయ మంత్రి రవనీత్ సింగ్

**గుంతకల్లు రైల్వే, జూన్ 12 ప్రభాతవార్త** భారతీయ రైల్వేను ప్రపంచంలోనే అత్యుత్తమ రైల్వేగా రూపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రైల్వేశాఖ సహాయ మ ంత్రి రవనీత్ సింగ్ కోరారు. భారతీయ రైల్వే సహాయ మంత్రిగా నియమితులైన ఆయన రైల్వే భవన్‌లో బాధ్యతలు చేపట్టిన అనంతరం బుధవారం రైల్వే బోర్డు చైర్‌పర్సన్ సిఇఒ జయవర్మ సిన్హాతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో రైల్వే బోర్డుకు చెందిన ట్రాక్షన్, ఇంజినీరింగ్, ట్రాఫిక్, రోలింగ్ స్టాక్, సిగ్నలింగ్, మెటీరియల్, హెచ్‌ఆర్, ఫైనానన్స్, సెక్యూరిటీ, భద్రత, ఆరోగ్యం విభాగాల సభ్యులు, రైల్వేల పనితీరు, విధి విధానాల గురించి సంక్షిప్త అవలోకనాన్ని అందజేశారు. భారతీయ రైల్వేలో కొనసాగుతున్న వివిధ కార్యకలాపాల గురించి మంత్రికి వివరించారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ కలలను సాకారం చేసేందుకు, భారతీయ రైల్వేలను ప్రపంచంలోనే అత్యుత్తమ రైల్వేలలో ఒకటిగా రూపొందించడానికి అధికారులు, సిబ్బంది సమిష్టిగా ఒక బృందంగా సమిష్టి కృషి చేయాలని ఆయన కోరారు. సామాన్య ప్రజలకు మెరుగైన సౌకర్యవంతమైన రైల్వే రవాణా వ్యవస్థలో భారతీయ రైల్వేలు అన్ని వర్గాలకు చెందిన ప్రత్యేకించి పేద ప్రజలకు సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రైల్వే రంగంలో మరిన్ని ఉత్తమ సేవలను అందించేందుకు అన్ని విధాలా కృషి చేయాలన్నారు.

13-6pg7exHMNWJQE.qxd:13-6pg7exHMNWJQE.qxd 01/01/01 7:29 AM Page 1





బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

# తక్షణమే బిసి కులగణన చేపట్టాలి

**రేపు అఖిల పక్ష బిసిల విస్తృత స్థాయి సమావేశం**

**3వ వారంలో బిసిల చైతన్య బస్‌యాత్ర**

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్**

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 12 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బిసి కులగణన కమిషన్‌ను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా బిసి కులగణన చేపట్టాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బిసి కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14వ తేదీన నగరంలో అఖిల పక్ష బిసి కుల సంఘాలతో విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తామని, మూడవ వారంలో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో బస్‌యాత్ర చేపట్టి ప్రభుత్వంపై వత్తిడీ పెంచి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిసి కుల సంఘాల జెఎసి ఛైర్మన్ కుందారం గణేషాచారితో కలిసి జాజుల మాట్లాతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసినందున జివొ నెంబరు 26 ప్రకారం కమిషన్ ఇంటింటికి వెళ్ళి సామాజిక ఆర్థిక సర్వేను నిర్వహించాలని కోరారు. కుల జనాభా ఆధారంగా బిసి రిజర్వేషన్‌లను స్థానిక సంస్థల్లో 42 శాతంకు పెంచాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్‌ల శాతాన్ని 42 శాతంకు పెంచుతామని హామీ ఇచ్చి అసెంబ్లీలో తీర్మానం చేసి, జివొ నెంబరు 26ను విడుదల చేసిందని, 150 కోట్లు బడ్జెట్ విడుదల చేసిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో బిసి నాయకులు తాటికొండ విక్రమ్‌గౌడ్, కనకాల శ్యాం, ఎస్.దుర్గయ్యగౌడ్, మహేష్‌యాదవ్, వేములవాడ మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదం

# కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు మృత్యువాత

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 12, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. బుదవారం జిల్లాలోని గంభీరావుపేట మండలం పెద్దమ్మ స్టేజీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కామారెడ్డి జిల్లా బిక్కునూర్ మండలం మల్లుపల్లెకు చెందిన షేక్ అబ్దుల్, సయ్యద్ చాంద్‌లు చనిపోయారు. పెద్దమ్మ స్టేజీ వద్ద డిసిఎం వ్యాన్ ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనలో ఇద్దరు మృతి చెందారు. వ్యాన్ ఢీకొని ముందర బాగంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు పడి చనిపోయారు. మల్లుపల్లె నుంచి ద్విచక్రవాహనంపై గల్ఫ్‌కు వెళ్లడం కోసం ఏజంట్ వద్దకు వేములవాడకు వెళుతుండగా కామారెడ్డి వైపు వెళుతున్న వ్యాన్ ఢీకొనడంతో రెండు ప్రాణాలు గాలిలో కలిసాయి. వెంటనే వ్యాన్ డ్రైవర్ ప్రమాద దృశ్యాలను చూసి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ సంఘటనపై గంభీరావుపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మేడ్చల్ జిల్లా మత్స్య సహకార సొసైటీ ఎన్నికల నోటిఫికేషన్

# నేడు నామినేషన్లు, 18న పోలింగ్

**ఘట్‌కేసర్, జూన్ 12, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా మత్స్య సహకార సొసైటీ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడింది. జిల్లా పరిధిలో 74 మత్స్యకార సహకార సొసైటీలు ఉండగా జిల్లా సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు నామినేషన్ల స్వీకరణ, 1:30 గంటల నుంచి 3 గంటల వరకు నామినేషన్ల పరిశీలన, 3:30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని ఎన్నికల ఆథారిటీ అధికారి తెలిపారు. ఈనెల 18న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ జరుగుతుందని, వెంటనే ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు ప్రకటిస్తారని పేర్కొన్నారు. ఫలితాలు వెలువడిన మూడు రోజులకు ఆఫీస్ బేరర్స్ (సొసైటీ కార్యవర్గం) ఎన్నిక జరుగుతుందని తెలిపారు. జిల్లా సొసైటీ ఎన్నికలకు సంబంధించి ఘట్‌కేసర్ మండలం నుంచి ఐదుగురు ఓటు వేయడానికి అవకాశం ఉంది. ఆయా మత్స్య సహకార సొసైటీల అధ్యక్షులు జిల్లా ఎన్నికల్లో ఓటు వేయనున్నారు.

ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ ఎఫ్‌సీఎస్ అధ్యక్షులు నిరుడి లింగం, ఘట్‌కేసర్ ఎఫ్‌సీఎస్ అధ్యక్షులు పెంటెం ఈశ్వర్, ఎదులాబాద్ ఎఫ్‌డబ్ల్యుసీఎస్ అధ్యక్షురాలు పి.రేణుక, కొండాపూర్ ఎఫ్‌సీఎస్ అధ్యక్షులు రాము, ఎన్ఎఫ్‌సీనగర్ ఎఫ్ఎంసీఎస్ అధ్యక్షులు మెడబోయిన వెంకటేశ్‌లకు జిల్లా సొసైటీ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం ఉంటుంది.

# గొర్రెల కొనుగోలు స్కామ్‌లో ముగిసిన నిందితుల కస్టడీ

## రూ.700కోట్ల స్కాంలో కీలక సమాచారం రాబట్టిన ఎసిబి

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన గొర్రెల కొనుగోలు, పంపిణీ స్కాంకు సంబంధించి పశు సంవర్ధక శాఖ మాజీ సీఈఓ సభావత్ రాంచందర్ నాయక్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ మాజీ ఓఎస్‌డి కల్యాణ్ కుమార్‌ల మూడు రోజుల ఎసిబి కస్టడీ బుధవారంతో ముగిసింది. సోమవారం ఉదయం వీరిని ఎసిబి అధికారులు చంచల్‌గూడ జైలు నుంచి కస్టడీలోకి తీసుకోవడం తెలిసిందే. అప్పటి నుంచి వీరిద్దరు ఎసిబి అదుపులోనే వుండడం విదితమే. ఈ మూడు రోజులు వీరిద్దరిని ఎసిబి అధికారులు మొత్తం 18 గంటలకు పైగా విచారించారు. మొత్తం 700 కోట్ల రూపాయల ఈ స్కాంలో అప్పట్లో అంటే బిఆర్ఎస్ హయాంలో ఏం జరిగిందనే దానిపై ఎసిబి అధికారులు ఇద్దరు నిందితులను విచారించి కీలక సమాచారం రాబట్టారు. ఇందులో అప్పట్లో చక్రం తిప్పిన రాజకీయ నాయకుల పేర్లు కూడా వున్నట్లు తెలిసింది. పక్కదారి పట్టిన 700 కోట్ల రూపాయలు ఎవరెవరి ఖాతాలో వెళ్లాయి....? ఎంత మేరకు వెళ్లాయి...? అనే వివరాలను ఇద్దరు నిందితులు ఎసిబి అధికారులకు వివరించినట్లు సమాచారం. దీనిపై ఎసిబి అధికారులు కోర్టుకు నివేదిక అందించనున్నారు. అనంతరం సర్కారుకు మరో నివేదిక ఇచ్చి తదుపరి చర్యలకు దిగే వీలుంది. ఈ కేసులో మొత్తం పది మంది నిందితులు వుండగా ఇప్పటి వరకు ఆరుగురిని అరెస్టు చేయగా మిగతా వారు పరారీలో వున్నారు. తాజాగా వెలుగుచూస్తున్న సమాచారం మేరకు నిందితుల సంఖ్య పెరిగే వీలుంది. కాగా రాంచందర్ నాయక్, కల్యాణ్ కుమార్‌ల కస్టడీ ముగియడంతో ఎసిబి అధికారులు బుధవారం సాయంత్రం ఇద్దరికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆ తరువాత చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# శ్రీరంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలకు రండి

## మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

**హైదరాబాద్,జూన్12,ప్రభాతవార్త:**నాగర్ కర్నూలు జిల్లా లోని అతి పురాతనమైన వైష్ణవాలయాల్లో ఒకటైన శ్రీరంగాపురం శ్రీరంగనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం అందింది. ఈమేరకు బుధవారం ఆలయ కమిటీ సభ్యులు జూబ్లీహిల్స్‌లోని మంత్రి నివాసంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పురాతన ఆలయాల ప్రాశస్త్యాన్ని కాపాడుతామనీ, వాటి అభివృద్ధికి భక్తుల సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మురళీధరాచార్యులు, శ్రీధర్‌రెడ్డి, సునీల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మల్లికార్జున్, విశ్వేశ్వర్ తదితరులు ఉన్నారు.

# 14 నుంచి ఉద్యోగుల బదలీల దరఖాస్తులకు అవకాశం

**కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులైన భార్యాభర్తలకూ ఆప్షన్**

**జీవో 317పై ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయం**



**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త :**జీవో 317లో భాగంగా బదిలీలకు ఉద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 14 నుంచి 30వ తేదీ వరకు అవకాశం ఇవ్వాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులైన భార్తాభర్తలకు కూడా బదిలీకి దరఖాస్తు చేసుకునేందుకు ఆప్షన్ ఇచ్చింది. ఈమేరకు బుధవారం తెలంగాణ సచివాలయంలో జీవో 317పై ఏర్పాటైన క్యాబినెట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ ఛైర్మన్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా, సభ్యులు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం సమావేశంలో పలు కీలక నిర్ణయాలను క్యాబినెట్ సబ్ కమిటీ వెల్లడించింది. వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులకు లోకల్ స్టేటస్ ఆప్షన్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే, మల్టిపుల్ ఆప్షన్లకు దరఖాస్తులకు సైతం అవకాశం కల్పించడం జరిగిందని వెల్లడించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు రిసిప్ట్ ఇవ్వడం జరగుతుందనీ, ఇప్పటి వరకు 12 వేల 11 దరఖాస్తులను వెబ్‌సైట్ ద్వారా స్వీకరించడం జరిగిందనీ, ఈ దరఖాస్తులను వీ వెరిఫికేషన్‌కు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న తరువాత ఆ దరఖాస్తుల స్టేటస్‌ను వారి సెల్‌ఫోన్‌కు మెసేజ్ రూపంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈసబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు శివశంకర్, రఘునందన్‌రావు, జీఏడి అధికారులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలి

**ఖమ్మం జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచాలి**

**సాగు నీటిపారుదల,విద్యాశాఖల ప్రగతి సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రులు తుమ్మల, పొంగులేటి**







బుధవారం జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, హాజరైన అధికారులు తదితరులు

**ఖమ్మంబ్యూరో, ప్రభాతవార్త:** సాగునీటి ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇందన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్‌లో సాగు నీటిపారుదల, విద్యా శాఖల ప్రగతిపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ,హౌజింగ్ సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యుల రామ సహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రపంచంతో పోటీపడే విధంగా ఖమ్మం జిల్లాను అద్భుతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం పనిచేయాలన్నారు. ఉద్యోగులు పారదర్శకంగా,జవాబుదారీగా వ్యవహరించాలన్నారు. వ్యవసాయ ఆధారితమైన ఖమ్మం జిల్లాలో వ్యవసాయాన్ని బలోపేతం చేసుకోవడం వల్ల ఆర్థిక వనరులు పెరుగుతాయన్నారు. వ్యవసాయానికి కావాల్సిన సాగునీరు అందించే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల ప్రగతి, వాటికి కావాల్సిన నిధులు, పూర్తయ్యే గడువును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, ఎన్ఎస్పీ కెనాల్స్, సీతారామ ప్రాజెక్ట్ మధ్యతరహా,చిన్న తరహా పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి క్యాలెండరు తయారుచేసుకొని ఆ ప్రణాళిక ప్రకారంగా ముందుగా వెళ్లాలన్నారు. మొదటగా ఆరు నెలలో పూర్తయ్యే ప్రాజెక్టులు, ఏడాదిలోపు పూర్తయ్యే ప్రాజెక్టులు, రెండు సంవత్సరాల్లో పూర్తి చేసుకునే ప్రాజెక్టులకు సంబంధించి క్యాలెండర్ తయారు చేసుకుని నిర్ణిత గడువులోగా పూర్తయ్యేలా లక్ష్యం పెట్టుకొని పనిచేయాలన్నారు. ప్రభుత్వం విద్యపైన ప్రత్యేక దృష్టి పెట్టినటులన ఉపముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో ఎంత అవసరమైతే అంత నిధులు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ప్రభుత్వ పాఠశాలల పునఃప్రారంభమైన మొదటిరోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఇచ్చింది ఈ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మాణం చేయడానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో నిధులు కేటాయించామన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ దేశానికి ఒక మోడల్‌గా అద్భుతంగా నిర్మాణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లాలో రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణం కొరకు రెవిన్యూ అధికారులు వెంటనే భూములను గుర్తించాలన్నారు. ఏడాదిలోగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ శాఖల ద్వారా అందిస్తున్న ఓవర్సిస్ స్కాలర్‌షిప్ సంఖ్యను మరో వందకు పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సమీక్షలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల సమస్యలను అధిగమించాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగుకు వచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అగ్రిమెంట్ ప్రకారం పనుల పూర్తికి అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.

రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరుకు సంబంధించి 20కోట్ల ఖర్చుతో 18వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించవచ్చన్నారు. సీజన్‌లో ప్రస్తుతమున్న సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులు చిన్న చిన్న పనులు పూర్తిస్థాయిలో చేసి వాటి పూర్తి సామర్థ్యంతో చిట్ట చివరి ఆయకట్టుకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్, ఉపముఖ్యమంత్రి ఓఎస్డీ కృష్ణ భాస్కర్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభి, అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, డిఇఓ సోమశేఖ రశర్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో పాఠశాలల ప్రారంభం నేపథ్యంలో..

# రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీయే అధికారుల తనిఖీలు

**ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని బస్సులు, వ్యాన్లు సీజ్**





**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త :** తెలంగాణలో బడి గంట మోగింది. దాదాపు 45 రోజుల వేసవి సెలవుల అనంతరం రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నీ తెరుచుకున్నాయి. విద్యా సంస్థల ప్రారంభం నేపథ్యంలో ఆర్టీయే అధికారులు అప్రమత్తమయ్యారు. విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా స్కూల్, కళాశాలల బస్సుల ఫిట్‌నెస్‌పై దృష్టి సారించారు. ప్రతీ విద్యా సంస్థకు చెందిన వాహన సర్టిఫికెట్ ప్రతీ సంవత్సరం మే 15వ తేదీ నాటికి పూర్తవుతుంది. ఆ తరువాత వెంటనే స్కూల్, కళాశాలల యాజమాన్యాలు బస్సులకు మరమ్మత్తులు చేయించుకుని ఆర్టీఏ కార్యాలయంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌లు తీసుకోవాలి. ఈ సారి ఈ సర్టిఫికెట్ లేని విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సులపై దాడులు నిర్వహించారు. ఫిట్‌గా లేని బస్సులు వ్యాన్‌లను సీజ్ చేశారు. ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా ఆర్టీయే అధికారులు ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలకు స్పెషల్ డ్రైవ్ పేరిట చెక్‌లిస్ట్ పంపించారు. అయినప్పటికీ కొన్ని విద్యా సంస్థలు బస్సులు, వ్యాన్‌లను ఆర్టీఏ కార్యాలయాలకు ఫిట్‌నెస్ టెస్టుకు పంపలేదు. దీంతో అధికారులే రంగంలోకి దిగి దాడులు నిర్వహించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఆర్టీయే అధికారులు లంగర్‌హౌస్, మెహిదీపట్నం, నాంపల్లి, సికింద్రాబాద్ ప్రాంతాల్లో స్కూల్, కాలేజీ బస్సులపై దాడులు నిర్వహించి వాటికి సంబంధించిన సర్టిఫికెట్లు సరిగా ఉన్నాయా లేదా అనే అంశాలను పరిశీలించారు. ఫిట్‌నెస్ సరిగా లేని వాటిని సీజ్ చేశారు. అలాగే, రంగారెడ్డి జిల్లాలో రవాణా శాఖ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఐదు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా పాఠశాల, కళాశాలల బస్సులను పరిశీలించారు. ఫిట్‌నెస్ ధృవీకరణ పత్రం లేని, పన్నులు చెల్లించని 46బస్సులపై కేసులు నమోదు చేశారు. 15సంవత్సరాలు దాటిన విద్యాసంస్థల బస్సులను ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్లపైకి తిప్పరాదని స్పష్టం చేశారు. అలాగే, అనుభవం ఉండి 60 సంవత్స రాలు మించని డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలనీ, ఈ తనిఖీలు మరికొన్ని రోజుల పాటు కొనసాగుతాయని తెలిపారు. ప్రతీ విద్యా సంస్థ బస్సు తప్పనిసరిగా సంబంధిత రవాణా శాఖ కార్యాలయంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకోవాలనీ, లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా, బుధవారం నుంచి స్కూల్స్, కళాశాలలు ప్రారంభమైన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల వ్యాప్తంగా దాడులు నిర్వహించారు.

# పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం



**మా మధ్య విభేదాలు లేవు**

**మంత్రులు కొండా సురేఖ, సీతక్క**



**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులుగా తాము పరస్పర అవగాహనతో కలిసి పని చేస్తున్నామని మంత్రులు కొండా సురేఖ, సీతక్క తెలిపారు. తమ మధ్య విభేదాలు ఉన్నాయంటూ ఓ పత్రికలో వచ్చిన వార్తను తీవ్రంగా ఖండించారు. ఈమేరకు బుధవారం మీడియాకు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రగతికి, రాష్ట్రాభివృద్ధికి కలసికట్టుగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. మహిళా మంత్రుల మధ్య విభేదాలంటూ వచ్చిన అవాస్తవ వార్తా కథనాలు మహిళా గౌరవాన్ని కించపరిచే విధంగా ఉన్నాయనీ, ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన మీడియా బాధ్యతాయుతంగా జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. కొన్ని వ్యతిరేక శక్తులు తమపై బురదజల్లే చర్యలకు పాల్పడుతూ పైశాచి కానందం పొందుతున్నాయనీ, కాంగ్రెస్ పార్టీ ఇద్దరు మహిళలకు మంత్రి పదవులకు కట్టబెట్టి సాధికారతను చేతల్లో చూపుతున్న తీరును బీఆర్ఎస్ వంటి బూర్జువా పార్టీలు జీర్ణించుకోలేక తమ సొంత మీడియాలో వ్యతిరేక వార్తలను ప్రచురిస్తూ ప్రజలకు తప్పుడు సంకేతాలను పంపిస్తున్నాయని ఆరోపించారు.

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గిరిజన బిడ్డ అయిన సీతక్క, బీసీ బిడ్డ అయిన తాను ఎదుగుతున్న తీరును చూసి తట్టుకోలేని ప్యూడలిస్టులు అవాస్తవ కథనాలతో విషం చిమ్ముతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులుగా జిల్లా ప్రగతికి, రాష్ట్ర ప్రగతికి తమ వంతు కృషి చేస్తూ కలసి సాగుతున్న తమపై అసత్య ఆరోపణలు చేయడం మహిళా శక్తిని కించపరచడమేనని ఈ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, సీతక్క స్పష్టం చేశారు.



బుధవారం మునేరువాగు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి

# దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం

**రూ.690.52కోట్లతో ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణం**

**మున్నేరువాగు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం, జూన్ 12, ప్రభాతవార్త:** దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం వరకుయుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి దానవాయిగూడెం వద్ద మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల నుండి ఖమ్మం, పాలేరు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రూ.690.52 కోట్ల వ్యయ అంచనాలతో నదికి కుడివైపు 8.5 కి.మీ, ఎడమ వైపు 8.5 కి.మీ మేర మొత్తం 17 కి.మీ ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్ నిర్మాణం చేపడు తున్నట్లు ఈ వాల్ ఎత్తు గరిష్టంగా 11 మీటర్లు, కనిష్టంగా 6 మీటర్లు వుండనున్నట్లు ఆయన అన్నారు. ప్రతిభావంతులైన వర్కర్లను నియమించి పనుల్లో లోపాలు తలెత్తకుండా పూర్తిచేయాలన్నారు. ఇప్పటికే నాలుగు నెలల సమయం వృదా అయినట్లు, ఫుల్ టైం నిర్మాణ పనులను చేపట్టి నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన తెలిపారు. రెవిన్యూ అధికారులు మున్నేరుకు ఇరువైపులా ఉన్న ప్రభుత్వ ప్రవేటు భూములను సర్వే చేపట్టి, ప్రైవేటు భూముల సేకరణకు చర్యలు తీసుకోవా లని, ప్రభుత్వ భూములను ఇరిగేషన్ అధికా రులకు అప్పగించాలని మంత్రి తెలిపారు. గోళ్లపాడు ఛానల్ ఇన్ లెట్ ఎక్కడ చేశారో చూసి అదే మాదిరిగా డ్రైన్ వాటర్ ఇన్ లైట్ చేయా లన్నారు.

ప్రారంభ పాయింట్, ఎండింగ్ పాయిం ట్‌లను గుర్తించి సైడ్‌డ్రైన్‌ల నిర్మాణ పనులను చేపట్టాలని, తద్వారా మురికి నీరు మున్నేరులో చేరకుండా ఉంటుందని తెలిపారు.

పది రోజుల్లో తిరిగి పనుల పరిశీల నకు రానున్నట్లు పనుల్లో పురుగోతి కనిపించాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్, ఇర్రిగేషన్ మున్సిపల్ ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్1 మెయిన్స్

## తెలంగాణ గ్రూప్1 మెయిన్స్ పరీక్ష షెడ్యూల్ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్12:** రాష్ట్రంలో 563 గ్రూప్1 పోస్టుల భర్తీకి ఇటీవల ప్రిలిమనరీ పరీక్ష నిర్వహించిన టిజిపిఎస్సీ బుధవారంనాడు మెయిన్స్ పరీక్ష షెడ్యూల్‌నున విడుదల చేసింది. అక్టోబర్ 21 నుంచి 27 వరకు ఉంటుందని,అభ్యర్థులు తాము ఎంపిక చేసుకున్న భాషలోనే పరీక్ష రాసే వీలు కల్పిస్తున్నట్లు తెలిసింది. పరీక్ష వివరాలతో టైం టేబుల్‌ను విడుదల చేసింది. జూన్ 9న రాష్ట్ర వ్యాప్తంగా 895 పరీక్ష కేంద్రాల్లో గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష

**పరీక్ష వివరాలతో టైం టేబుల్**

| సబ్జెక్ట్ | సమయం | మార్కులు | తేదీ |
|---|---|---|---|
| జనరల్ ఇంగ్లీష్ | 3 గంటలు | 150 | 21-10-2024 |
| పేపర్1-జనరల్ ఎస్సే | 3 గంటలు | 150 | 22-10-2024 |
| పేపర్2-హిస్టరీ,కల్చర్, జీయోగ్రఫీ | 3 గంటలు | 150 | 23-10-2024 |
| పేపర్3-ఇండియన్ సొసైటీ, కానిస్టిట్యూషన్,గవర్‌నెన్స్ | 3 గంటలు | 150 | 24-10-2024 |
| పేపర్4ఎకానమీ,డవలప్‌మెంట్ | 3 గంటలు | 150 | 25-10-2024 |
| పేపర్5-సైన్స్ ,టెక్నాలజీ,డేటా ఇంటర్‌ప్రిటేషన్ | 3 గంటలు | 150 | 26-10-2024 |
| పేపర్6తెలంగాణ మూవ్‌మెంట్, స్టేట్ ఫార్మేషన్ | 3 గంటలు | 150 | 27-10-2024 |

గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. నిర్దేశిత రోజులలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయి. ఇంగ్లీష్,తెలుగు,ఉర్దూ భాషల్లో డ్రిస్క్రిప్టివ్ విధానంలో ఈ పరీక్ష ఓఎంఆర్ పద్దతిలో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు 4.03 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకోగా... 3.02 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. త్వరలోనే ప్రిలిమ్స్ కీ,ఫలితాలు విడుదల చేయనున్నారు.

# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తూర్పుజయారెడ్డి



**హైదరాబాద్,జూన్ 12 ప్రభాతవార్త:** యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తూర్పు జయారెడ్డిని నియమించారు. ఈ మేరకు గురువారం జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. తూర్పు జయారెడ్డితో పాటు మహేందర్‌రెడ్డి, మహ్మాద్ ఆడం, చరణ్‌కుమార్‌గౌడ్, శివాజీ వర్మ, మహేష్, రెవెళ్ల శ్రీకాంత్, వరుణ్‌గౌడ్, చరణ్‌సింగ్, మోహన్, సిద్దార్థ, డా.శ్రీనివాస్ రాథోడ్, ప్రభాకర్,కిరణ్ కుమార్,చందు యాదవ్, సురేష్, సజాద్ అలీ మహ్మాద్, శంకర్, నరేష్, శ్రవణ్, నావాజ్, గౌస్ పాషా, కృష్ణ యాదవ్‌లు ఉన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14